ఆంధ్రసాహిత్య పరిషత్పత్రిక.

రెండు నెలల కొకసారి ప్రకటింపఁబడును.

(Journal of the Telugu Academy)

కాకినాడ.

శుక్లనామ సంవత్సరము.

సంపుటము ౧౮.

1929-30.

కాకినాడముద్రాక్షరశాల, కాకినాడ.

1930.

ఆంధ్రసాహిత్య పరిషత్పత్త్రిక.

సంపుటము ౧౮.	శుక్లనామసంవత్సరము చైత్రవైశాఖమాసములు.	సంచిక ౧.

స్వవిషయము

విభవసంవత్సరముతోఁ బరిషత్పత్త్రికకుఁ బదునేనువత్సరములు నిండినవి. పత్త్రికాప్రకటనమును మేము నిర్విఘ్నముగఁ గొనసాగించుటకుఁ గారణభూతులైన పరిషత్సభ్యులకును, పత్త్రికాపాఠకులకును, వ్యాసకర్తలకును మా వందనము లర్పించుచున్నాము. విభవసంవత్సరసంపుటములో, కాళిందీకన్యాపరిణయ ప్రథమభాగమును, ధాతుమాలయుఁ బూర్తియైనవి. పదునెనిమిదవ సంపుట మీశుక్లసంవత్సరముతోఁ బ్రారంభమగుచున్నది. సభ్యులును, చందాదారులును, వారివారిచందాలను సకాలమునఁ బంపి యథాప్రకారము మాకుఁ దోడుపడుటకై వేఁడుచున్నాము. ఈసంవత్సరమునఁ గాళిందీకన్యాపరిణయము ద్వితీయభాగము ప్రకటింపఁబడును. మఱియు నితరాముద్రితగ్రంథములం బ్రకటించుటకై యత్నించుచున్నాము. ఇదివఱ కెచ్చటను బ్రకటింపఁబడియుండని కదిరీపతిశుకసప్తతికృత్యాదిపద్యములు ప్రకటింపఁబడుచున్నవి. భాషాభిమానులు తా మెప్పటియట్లు సభ్యులును బత్త్రికాపాఠకులు నగుటయే కాక తమమిత్త్రులఁగూడఁ బ్రోత్సహించి పరిషదభిమానులం జేయఁగోరుచున్నాము. రామరాజురంగప్పరాజుసాంబోపాఖ్యానమునకుఁ బ్రతియొక్కటి సంపాదించి భాషాభిమానులు పంపినచో మాప్రతితో సంప్రతించుకొని ముద్రితప్రతితోఁగూడ వారిపుస్తకము వారికిఁ బంపెదము. (వ. అ)

ఆంధ్రసాహిత్యపరిషత్తు-అధ్యక్షోపన్యాసము.

— జనమంచి శేషాద్రిశర్మగారు, కడప —

శ్రీమంతం బగు నీయాంధ్రదేశంబునఁ జెలువారు నాంధ్రభాషాదోషం బోషింప శేముషీవిశేషభూషితు లగు భాషాభిమానులచే నించుమించుగా నిరువదిసంవత్సరములపుడు చెన్నపురియం దుత్సాహసాహిత్యం బరుదార నెలకొల్పఁబడిన యీయాంధ్రసాహిత్యపరిషత్తునకు సంప్రదాయానుసారంబుగఁ బ్రతివర్షంబునఁ బ్రహర్షంబున నిర్వర్తింపఁబడుచుండు బున నీవిభవవత్సరంబున నతివిభవంబుతో జరుపఁబడు వార్షికమహోత్సవసభకు నన్నగ్రాసనాధిపత్యంబు వహింపఁ గోరినయేతత్సభాకార్యనిర్వాహకులు మున్నగు నధికారపదవీసమారూఢుల కే నెంతయుం గృతజ్ఞుఁడనై యభివందనంబులు గావించుచున్నాఁడను. ఈపదవిని నింతకుమున్ను నాకన్న సమర్థతరులు పెక్కండ్రు వహించి జయప్రదంబుగఁ గరణీయంబులు నిర్వర్తించియున్నా రని యే నెఱుంగుటం జేసి దీనికి నే నిపు డియకొనుట సాహసం బనియు నే నెఱుంగుదు. అయిన నీయాంధ్రదేశంబున నొకమూలలోఁ జేరియుఁ జేరనట్లు లోత్రిగిలి యున్నదత్తమండలంబున నుండుపండితులను నొకకొన్నిసారు లేని బహూకరింపఁ దలంపుగొని పరిషత్కార్యనిర్వాహకులు మున్నొకసారి దత్తమండలాంతర్గతకడపపురంబున జరగినవార్షికమహాసభకు దత్తమండలాంతర్భాగ బళ్ళారిపురవాస్తవ్యులు నిపుణకీర్తిశేషులు నైనకోలాచలము శ్రీనివాసరావుగారి నగ్రాసనాధిపతిం గా నియమించి యీసంవత్సరమునఁ గడపపురనివాసి నగునన్ను నియమింపఁబూనుటచే నీగౌరవము దత్తమండలవాసుల కొనరింపఁబడినదియే కాని సామాన్యుండ నగునాకుఁ గాదని తలంచి యస్మన్మండలవాసులకుఁ గలిగెడుగౌరవంబు పరమాదరణీయం బనియుఁ నవశ్యాంగీకర్తవ్యం బనియు భావించి యిప్పదవి కే నియకొంటి. ఇక్కార్యంబు నెఱవేర్చుటయందు నాదెస న్యూనాధిక్యంబు లుండునేని వానిని సరకుసేయక నన్ను మన్నింతు రని యీసభ్యుల నెల్లరం బ్రార్థించెద. ప్రతివర్షంబున జరపఁబడు నీమహాసభయం దితఃపూర్వమగ్రాసనాధిపతు లెల్లవిషయములం గూర్చి యుపన్యసించియే యుంటచే నే నేమిచెప్పినను నయ్యది చర్వితచర్వణమే యగుం గాని క్రొత్తదిగా నుండఁబోదు.

అయినను భాషాపోషణంబునకును భాషాభివృద్ధికిని నెవరెవ రెన్నిమాఱులు నుడివిన నది యుపకారకారకంబుగ నుండు ననియే నాతలంపు. ఇంకఁ బ్రకృత మనుసరింతము.

— ఇప్పటియాంధ్రభాషాస్థితి —

ఈశీర్షికను వ్రాయునపుడే మత్తరంబు ముత్తరంబులుగాని వాక్యంబులు వ్రాయవలసి వచ్చెనే యని ప్రకంపనసముచ్చలిత లలితవిటపంబు చందంబునఁ బ్రకంపమానం బగుచున్నది. పరమేశ్వరీమాయ యెట్టిదో యద్దేవినాకల్ప మెత్తెఱుంగున నున్నదో కలిమాహాత్మ్యం బెప్పటిది నొవ్వనో చెప్పలేను. Italian of the East అని పాశ్చాత్యు లగుహూణవాణీవిచక్షణులు పేర్కొను శ్లాఘ్యంబై పొంపారు మనయాంధ్రభాష నన్నయ, తిక్కన, యెఱ్ఱాప్రెగడ, లో నగు మహాకవీశ్వరులకాలంబున మహోన్నతదశం జెంది యదిమొదలు రాజమహేంద్రవరము కొండవీడు రాజధానులయందు రాజ్యపాలనంబు సేయుచుండిన విద్వత్కవిసమాదరణపరాయణులైన రెడ్డిమహీపతులకాలంబునను బిదపఁ గవితాసామ్రాజ్యపట్టభద్రుండును నాంధ్రభోజుండును నగు కృష్ణదేవరాయల కాలంబుపఱకును గ్రమంబున ననేకభంగుల నభివృద్ధిం గాంచుచు వచ్చినది. దానికిఁ బిమ్మటను నాంధ్రవాఙ్మయమును బ్రభుసమాదరణం బున్నను లేకున్నను నచ్చటచ్చటఁ గవినాథులు సద్గ్రంథములను రచించుచుఁ బోషించుచు వచ్చిరి.

అధునాతనకాలంబునను నాంగ్లేయప్రభుత్వమువారు దేశభాషలయెడ ననాదరంబుసేయక చేయూఁత యొసఁగి పోషించుచువచ్చిరి. ఇటులుండ మనయాంధ్రవాణి చేసినదురితం బేమియో కాని యిప్పటికిఁ గొన్నిసంవత్సరములనుండి మనము చూచుచుండఁగానే దీనికి దుర్దశ వాటిల్లినది. అద్దేవిని నిజమాతనుంబోలె భక్తితాత్పర్యంబున నుపచరింపవలసిన తత్పుత్రు లగునాంధ్రులలోనే కొందఱు ధీమంతు లుప్పతిల్లి యప్పడఁతికిఁ బలుదెఱంగుల నొవ్వ గలిగింపఁ దొడంగిరి. వారిం జూచి వల్లె యని ప్రశంసించుచు మఱికొందఱు కుతర్కములు సేయుచు నాసతిని హింసింపఁ జొచ్చిరి. వెండి యుం బలువురు వాడిమి యాదేవిని వికృతాకృతిం గావించి రూపుమాపం బాల్పడిరి. ఆంధ్రసరస్వతికిఁ దా మిట్లు కైంకర్య మొనర్చుట భాషాసేవ యనియు నది యభివృద్ధిహేతు వనియు నెవరైనను నీకరణిని జలుపనగునా యని హితోక్తు లా

దసాహసించిరేని వారితో దుర్వాదంబులు గావింపఁ దొడంగి త్వంతుంకారాద్యా
దివచనంబుల నుపాలంభింతురు. తాము చెడుటయ కాక యితరులకును నందును
ముఖ్యముగాఁ దరుణవయస్కు లగు బాలురకును దమమతంబులను స్వాయము
కలుపుటయ కాక ప్రభుత్వమువారు నెలకొలిపియుండు విద్యాశాఖాధ్యక్షుల
మూలముగ వానిని బ్రచారమునకుఁ దేర భగీరథప్రయత్నములు సేయుచు
నెమ్మాక్షి నేని తమపట్టినచలంబును సాధించి పేరుగాంచ బద్ధకంకణులై యే
పారుచున్నవారు. అట్టివారు సేయు ఘోరకృత్యములవలన సురుచిరరూపలావ
ణ్యవిలాసవిభాసమానురాలుగాఁ బ్రథమంబునఁ జెన్నారుచు సొగసుగులుకు
చుండినయాంధ్రవాణి యిక్కాలంబునఁ బ్రేమపురస్సరపోషితనిజకుమారవర్గంబు
లు నిర్దయులై కావించు కశాఘాతంబులవలనను కృపాణధారాహతులవలనను
కంఠపాశనిర్బంధబంధనంబులవలనను నొడలంతయు వ్రణాంకితయై చెప్పరాని
నొప్పియొదవ నీముష్టుఁ దప్పింప నితరసుతు లొనర్చుజలసేచనంబులు వితథంబు
లగుటకుఁ జెల్లిగ దురపిల్లుచు నకటా యని సొమ్మసిల్లుచు వెండియుఁ దెప్పి
రిల్లుచుఁ బలవించుచుఁ బ్రాణమాత్రావశిష్టయై కడు దీనత్వం బొరసి యున్న దని
వాక్రువ్వ నోరాడకున్నది. దీనిం దలంప నొడలు గడుంగడు వడంకుచున్న
యది. ఉల్లము జల్లనుచున్నది. మాతృసేవాపరాయణు లీకలికాలంబునను
నింకను గొందఱున్నారు. కావున మాతృహింసకు లగుతమసోదరుల పాపకృ
త్యంబులఁ గాంచి వారు సైరింపనేర్తురే? ఇప్పు డున్నటులుండి మాతృహింస
కులు తెలివిఁదెచ్చుకొని పశ్చాత్తప్తులై తమయకార్యంబుల నుజ్జగించి యా
నతితిలకంబునకుఁ దమకావించిన వ్రణంబుల నార్పను, నొగులును మాన్ప
ను, నుచితచికిత్సలుగావింపను దొడంగిరేనియు నీబాధ లుపశమించి యాదేవి
స్వస్థతం బొరయుటకుఁ బెద్దకాలము పట్టును. ఆహా! యిట్టులును వారు మాను
దురా? అది మదీయాశాజనితభ్రమయే కాని నిక్కముగా నగునొక్కో? ఇఁకఁ
బర్యాప్తోక్తివచనంబులు మాని ఋజుసరణిని గొండొక వాక్రుచ్చెద. నవీను
లగు ప్రజ్ఞాశాలులు కొందఱు పాడినదే యేలరా పాడవలయు నను సామెత కైవ
డి నవీనమార్గంబుల భాషాసేవ సేయఁబూని వ్యాకరణసూత్రనిర్ణీతనియమం
బులకు లోఁగుట మనకుఁ బరమేశ్వరుఁడు పుట్టుకతో నొసంగిన స్వాతంత్ర్య
భావమును స్వీకరింపమి యని యన్నియమంబు లను శృంఖలలఁ ద్రెంపి పాఱ
వైచి విచ్చలవిడి యిచ్చకు వచ్చినచందంబునఁ గబ్బంబులుఁగూర్ప మొదలిడిరి.

ఒకయూరిలోఁ "గలరా" యనంబడు విషూచివ్యాధి ప్రబలి పెక్కండ్ర
నాహుతిగాఁ గొనుచుండ నొకఁడు వీథిం జనుచున్న యొకవైశ్యుంగాంచి నీ
వూరికిఁ బోయి రావలయు నంటివే నిలిచినట్లున్న దే యని యడుగ నావైశ్యుఁడు
దానిపేరుం జెప్పనొల్లక యయ్యా! యచ్చటఁ 'గ' యున్నదని సన్నని యెలుం
గునఁ జెప్పి నాపయనంబు నాపితి నని చెప్పినయొప్పిదంబున నా తెగవారు
వ్రాయుశైలిని "గ్రా" యనిమాత్రము వక్కాణించుచున్నాను. దానింగాంచి కొం
దఱు యతిప్రాసంబులను నిర్బంధములు రచనాసౌలభ్యంబున కంతరాయము
లని యగ్గడించుచు వానిం ద్యజించి పద్యములు రచనసేయదొరఁకొను
చున్నారు. ఇంకను గణముల నేలపాటింపవలయు నని వీనినిం దొలఁగింపఁ
బ్రయత్నింతురు కాఁబోలు. వ్యాకరణనియమములను మనము స్వతంత్రించి
యుల్లంఘింపఁ దగునా యని యేరైన నడిగిన వారు మనపూర్వు లెన్నియో
యేండ్లకు మునుపు వ్రాసియుంచిన తాటియాకుపొత్తములలో నుండియు శాస
నములనుండియుఁ బ్రయోగములను, బండితు లగుబ్రాహ్మణుల సంభాషణంబు
లందు వ్యవహరించుప్రయోగములను నెత్తి చూపుదు రుచ్చైర్ఘోషంబున నుత్త
రంబు లొసంగుచు ధన్యంమన్యు లగుదురు. వీరికిఁ దో డిక్కాలంబున నకారద్వ
యము తలసూపి యచిరకాలంబుననే యెల్లయెడలను నెల్లవారియుల్లంబు
లుల్లసిల్ల నల్లిబిల్లిగా నల్లుకొని యేపు సూపెను. నకారద్వయ మన
నెద్దియో దాని యాకృతి యెట్టిదో యరయవలయు నని మీచిత్తంబులు కా
తురాయత్తము లై యుల్లలనాడుచుండును. కావున దానిం దడవుసేయక వ్యక్తీ
కరించెద. నకారద్వయ మనఁ గా నవలయొకటి, నాటకమొకటి. ఓహో!
సగము తెలిసినది గాని మొదటిపద మాంధ్రభాషలో మేముచూచినంతలోఁ గా
నంబడదే. దాని కర్థ మేమి? నవలాయనుపదము వనితార్థమున నున్నది. అదిప్ర
కృతమున నన్వయింపదే. "టీకా టూకా మచేసతే" యన్నటులున్న దేయని కే
వలప్రాచీనపుస్తకపండితు లెవరైన నుండు రేని వారడుగవచ్చును. వారికి దానిం
దెలియఁజెప్పెద. నవల యనఁగా నేదేని యొకకల్పనాకథ. ఆంగ్లోభాష
యందు "Novel" అని చెప్పఁబడును. తెలుఁగున నవలలను హూణభాష
యందలి నవలలవలెనే ప్రణాళికలు కల్పించి వ్రాయవలయును. గ్రంథాది
యందు మనప్రాచీనులవలెఁ గాక "రామయ్య- భీమయ్యా! నేను నీతో యేమి
చెప్పాను. నీవు చేశావు కావుగా." భీమయ్య- ఓయ రామయ్యా! నీవు సెప్పా

వుగాని వాఁడు సూస్తుండాదు గనక నేను యెట్లా దాన్ని తీసుకొనివొస్తును." అని యిత్యర్థంబున మనముకం దున్నది యేదియో తెలుఁగనీయకయు రామయ్య భీమయ్య లెవ్వరో తెలియరాకయు వ్రాయుట నవలరచయితల మహాసంప్రదాయము. ఆవివరములు గ్రంథములో నలువదియేఁబదిపుటలకుఁ గాని గోచరింపకుండునట్లు వ్రాయుట గొప్పనేర్పు గా నెన్నంబడు. నాటకములం గూర్చి యు దలఁకును దెలిసియేయున్నది. "నాటకాంతం సాహిత్య" మ్మను ప్రాచీనాభియుక్తోక్తి యిప్పుడు "నాటకాదిసాహిత్య"మ్మని మాఱినది. పాఠశాలలోఁ జదువు (అనఁగా నింగ్లీషు మొదలగు విషయములు ప్రధానముగాను నాంధ్రమానుషంగికముగాను జదువు) విద్యార్థులును దొలుదొల్త నాటకములతోనే గ్రథరచనకుఁ దొడఁగుదురు అట్టియుద్గ్రంథములను ముద్రింపించుటకును వాని పైనదభిప్రాయములను వ్రాసి యిచ్చుటకును బలువు రేము నేనని సిద్ధముగా నుందురు. "ఏకకేనా ప్యధాయేన ప్రసిద్ధపురుషో భవ" అని మనప్రాచీను లగువార్యులే చెప్పియున్నారుగదా? ఇదియుఁ గాక ఛందోవ్యాకరణనిబంధనంబులకు లోఁగియే యీకాలంబునఁ బద్యము లల్లువారు కొందఱు భావకవిత్వ మని యొకతెఱఁగు క్రొత్తకైత సేయుచున్నారు. అందు భావమే ప్రధానముగా నుండునఁట ఏది వ్రాసినను నెక్కరణిని వ్రాసినను క్రొత్త త్రోవనుండియుండుటయే యిట్టివారికి నియమము. ప్రాచీనరీతుల ననుసరించి వ్రాయఁబడునది గద్యమైనను బద్యమైనను బనికిరాదు. పనికిరాదని యేలచెప్పితిని విూరెఱుంగుదురా? అట్టి పుస్తకములను బ్రాయికముగా విద్యాశాలలోఁ దదధ్యక్షులు పాఠ్యగ్రంథములుగా నిర్ణయింతురు. సంస్కృతపదము లెక్కువగా నుపయోగించి వ్రాసినచో దీనిలో సంస్కృతరచనలే కాని తెలుఁగు చాలఁదక్కువయని నిరసింతురు. అచ్చతెనుఁగుపదములును జాతీయము లగుమాటలును గూర్చి సలక్షణ బగుశైలిని నెవ్వఁడేని యొకపాత్రమును వ్రాసిప్రకటించునేని యది "Chauce.'s English'' (ఛాసర్స్ ఇగ్లీషు) వలె దురవగాహ మగుమహాప్రాచీనకవులు వాడినవిస్మృతిభాషలో వ్రాయఁబడిన దనియు నేతత్కాలపువారి కవి మనోరంజకంబులును నుపయోగకారులును గావనియుఁ దూలనాడుచుఁ దద్గ్రంథనిర్మాతల నిరుత్సాహులనుగాఁ జేయుదురు.

కట్టా! మనయాంధ్రభాష కెట్టిదురవస్థ పాటిల్లె? దీనిఁ దొలఁగించి దానిం బోషించుటయే ముఖ్యోద్దేశముగాఁ గొని పోటుమాసిసుల యేటులకు వె

నుదీయక పాటుపడునది యీయాంధ్రసాహిత్యపరిషత్తని నేఁ జెప్పవలయునే? భాషకిక్కాలంబున ఘటిల్లెడు పూర్వోక్తసంకటంబుల నివారింపఁ బూనిన యిప్పరిషత్తున కిక్కాలంబున నభినవకృష్ణరాయ లనఁబరఁగుచు నిష్ఠాపరులై వలయునంత సాహాయ్యం బొనర్చుచుఁ బ్రధానపోషకులై యున్న శ్రీపిఠాపురము మహారాజాగారు ప్రాచీనమహితావలంబు లగు విద్వజ్జనంబుల కెల్లరకును గణుంగను సంస్తవనీయులై యలరారుచున్నకతంబున నాంధ్రవాణి పోలియు దనియు నచిరంబ లబ్ధసంజ్ఞారోగ్యమై మునుపటి యందమ్ముం జెంది శాశ్వతంబుగ జీవించు ననియు నేను నెమ్మదిం దిరమ్ముగ నమ్ముచున్నాఁడను.

ఇఁక భాషారక్షణోపాయముం గూర్చి నాలుగుమాటలు చెప్పఁదలంచితిని.

—: భాషాస్వరూపము :—

మానవుని బుద్ధిస్వభావసందోహగర్భిణి భాష. ఆంధ్రభాషయన నాంధ్రునిబుద్ధిస్వభావధర్మమును బోధించు శబ్దబృంద మనియే సారము. భూతభవిష్యద్వర్తమాననామక కాలత్రయమునందును నాంధ్రసంఘ మేలాగున నుండెను? ఎటు లుండఁగలదు? ఎట్లున్నది యనువిషయములను బోధించుటయే భాషకుం గలఫలము. మన మేసంఘమును బరీక్షించిన నాసంఘమున కేవి స్వభావధర్మములో వానిని వారిభాషయే సువ్యక్తముగాఁ దెలుపుచుండును. ధనమునుఁ బ్రాపంచికసుఖమును నధికారమును నీమొదలగువానియం దొక్కదానినో రెండింటినో లేక యన్నింటినో యాశించు జాతివారిభాషను మనము పరీక్షించిన నాయూహలనుస్థిరపఱుచుచుఁ దదుపాయములఁ దెలుపుచుఁ దదనుగుణోదాహరణముల వ్యక్తీకరించుచు నాభాషాగ్రంథసముదాయ ముండును. అగ్రంథములను మన మాదృతిం బఠించి యంతతో సంతృప్తిఁ గొందక స్థాలీపులాకన్యాయమునఁ గాక స్తనశల్యపరీక్షాన్యాయము ననుసరించి పరికించితిమేని యాజాతి భావము లెట్టివని మనకుఁ బోడకట్టకమానవు. ఈనియమమును ననుసరించి మనకు ముందున్నవారి భావము లెట్టివి? వారిసుగుణసంపద యెట్టిది? వారుచేయు కర్మములెట్టివి? అవి యేకరీతిగా నుండినవా? లేక కాలానుసారము మార్పు నొందినవా? పరీక్షించితిమేని మనపూర్వుల గంభీరభావములు, మతధర్మాచరణాదిధర్మనిబద్ధములగుసద్గుణగణములు, ఐహికాముష్మికములనఁబడుఫలముల వేని గోరి యాచరించిరో ఆకర్మములు, కాలానుసారముగ నెట్లు మార్చుకొనిన శాస్త్రవిరుద్ధము కాదో అట్లు చేసిన మార్పులు, వేనిని మార్చినఁ బ్ర

థమసూత్రమే జరించునో అట్టివిషయములను వారించుకేని మార్పకుండుట యు మున్నగు ననేకవిషయములు మనకు మణిదర్పణమునఁ బ్రతిబింబమువలె గ్రంథబృందమునుండి స్పష్టములగు. మన మేగ్రంథమును బరించి సారమిం దే ది యని వేసారక పలుసారులు విచారించితిమేని మనపూర్వులమనోవృత్తు లాముష్మికసుఖసంపత్సమృద్ధినే యూశించునవి యని తేటపడిమెడిని. ఇట్టివిషయములను దెలుపుటయే భాషోద్దేశము- మఱియు దేవభాషాప్రతిచ్ఛాయయే యాంధ్రభాష యనియు స్పష్టమగు.

దేశమహోన్నతి భాషాభివృద్ధిచేఁ గలుగును గాని వేఱుకారణమునఁ గలుగ దనవచ్చును. ఈవిషయము నందఱు అంగీకరింతురో లేదో యెఱుంగను గాని ప్రకృతాంధ్ర భాష మని మాత్రము నుడువఁగలను. భాషయే మానవులకు గూడిక కల్పించును. క్రొత్తదేశమునకుఁ బోయితిమేని యందాంధ్రుఁడు కనఁబడినచో వానిం గూడ మనస్సు కోరును. అప్పటియానందము వర్ణనాతీతము. ఆకాలమున నందఱమాటలలో నాంధ్రునిభాషానిస్వనము—

కం. పీనులవిందై యమృతపు, సోనలపొందై యమందసుమచలదళినీ
గానము క్రిందై యాస్వన, మానంద బ్రహ్మమైన నధికతికలి కెూ.

అను రామరాజభూషణుని హృద్యమగు పద్యమును స్మరింపఁజేయక వదలునా? అట్టియానందమును గలిగించినది భాష గాని వేఱుగాదు. అట్టి భాష యత్యున్నతిఁ గాంచినచో నాదేశ మున్నతస్థితిని గాంచి యుండుననుట సమంచితమే యని తలంచుచున్నాఁడను. భాషామూలముననే జాతియం దభిమానము గలుగును. అది సాంద్రమైనచో నైకమత్య మనంబడును. ఆమైకమత్యమే దేశాభివృద్ధికాలవాలము. కాఁబట్టి భాషయే మనదేశాభివృద్ధికిఁ బ్రధానకారణమని విన్నవించుచున్నాఁడను.

—♦ ఇతరభాషాసంయోగము ♦—

ఏదేశభాషయం దైనను నితరదేశభాషాపదములు చేరియున్నవనుట నిర్వివాదాంశము. ఒకదేశస్థుఁడు కారణాంతరమున దేశాంతరమున కరిగి యటఁ గొలఁదివత్సరములు నివసించి మరలి స్వస్థానమున కరుదెంచినపు డాతఁడు క్రొత్తదేశపుభాషాపదములను వాడుచుండును. అవి కొందఱు కలవడును. అందుఁ గొందఱు కవులుందురు. ఎట్లో కవిత్వమునం దవి చేరును. తరువాతివా రాపదములు మనభాషవే యనుకొందురు. అట్లుగాక యాంధ్రభా

షాపదము లివి యని తెలుపు నిఘంటువు వ్రాసియుండినఁ దక్కిన వన్యదేశ్యము లని కనుఁగొనుట సులభముగ నుండును. ఆపని సాగనందున మనభాషలో నిమిడియున్న పదము లివి యని యెఱుంగుట సామాన్యులకుఁ గష్టముగ నున్నది. ఈవిషయము నేకాంతమునఁ గూర్చుండి విచారించితిమేని మన భాష యెన్నియో దేశములం దిరిగి యెన్నియో మార్పుల నొందియున్న దని తోఁపకపోదు. అంతియగాక యేభాష యెప్పు డుత్పత్తిల్లెనో చెప్పుటయు నశక్యము. దీనికిం గలకారణము భాషాప్రాచీనత్వ మనవలయును. పెక్కుశబ్దములు కల్పింపఁబడియుండును. ఎందువలన నన్న ప్రశ్న మసంబద్ధము. ఆకాలపువారి యూహలు తెలుపుట కప్పుడు శబ్దము లుండకుండవచ్చును. అవసరమును బట్టి కల్పింపఁబడి యుండవచ్చును. కొంతకాలముక్రిందట విశాఖపట్టణప్రాంతముల నిష్టాలాపము లాడుకొనుతఱిఁ జమత్కారముగా నొక్కఁ డొకమాట పలికినఁ దక్కినవారు "మతాబా కాల్చెను" అని యనసాగిరి. ఇపు డామాట యామండలమున వాడుకయైనది. "రంజుగా నున్న" దనఁగా శ్రుతిహితముగా నున్నదను నర్థమునఁ బైమండలమున నున్నవారిలోఁ గొందఱు రసికు లుపయోగింతురు. అది గ్రంథములఁ జేరిన నదియు నాంధ్రభాషయే యనఁబడును గదా? ఇట్లే పెక్కుపదములు కల్పింపఁబడియుఁ బెక్కుపదము లన్యభాషలనుండి చేర్చుకొనఁబడియు నీయాంధ్రభాష వృద్ధియైన దనవచ్చును. తోఁచినట్లెల్ల నన్యభాషాపదములను జేర్చుకొనుటయుఁ బాడిగా దని నాయుద్దేశము. భాష వృద్ధికావలదా యన్న దేవభాష మనకు నిధివలె నున్నది. అందుఁ గలపదము లెందును లేవని పెక్కండ్రు నొక్కి వక్కాణించుచున్నవారు. కావున నింకనైన నితరదేశభాషాపదములను జేర్చుకొనక దేశభాషనుండి చేర్చుకొనుచు నీవఱకిన్ని చేరిన వనియు, వాని వ్యుత్పత్తు లివి యనియును దెలిపి భాషను జక్కనలంకరించుట యీపరిషత్తునకు విధియైయున్నది.

వ్యాకరణము

ఆంధ్రభాషాభివృద్ధికి వ్యాకరణము ప్రధానాంగ మనవలయును. ఇపు డుండువ్యాకరణములు చాల వనియుఁ గ్రొత్తగాఁ బెద్దవ్యాకరణము వ్రాయుట యత్యవసర మనియుఁ గొందఱు పలుకుచున్నవారు. కాని యిపు డుండువానినే పఠించువారి సంఖ్యయే తక్కువగ నున్నది. వ్యాకృతిగ్రంథసంఖ్య కొఱంత గాంచలే దని నే నెంచుచున్నాఁడను. ఇపుడు క్రొత్తవ్యాకరణమును వ్రాయు

ట కనేకాంతరాయములు లున్నవి. క్రొత్తయక్షరములు కల్పింపవలసి యుండు నేమో ? ఆయక్షరములు గలపదము లెంతదనుక నిలుచునో యేరూపమున నశించునో మన మిపుడు నిర్ణయింపఁజాలము. భాషానియమముల నొక్కొక్కత్తుక వణఁగఁద్రొక్కి గ్రామ్యభాషగనో వ్యవహారభాషగనో యగ్రామ్యభాషగనో మార్పవలయు నని రామరావణయుద్ధము పద్ధతిగాఁ బోరాడుచుండువారు పెక్కండ్రు గల యిక్కాలంబున నియమముల నేర్పఱుచుటయే సారముగాఁగల వ్యాకరణమును వ్రాయఁబూనుట పరిహాసాస్పద మగునేమో యని యూహించుచున్నాఁడను. లేనిగౌరవమును గాంచ నెంచుటకన్న నున్నదాని నూడిపోకుండఁ గాపాడుట సమంచిత మని తలంచుచున్నవాఁడను. పూర్వమహాకవుల మర్యాదయే పూర్ణానుసార్య మగుచుండ నిఁక నిప్పటివ్యాకృతికర్తల కెంత మాత్రము మర్యాద నిలుచునో తెలియఁజాలను. ఈవాదములు తుదముట్టి భాష నియమబద్ధముగ నిలుచునన్న యాశ పొడమ నంతదనుక నీప్రయత్నము నిలుపుటయే శ్రేయస్కరము. అట్లని నిరాశఁ జెందరాదు. ఉన్ననియమముల సడలింపక వానిని సమాశ్రయింపవలయు. తద్విరుద్ధప్రయోగములు ప్రాచీన గ్రంథరాజములయం దున్నచో "ప్రమాదో ధీమతా మపి" అన్నసూక్తి కుదాహరణములుగాఁ గైకొనవలయు నే కాని "తదేవాహం సాధయామి" అన్నట్టు మొండిపట్టును బట్టరాదు.

— గ్రంథరచన —

ఇఁక గ్రంథరచనం గూర్చి యించుక తెలిపెదను. భాష కాధారము గ్రంథసముదాయమే. నాడింధముఁడు సూత్రమునకు రత్నసంతతులఁ గూర్చును. అట్లే కవి ఛందస్సూత్రమునందు మృదుమధురతమపదరత్నసముదయమును గూర్చును. తొలిది కంఠభూషణము. రెండవది వాగ్భూషణము. అయ్యది యపహార్యము. ఇది యనపహార్యము. కవితాశిల్ప మనల్పకల్పనాతిశయ మనోహరము అనన్యయాలంకార మట్లు దీని కిదియే సాటి. కావుననే "కవితా యద్యస్తి రాజ్యేన కిమ్" అని భర్తృహరి భాషించెను. కవితాశిల్పమునకు సునుతియే పరికరము లోకవిజ్ఞానముకూడ నొకయంగ మనవచ్చును. కవి మనస్సునకు బ్రహ్మాండములు గోష్పదీకృతము లగుచున్నఁ దక్కిన వారి కలెక్కయా ? ఆశిల్పము సహృదయమనోరంజకము గావలయు. దీనికి ఫల మదియే. కావుననే కదా, "య" "స్నాన సమనాన్మై వేదం మహతు పాథేయమ్" అని

యొకమహాకవి వాక్రుచ్చెను. కవిత యైహికాముష్మికసుఖంబుల నొడఁగూర్చు నని ప్రాజ్ఞులు పలికియున్నారు. అది యెల్లరయుంగీకారమునుం బడసినది. ఎందఱకో మార్గదర్శకము కూడ నగు. కావునఁ గవిత భావ కాధారము; వాగర్థములవలె శివ పరస్పరాశ్రయము గలది చతుర్విధపురుషార్థదాయిని కవిత యని కొందఱు పలికిరి. ఇంద త్రివిధములఁ బొగడుట-బట్టియే కవిత నియమబద్ధురాలు కావలసివచ్చెను. కవితాకారము నలంకరింపనపుడు సువర్ణములఁ జక్కఁగా శోధించి మనోహరవర్ణములఁ బొంకుపఱచి సకలాలంకారములఁ గూర్పవలయును. భావము సద్భావముగా నుండినఁగాని ఫలము లేదు. ఈ కార్యమునఁ గవి కను జాగరూకుఁడై మెలఁగవలయుఁ గాని తనకుఁ దోఁచినట్లు మెలఁగి నియమముల నుల్లంఘింపరాదు. అట్టికవిత పతివ్రతరీతి దశదిశలఁ దననిర్మలయశస్సుధాకరకరములు పరఁగ నొప్పారును. అట్లు కానిచోఁ బుంశ్చలివలెఁ గ్రమక్రమముగాఁ గుందుఁ బొంది డిందును.

సత్కావ్యము నొనరించి కవి యశఃకాయమున నిరంతరము ప్రకాశించుచుండును. కావ్యము వ్యంగ్యప్రధానముగా నుండవలయు నని పెద్దలభావము. అట్టి కావ్యమే యుత్తమకావ్య మనియు వారిసిద్ధాంతము.

శ్లో. చతుర్వర్గఫలప్రాప్తి స్సుఖా దల్పధియా మపి,
కావ్యాదేవ యత స్తేన తత్స్వరూపం నిరూప్యతే.

అని విశ్వనాథకవిరాజు నిర్వచించెను.

“శ్లో. వాచ్యాతిశాయి వ్యంగ్యం య దుత్తమం తద్ధ్వనిశ్చ సః,
వీక్ష్యరామం ఘనశ్యామం సీతా జాతా సమున్ముఖీ.”

అని రాజచూడామణి దీక్షితుఁడు కావ్యదర్పణమందు వ్రాసెను. అట్టి కావ్యములను మహాకవులు రచించి తమజననము సార్థకముగాఁ జేసికొనిరి.

మన మెల్ల నిపు డేభూభాగమున నిలువఁబడి యున్నవారమో యాభూభాగమే వాగనుశాసనునిచేఁ బవిత్రీకృతమయ్యెను. ఈమండలమే సకలకవికుల తిలకపోషకుఁడై ధర్మపాలనాదరుం డగు శ్రీరాజరాజనరేంద్రపరిపాలితము నాఁటినుండి నేఁటివఱకు వాగనుశాసనుని లెక్కించిన యంగుళియందు నిలుపఁదగిన పేరు గలకవి యొక్కం డేని కలఁడా? గంగాప్రవాహశీతలవిమల సలిలశీకరములంబోలె శబ్దనిసరమును వెదఁజల్లినవాఁ డొక్కఁడేని కలఁడా? ఆమహాత్మున కామహాత్ముఁడే సాటి యని చెప్పుట యతిశయోక్తియని యెవ్వఁ

డవఁగలఁడు? వారిపద్యము నొక్కదానిం బఠించి జన్మము పవిత్రతమముగాఁ జేసి కొనెదను.

చం. దళితనవీనకందళకదంబకదంబకకేతకీరజో
మిళితసుగంధబంధురసమీరణుఁ డన్ సఖుఁ డాడుచుండఁగా
నలియుచు మొల్లగుత్తులను నుయ్యెల లొప్పఁగ నెక్కియూఁగె ను
ల్లలదళినీకులంబు మృదులధ్వనిగీతము విస్తరిల్లఁగన్.

ఇందలిపదలాలిత్య మనుపమానము. అర్థచమత్కృతి వర్ణింపఁ దరము గానిది. ఇట్టికావ్యముల మూలమున నాకాలపుమతనియమాదులు స్పష్టము లగుచుండును. అట్టిమహాకవులప్రాపున నట్టిమహారాజులయండ నీయాంధ్రభాష పెంపునొందెను. నవనవాలంకారముల విరాజిల్లెను.

ఇపుడు కావ్యరచన యనుగంట నున్నది. మొదలఁ గావ్యరచనయే వ్యర్థమని కొందఱు వాదించుచున్నారు. నియమములఁ బాటింపకుఁ డని యుద్ఘోషించుచున్నారు. మఱికొందఱు ప్రాచీనాంధ్రగ్రంథములయం దతిశయోక్తులు గాని స్వభావవర్ణనము గనుపట్ట దందురు. అట్టిమహాత్ములు,

సీ. పాలుపారఁగా బోరగిలి పాన్పునాల్గుమూలలకును వచ్చుచు మెలఁగి మెలఁగి
లలిఁ గపోలంబులఁ గిలిగిలింతలు పుచ్చి నవ్వింపఁ గలకల నవ్వి నవ్వి
ముద్దులు గొలఁకాడ ప్రోఁకాలఁ గేలను దడవుచు నెంకును దారితారి
నిలువుండఁ బెట్టి యూఁగుచు లాఁతి చూపఁగాఁ బ్రీతిఁ దప్పడుగులు పెట్టిపెట్టి
యన్నఁగంటేఁ దండ్రినిఁ గంటె నయ్యఁ గంటి, నింకు రావయ్య యిందుల విందవనుచు
నర్థిఁ దన్నుఁ బిలువఁగ నడయాడి చూచి, యుల్లసిల్లెఁ గృష్ణుఁడు శైశవోత్సవముల

సీ. చాఁకలఁ బడి నీరు వలియఁ బాఱఁగ మిఱ్ఱులొందఁ దొంకబలసిత్వణోత్తరముల
తుదలు *పచ్చఁదనంబుతోఁ దలచూపంగఁ దీఁగ లొయ్యనఁ గొంకు దేఱికొనలు
మొగమెత్తమెత్తన యిగురాకు దోఁకంకఁ దరువులు తనిగాడ్పు తకసరుదులు
గాంచి సప్రాణించి క్రమ్మఁ గొమ్మలు గదలించి వర్తనక్రమ మొనర్చ
నెలవు లేర్పడి క్రమ్మ నెలవు లెఱిఁగి, మృగకులంబులు బ్రమవాసి మెలఁగఁ జొరఁగ
వాటవికకోటితమజాడలరసితిరుగ, నడవు లొప్పారెఁ జండవర్షాత్యయమున.

అను నెత్తావెగడరచించిన హరివంశమునఁ గలయీపద్యములను బఠించి నివృత్తసంశయు లగుదురుగాక! ఈసునొండె, శక్తిహీనతనొండె, పూర్వ

*. నిశ్చదనంబుతో-అనిమార్పఁబడినది.

లఁ దిరస్కరించిన లాభ మేమి గలదు? పద్యకావ్యములు విశేషించి వృద్ధికా వలయును. గద్యకావ్యములు నిస్సారము లని నాభావము కాదు. మనస్సు మ్మోదము నుత్పాదింపఁ బద్యకావ్యము లే మిన్న లని సమ్మతిఁగాంచిన వని నే నెన్నెద. శాస్త్రము లన్నియు నాంధ్రమునఁ బరివర్తనము చేయునపుడు గద్యము హృద్యముగ నుండును. నియమబద్ధముగను మృదులముగను నుండుభాష గ్రంథములయం దుండఁదగినది. పరస్పరసంభాషణమున వ్యాకరణమును బాటింపనంత మాత్రమున నట్టిభాష గ్రంథములఁ జేర్పఁదగదు దాన రస మొదవదు.

—భావకవిత్వము—

ఇఁక భావకవిత్వమును గుఱించి నాలుగుమాటలు వచించెదను. భావకవిత్వ మనఁగా నర్థమేమో, నా కేయర్థమునం దిమించుకో తెలియదు. భావప్రధానకవిత్వ మని మన మూహింపవచ్చును. ప్రాచీనగ్రంథములయందు శబ్దాడంబరమే గాని భావము లేదని వారియూహ యైనట్లును దోఁచెడి. ఇంతకన్న నసంగత మగుమాటగలదా? ఏభావము లేకున్నఁ గవిత చెప్పుటెట్లు? పూర్వోదాహృతపద్యమునందు నన్నయభట్టారకుని భావ మేమని పరికింతము. వర్షర్తువును వర్ణించుచున్నాఁడు. ఆకాలమునందుఁ గుసుమపరిమళభారమును వహించి వాయువు వీచుచుండు ననియు, కేతకీమల్లికలు పూచియుండఁగా నాగుత్తులయందుఁ దుమ్మెదలు ఝంకారము లొనరించుచు నూఁగుచుండె నని భావము. దీనిచేఁ బాండవులు శ్రీకృష్ణాగమనమునఁ గుతూహలస్వాంతులు గాఁగల రని ధ్వని. ఇందు గంభీరభావము లేదా? వ్యంగ్యకావ్యము ప్రశస్త మని పూర్వులసిద్ధాంతము. భావము వాచ్య మగుచో మధ్యమకావ్యమే యగు. ఎంత చదివిన నంతభావము వెల్లివిరియుచున్నది. ఎట్టివారు వినినను జదివినను మనస్సున కేవగింపక శబ్దముల భావము కూడ నలరారుచుండును. ఇట్లు మనగ్రంథములు వేలకువే లుండఁగా భావకవిత్వ మని క్రొత్తదారి యిది యని త్రొక్కఁజూచుట భావకవిత్వమునకే కాని వేఱొండు లాభము కానరాదు. భావము లేని కవిత్వ మొకటియున్నదా?

కొందఱు భావముమాట మాకేల గాని ఛందోనియమముల నవలింపవలయు నని పెనఁగులాడుచున్నారు. యతిప్రాసము లేల యని ప్రశ్నింతురు. శ్రుతి, తాళము, సంగీతమునకేల యని ప్రశ్నించినట్లే యీప్రశ్నయు గనఁబడుచున్నది.

అట్టినియమము లున్నదే పద్య మగును. ఆనియమములు వలదనువారు యక్షగానముల రచింపవచ్చును గద్యమును వ్రాయవచ్చును. నిష్కారణవైరమును ఛందోవిషయమునఁ బూననేల ? గీర్వాణభాషయందు లేనినియమము లిందే లయని ప్రశ్నింపరాదు. ఒక్కొక్కభాష కొక్కొక్కపద్ధతి హెచ్చుగా నుండవచ్చును. అది నచ్చనిచో రాజ్యాలికిఁ బోక తొలఁగుట మంచిది. అంతియగాని దానిని సవరింపఁ బూనరాదు. దాన మేలు లేదు. మఱియుఁ గీర్తి కలుగఁబోదు.

— నాటకములు —

ఇఁక నాటకములస్థితి యెట్లున్న దని విచారించు టనవసరము కాదు. నాటకనియమములకుఁ దిలోదకము లొసంగి చాలకాల మైన దనవచ్చును. ఎవ్వరైన వ్రాసిన దాని నెల్లఁ బ్రాంతపద్ధతి యని తూలనాడుదురు. నాటకములు భాషాభివృద్ధికి మూలములనుట తప్పదు. నాటకదర్శనమే పాపమను వారు కొందఱు గలరు. నటుల దుర్వృత్తిఁ గాంచి వారట్లు బెదరియుందురు. నాటకములు ప్రాచీనులమతాచారములను, మర్యాదలను రాజప్రజలపరస్పర సంబంధములను, నింక ననేకవిషయములను బోధించుచు నీతిని బోధించుటకే యుద్భవించినవి. శ్రుతిస్మృతులఁ బరిశీలించిన పెద్దలు కూడియుండుసభలకుం జని తెలిసికొనుట యొకపద్ధతి. నాటకములఁ జూచి నేర్చుకొనుట యొకపద్ధతి. ఈరెండుపద్ధతులయందు జనసామాన్యమునకు రెండవపద్ధతియే యనువగునది. ఇట్లు లోకమున బ్రకటించునాటకములు లక్షణవిరుద్ధములయ్యె నేని చెప్పవలసిన దేమి ? "మన్త్రీ ! భోజనమునకు వేళయైనది. పోవుదము రమ్ము" అని రాజు నోటఁ బలికించినచో నద్దానిం జూచి రాజమర్యాద యెట్టి దని నేర్చుకొందురో చెప్పవలయునా ? నాందీపద్యము నాటకార్థమును సూచించునది గా నుండవలయు నన్న నియమ మేనాఁడో త్యజింపఁబడినది. స్వేచ్ఛగా రచించుట యాచారమైనది. అంకములుగ విభజించు నాచారము గలిగియుండెను. ఇపుడు తోఁచినన్నిరంగములు గా వ్రాసి ముగించునాచారము క్రొత్తగా వచ్చిన ట్లొక నాటకము పరిశీలించుచుఁ జూచితిని. ఇట్లు నియమముల నుల్లంఘించి నాటకకళను భాషోపకరింపక యుండఁ గాపాడుట భాషాభిమానులకు విధియై యున్నది. ఇట్టిస్వేచ్ఛయు భాషాభివృద్ధి కొక కొఱంత యని తలంచుచున్నాను. రాజభక్తి, దేశభక్తి, మతాభిమానము మొదలగువానిని వృద్ధిచేయునది గా నాటకము వెలయవలయు ననుభావము నాంధ్రులు మఱవరాదు. దానిని బోషించునా

టకముల వ్రాయించుమనూహలను గల్పించుట యీమహాపరిషత్తునకు విధియై యున్నది.

— నాటకభాష —

ఉత్తమమధ్యమాధమపాత్రములకుఁ దగినట్లు భాష యుండవలయునని, తుకుము మొదలు దేవతార్చనమువఱ కన్నట్లు రాజు మొదలు సేవకునివఱకు నొక్కరీతిగా భాషయుండరా దని, కొందఱిమతము ఎట్లుండిన బాగుగనుండునో నిర్ణయించుట శక్యముగు పనికాదని యొక్కకొందఱిమతము. పండితాఖండలు లిందు నీమహాపరిషత్తిభారమును గూడవహించి సిద్ధాంతము చేయునెడల సమంజసముగా నుండు నని నే నాశించుచున్నాఁడను.

— విమర్శనగ్రంథములు —.

భాషాపరిపూర్ణజ్ఞానమునకు విమర్శనగ్రంథములు మహోపకారకము లని కొంద ఱూహింతురు. ఆయూహ రసికజనాదృతికిం దగినదియే. మనపూర్వు లట్టిగ్రంథముల రచింపలేదనువారు కొందఱు కలరు. అది యొకలోపమనువారుకూడఁ గొందఱు కలరు. విమర్శనగ్రంథము లుండవలయు నన్నమాట సమ్మతమే గాని పూర్వులు వ్రాయలేదనుట పొరపాటు. ఔచిత్యవిచారచర్చ లోనగునవి యట్టివే కదా. క్షేమేంద్రునికంటె మిన్నయగువాఁ డొక్కవిమర్శకుఁ డుండునా. తెలుఁగునం దట్టిగ్రంథములు లేవే యనవచ్చును. తెలుఁగునఁ గవిత్వ మారంభించి యించుమించుగా నేడెనిమిదివందలవత్సరములకంటె మించలేదు. నన్నయభట్టారకున కాదికవి యని యిచ్చుతాంబూల మిపు డూఁగులాడుచున్నది. నన్నెచోడుని పరిసరమునకు జరపఁ బడుచున్నది; అంతకుముందుఁ గవు లుండరా. వారిఁ బరిశీలింతము. ఏలతొందఱపడవలెను. కట్టులో నాతాంబూలమును బెట్టింపుఁ డని కొంద ఱనుమతి యిచ్చుచున్నారు. ప్రథమకవి యెవ్వఁడని నిర్ణయింపఁబడునో యూహింపఁ జాలకున్నాఁడను. ఆవాదమీబ్రహ్మకల్ప ముండుదనుక నుండవలసినదే. ఎవ్వఁ డెవ్వనిపేరు చెప్పి యీతఁ డాదికవి యన్నను వానికి ముం దుండరా యన్నప్రశ్నము రాకమానదు. ఇది యనవస్థాప్రసంగమునఁ బర్యవసాన మగును. తుదకు నన్నయభట్టారకునకే చేరఁదగు ననియు, నామహాత్ముని మించినవాఁడు లేఁ డనియు నేనూహించువాఁడను. భాషాభివృద్ధికిఁ దగినన్నిగ్రంథములే లేనపుడు రచించినవారిగ్రంథమును విమర్శింపఁబూనుకొన్నచో మనకేల యీచిక్క నివారుకూడ మానరు కేమోయను

శీలినారికుందురని యీవిషయమున నభావము. లేకయున్న నీపాటి పాండిత్యము వారికి లేకుండునా.

మనము మహాభారతమును బరమపావనగ్రంథరాజమునుగా భావించుచున్నవారము. వ్యాసాదులను భగవంతునివలె భావించుచున్నవారము. అనుదినము వారియుపదేశములు వేదవాక్యము లని నమ్మియున్నవారము. అట్టిభారతమును విమర్శింపఁబూనినపు డందుఁగల ధర్మవిశేషము లేవి? తత్త్వోపాయము లెన్నిరీతుల బోధించిరి? ఎంతవలన నందుఁ గొందఱు జగద్విఖ్యాతికిఁ బాత్రులైరి? అను మొదలగు విషయముల సమగ్రవ్రాక్తి యుక్తవాదులకుం గలధర్మశాస్త్రమును నశింపఁజేయఁబూని వ్యాఖ్యానములు సేఁ భ్రష్టుల వారిమాటలు పరిగ్రాహ్యములు కావు, ఆకాలమునఁ గలనాగరకత యత్యంతమునీచము, అను నీచోపగుభావముల వెల్లడించుచు విమర్శకగ్రంథము వ్రాయుట వ్యర్థము. పామరులకుం గలభక్తి నందుఁగల మోక్షశ్లోకమే పెంపొందఁ జేయును. చతుర్విధపురుషార్థముల తత్త్వముఁ దెలుపుపట్టియు శ్రేష్ఠగ్రంథరత్నమును దూషించుట బాగుగాదు. ఆస్తికుల నాస్తికులనుగాఁ జేయఁబూనుటకే యీప్రయత్నమని కొందఱు తలఁతురు. ఖండాంతరవాసులు వ్రాయనిండు, నాస్తికాభాసులు దానిం దలదాల్పనిండు. భగవంతుఁడు భావనామాత్రసంతుష్టహృదయుఁడు. భారతము వేదమనియే భావించి యందలినీతుల నెఱ్ఱుకొన్నఁ దరింపఁగూడదా. అట్టి గ్రంథరత్నము నామూలాగ్రము, సమన్వయము చేయఁజాలని మన మాత్మేపించి లోపములనుజూపి యున్నవిశ్వాసముంగూడ నూడఁగొట్టుట మంచిపనియే కాదని నాయూహ. ఇట్టిపుట్టగొడుగులవంటి గ్రంథము లెన్నిలక్షలు పుట్టినను దానివాదరించువారు కోట్లకొలఁదిగ నుందురనుట సత్యము. సూర్యునిపై నుమిసినట్లు భారతమును దూషించినందున వేఱొకలాభ మేదియుఁ గానరాదు. కావున నట్టి ప్రయత్న మొనరించి యపూర్వఖ్యాతిని గాంచ నెంచక క్షీణింపనున్న భక్తిని పెంపొందింపునట్లు విషయముల నుద్ధరించి వ్రాయుచు భవిష్యద్గ్రంథకర్తలకు మార్గదర్శకులుగా విమర్శకు లుండురుగాక యని వారిని వేఁడుచున్నాఁడను.

విమర్శనగ్రంథకర్తలయం దొక్కదోష మారోపింపవచ్చును. వారు విశేషించి లోపములనే చూపఁబూనుదురు. మఱియు గ్రంథకర్తను దూషింపఁ దలపెట్టుదురు. తుదకు నది వ్యక్తిని దూషించుటతో సమాప్తమగును.

విమర్శనగ్రంథకర్తకంటెఁ గవికి మిత్త్రుఁడు వేఱొకఁ డుండఁ డని నా తలంపు. గుణదోషములఁ జూపి యందును దోషములఁ దెల్పునపుడు నాతికఠినముగఁ బలికి గుణవిమర్శనమునం దధికప్రసంగము చేయుట సరసము. లేనిచో విరసమే. ఎట్టివారికిఁ బ్రమాదము లుండకమానవు.

శ్లో. తేనాభిఘాతరభసస్య వికృష్య పత్త్రీ వన్యస్య నేత్రవివరే మహిషస్య ముక్తః
నిర్భిద్య విగ్రహ మశోణితలిప్తపుంఖ స్తం పాతయాం ప్రథమమాస పపాత పశ్చాత్

అని కాళిదాసమహాకవి-(రఘు ౯-౬౧)యిందలిప్రమాదమును గొప్పగాఁ బలికి పెద్దగ్రంథము చేసి,

శ్లో. స్థితాః క్షణం పక్ష్మసు తాడితాధరాః పయోధరోత్సేధనిపాతచూర్ణితాః
వలీషు తస్యాః స్ఖలితాః ప్రపేదిరే చిరేణ నాభిం ప్రథమోదబిందవః.

అని కాళిదాసు రచించిన (కుమా. ౫ స) శ్లోకమునందలి భావగాంభీర్యమును విమర్శించునపుడు నాల్గుమాటలతోఁ జల్లఁగా జాఱవిడిచిన నాతఁడు విమర్శకుఁడు కాఁడు. అది యొకవిమర్శనగ్రంథము కాదు. ఆంధ్రభారతమును విమర్శించుచు ధారుణి, జీవగఱ్ఱ, లోనగువాని నాక్షేపించి యాక్షేపించి,

సీ. సహకారమత్ప్రియసహచరుఁ బున్నాగ పున్నాగుఁ దిలక భూభువనతిలకుఁ
జందన బుధహారిచందనుఁ బుష్పితాశోక సుహృజ్జనశోకదమను
వకుళ కులైకదీపకు విభీతక భయభీతార్తిహరు సలుఁ బ్రీతితోడఁ
గానరే కానరే కాన లోకోత్తరు నసమాస్త్రాస్త్రానికి నరుగు నరిగి-పె॥

అను మొదలగుతావులఁ గలచమత్కృతిని వినుతింపక యున్న నదేటి విమర్శము ? కొంతకాలముక్రింద నొక్కపండితుని గ్రంథమును వేఱొకపండితుఁడు విమర్శించెను. నే నద్దానిం జదివితిని. చమత్కారముగా దూషించుటెట్లో తెలిసికొనఁగల్గితి. అందు సత్యము లే దని నాభావము కాదు. వ్యక్తిని దూషించుట సరసము గా దని నుడివితిని. సావధానముగా నాలోచించి గుణదోషవిమర్శనమునందుఁ గవి తన చాతుర్యమును జూపవలయు ననుటయే యీనామాటలం గలసారము. అట్టిగ్రంథము లుత్పత్తిల్లినం గాని యిప్పటిగ్రామ్యభాషావాద మడుగంటదు. ఇప్పట్టున గ్రామ్యభాషం గూర్చి నాలుగుమాటలు పలికెదను.

— గ్రామ్య భాష. —

గ్రామ్యభాష ప్రతిదినము వింతరూపములు గలదిగా మాఱుచుండును.

కొన్నిమండలముల నుండువారు "గుజ్జెనెక్కె" నన్నమాటను గల్లత్రాగె ననునర్థమున వాడుదురు. వేఱొకమండలమున నశ్వము నధిరోహించె ననునర్థమునందే దాని నుపయోగింతురు. ఇట్టి వెన్నియో కలవు. కళింగాంధ్రదేశసంయోగస్థలములఁ గొన్ని గ్రామ్యభాషాపదములు గలవు, అవి కర్ణాటకము తెలుఁగుదేశము గలియుతావులను, ఆసమీపభాగములయందును నించుకంతయుఁ దెలియఁ దరముగాకయుండు. తెలుఁగు, ఆంధ్రము కలియుప్రదేశములఁ గలపదములు మఱొకచోట విపరీత మగునర్థము నిచ్చుచుండును. ఒక్కమండలమునందే యొక్కమూల నున్నపదములు వేఱొకమూల నున్నవారికి విరుద్ధార్థములు గలవిగాఁ దోఁచును. కావుననే గ్రంథములయం దట్టివానిని జేర్ప రాదని మనవా రూహించిరి. ఆంధ్రము, తెలుఁగు ననుదేశములు పూర్వము వేఱుగా నుండెను. ఏకాలమునందో, ఒక్కటిగాఁ జేరినవి. ఇపు డాంధ్ర మన్నను దెలుఁ గన్న నొక్కటియే. ఆదినుండి యట్లు లేవు.

శ్లో. జగన్నాథా దూర్ధ్వభాగ మర్వాక్ శ్రీభ్రమరాత్మికాత్
తావదంధ్రాభిధో దేశ స్సౌరాష్ట్రం శృణుసాదరమ్
శ్రీశైలంతు సమారభ్య చోళేశా న్మధ్యభాగతః
తైలంగదేశో దేవేశి ధ్యానాధ్యయనతత్పరః॥ అపిశబ్దకల్పద్రుమము.

నన్నయభట్టారకుఁడు తెలిఁగించెదననియె, తిక్కనసోమయాజి ఆంధ్రీకరించెద ననియె. ఆనాఁటికే యవి రెండు నేకరూపత నొందియుండె నని యూహింపవచ్చును. తెలుఁగురాజు లాంధ్రదేశముపైకి దండెత్తి వేఁగినాఁడు చేరిరని యొకచో నున్నయ ట్లొకరు వ్రాసిరి. ఆంధ్రరాజులు నర్మదానదివఱకు దిగ్విజయ మొనర్చిరని యుదాహరణము లున్నవి కదా! ఈరెండు నేకాలమున నేకరూపమును దాల్చెనో సిద్ధాంతము చేయఁ బూనుఁ డని పరిశీలనమున దక్షులగు మ. రా. శ్రీ జయంతి రామయ్యపంతులుగారి నభ్యర్థించుచున్నాఁడను. ఆంధ్రమనుదానికిఁ దెలుఁగనునది పర్యాయపదముగాఁ బూర్వము లేదని నే నూహించుచున్నాఁడను. దీనితత్త్వము నెఱుంగఁగోరుచున్నాఁడను. గ్రామ్యపదములు చొప్పించి వ్రాసినపుస్తకములు శ్రుతికటువులుగ నుండుటయే గాక విద్యార్థులకు ననర్థావహము లనఁదగి యుండును. ఆపదములం గూర్చి వ్రాసినగ్రంథ మెట్లుండునో యిపుడు చెప్పనక్కఱలేదు. దానికి వ్యాకరణమక్కఱలేదు. ఎవరికిఁదోఁచినట్లు వారర్థముచేసికొనవలసియుండును. అట్టిస్థితి మన

యాంధ్రభాషకు సంభవింపక యుండుఁగాక యని వారిఁ గోరుచున్నాఁడను. ఇది భాషకు విపత్కాలము. ఆపదుద్ధారకులు నిలువంబడి హోరాహోరిగాఁ బోరాడి భాషను రక్షింతురు గాక. ఇఁకఁ బ్రబంధవిషయము:—

దీనింగూర్చిన విషయము గ్రంథరచన యనుదానియందే చెప్పఁదగి యుండియు నిట చెప్పుటకుఁ గారణము గలదు. పురాణములు తెలిఁగించు కాలము పోఁగాఁ బ్రబంధముల నారంభించిరి. తొలుదొలుతఁ గల్పనాప్రధానములుగా నుండుట భాగుగనే యుండిన దనక తప్పదు. కాలము జరిగినకొలఁది వెఱ్ఱియావేశము కవులకుం గల్గిన దనవచ్చును. దానికిఁ బ్రతిఫల మనమంజసముగా వర్ణనాదులు పెంచుటయే యనవలయును. చదువరుగూడ మనసొప్పని విధముగా వ్రాయఁబూనిరి. యథామాతృకాన్యాయానుసారము మార్పించుక గావించి ప్రాఁతకల్పనలనే చేర్చుచువచ్చిరి. కావున గ్రంథకరణమునకు ఫలము విసుగనియే మన మూహింపవచ్చును. ఏప్రబంధము చదివినను వరుసతప్పువివర్ణనములు కన్నులకు భారమును గల్పించుచుండును. కావున లోకజ్ఞానము విశేషించికలవా రిట్టి గ్రంథములవలన లాభము లేదని యూహింపఁజాలిరి. ప్రబంధము నీతిదాయకముగను బూర్వపద్ధతులఁ దెల్పునదిగనుండవలయును. కేవలశృంగారముమాత్రమే వెలిపుచ్చునదిగా నుండరాదు. ఈకాలమునఁ బ్రబంధములు రచించువారు తక్కువయగుచున్నారు. ఒకవేళ నెవ్వరైనం బూనినగసు జాగరూకత గలిగి పూర్వసదాచారములఁ దెలుపఁజాలి విసుగును గల్గింపక యుండునట్లు రచియింతురుగాక! అందుఁ గఠినపదములఁ బ్రయోగించినను గాలము ననుసరించి నిఘంటువులఁ జూడఁజాలనంత యలసులుందురు, గాన సులభరీతి నాశ్రయింతురుగాక! వర్ణనము లేవనికిరా వనియుఁ బ్రాచీనలక్షణములఁ బాటింపవలయుననియు నాభావమని గ్రహింపకుఁడు. చేష్టలు రూపాంతరమును దాల్చినవి! సంభాషణవిశేషములు తాఱుమాఱైనవి. గజహయరథవర్ణనము లిపుడు పనికిరావు. బాష్పశకటముల వర్ణింపవలయును. కావున నామార్గమునే వదలి యుచిత మగురీతి వర్ణనములఁ గవఁబఱచి కథాభాగమునఁ దమకుఁ గలచమత్కృతిజనకపాండిత్యవిశేషమును జాటింతు రని యభ్యర్థించుచున్నాఁడను. సంస్కృతమునఁ గలయలంకారముల కెల్ల నుదాహరణములు దొరకునట్లు ప్రబంధములు రచింపఁ గవికల్లజాలం బతిమాలుచున్నాఁడను. ప్రాయికముగాఁ బూర్వప్రబంధముల యందుఁ గొన్నియలంకారము

లకే యుదాహరణములు లభించును. సూక్ష్మాద్యలంకారముల కుదాహరణములు దొరకునా యను సందియము నన్ను బాధించుచున్నయది. పూర్వకాలముననే యాంధ్రభాషాయోషామణి దైన్యము గాంచక యుండ నెల్లభంగులఁ గాపాడుట న్యాయ్యము కావున భాషను రక్షింప నడుము కట్టవలయును. లేనుక పెట్టుక యిత్యాదిశ్రుతికటువులు నిషిద్ధములు నగు ప్రయోగముల మానవలయును. ప్రాచీనగ్రంథములయం దున్నవే యని శంకింపరాదు. వారిహృద్యతమకవిత్వమునం దిట్టి వెందో యుండినను బ్రమాద మని యుపేక్షించుట వారిని సేవించినట్లే యగు నని నే నెంచుచున్నాఁడను. ఇపుడే క్రొత్తవ్యాకరణము లుప్పతిల్లంజొచ్చుచున్నవి. వానికి నుదాహరణసమృద్ధిం గల్గింపఁ బ్రయత్నింపక ప్రాచీనప్రమాదప్రయోగప్రకరణమునకుఁ జేయూఁత యొసంగక మనకుంగల యత్యల్పపాండిత్యము నాధారముగా మహాత్ముల నాక్షేపింపక సాధుమార్గమున గ్రంథరచన యొనర్చి భాషాదేవి నుపాసింతు రని నే బ్రార్థించుచున్నాఁడను.

—♦ పరిషద్విధి ♦—

ఇప్పటి భాషాదుర్దశను దొలఁగించుభార మీపరిషత్సార్థమునకున్నది.

శ్లో. దశావరా వా పరిషద్యం ధర్మం పరికల్పయేత్
త్ర్యవరా వాపి వృత్తస్థా తం ధర్మం నవిచాలయేత్.

అను మనుస్మృతిప్రమాణము ననుసరించి పరికించితి మేని పెక్కండ్రు పండితాఖండలులు చేరియున్న యిమ్మహాపరిషత్తు భాషారక్షణము గావింపఁ గంకణము కట్టుకొన్నది గాన నేది నిశ్చయించినను దాని నెల్లరు శిరసావహింపవలయును. పత్రికాప్రకటనకార్యము చాలదు. పురాణగ్రంథము లెన్నియో మూలలఁ బడియున్నవి. ముద్రించిన మహాభారతాదులయందే ముద్రాక్షరశాలాస్థానపండితులు స్వేచ్ఛగా నెన్నియో పాఠభేదములఁ గల్పించినారు. పుస్తకాంతరములఁ జూచినట్లే కొందఱు పల్కుచున్నారు. భారతాదులలో నిట్టి ప్రమాదములఁ బరిశీలింపకుండిన చో నిఁక గతి యేది ? మునుముం దట్టిపాఠములఁ బరిశీలించి బహుగ్రంథములం బరికించి యుత్తమపాఠములను దెల్పి పుస్తకముల బాగుచేయవలయును. అది చేయక యున్న నావంటియల్పమతులు పెక్కండ్రు స్వతంత్రించి ప్రయోగించుపదములే వ్యాపించును. నిఘంటుకార్యమపారముగనున్నది. దానిని సత్వరముగాఁ జేతికిఁ దేవలయును. కాని గొడ్డలి నావవేసినట్లు చేయరాదు. ఈపరిషదుత్సవము గుంటూరునందు సాఁగినది మొద

లీనిఘంటువును వీక్షింప వేడుకపడుచున్నాఁడను. దానిసంకల్పించుటయే యీ జన్మమునకు ఫలమని తలంచుచున్నాఁడను. ఆపుణ్య మెప్పుడు లభించునో తెలియఁజాలకయున్నాఁడను. మహాకార్యమును దలపెట్టినపుడు ప్రతిక్షణవిలక్షణముగాఁ బని కొనసాగింపవలయును గాని యాలసించుట మంచిదిగాదు. కార్యమో కడుం గడుం బెద్దది. సముద్రమున కేఁతము వేసినట్టిది. ఐనను మానవులము గావున నశ్వత్థామవలె బ్రదుకఁజాలము. కొఱంత లున్నఁ దరువాతివారు తీర్చుకొందురుగాక యని బయలువెడలవలయునే కాని మీనమేషము లెంచుచుండరాదు.

శ్లో. ఆదానస్య ప్రదానస్య కర్తవ్యస్యచ కర్మణః
క్షిప్రమక్రియమాణస్య కాలః పిబతి సంపదః.

అన్నసూక్తి ననుసరింపక తప్పదు. లేకున్నను నెన్నియో యంతరాయములు రావచ్చును. కావున భగవంతునిమీఁద భారము వైచి దానిం బూర్తిచేసి యాంధ్రమహాజనులయెదుటఁ బెట్టవలయు నని మఱిమఱి వేఁడుచున్నాఁడను. శ్రీమత్పీఠికాపురమునజరిగిన యీపరిషన్మహోత్సవమునం దగ్రాసనాధిపతిగారు ముచ్చటించియున్న యట్లు సత్కవుల యోగ్యతలను బరిశీలించి బిరుదముల నిచ్చుచుండవలయు నని నేను గోరుచున్నాఁడను. ఇంతకుమును దెవ్వరును దీని నేల ప్రస్తావింపలేదో యని ప్రశ్నించుకొని తగినకారణమును దానిని వారే తెల్పిరి. ఎల్లరును బిరుదముల నీయ వెనుదీయుటలేదు. తుదకవి గారవమును గోల్పోవుచున్నవి. ఏతన్మహాపరిషత్ప్రదత్తబిరుద మట్టిది కాదు. కావున నాపని నొనరింప నీపరిషత్తు వెనుక త్రొక్కులు త్రొక్కరా దని విన్నవించుచున్నాఁడను. భాషోద్ధరణమే ముక్తియని భావించు నీమహాసభ యట్టి కార్యములఁ గొనసాగింపకయున్న నింక దీనిం బూనుకొనువా రెవ్వరు గలరు ?

మహాశయులారా ! నాయీవాక్యములు నిస్సారములు; వీనిం జెప్పుచు నమూల్య మగు మీకాలమును వ్యర్థముగ జరగఁజేసితిని. పండితోత్తము లుపన్యసింప నాతురతఁ జూపుచున్నవా రని యే నెఱుంగుదు. నేనును దదుపన్యాసామృతమును గ్రోలి సుఖింపఁదలంచెదను. నన్నిఁతదనుక మాటలాడ ననుజ్ఞనొసంగి యాదృతింజూపిన మీకెల్లరకు నమస్కరించుచు నేతత్పరిషత్స్థాపక మహాశయులకుఁ గృతజ్ఞుఁడనై యుండువాఁడను.

సాహిత్యపరిషత్తుల కృత్యములు.

—♦ పప్పు మల్లికార్జునరావుగారు. బి. ఏ. కోరంగి ♦—

మానవపురోవృద్ధికి నీతిచట్టము లెట్లో భాషాపురోవృద్ధికి వ్యాకరణశాసనము లట్టివి. నీతిచట్టములు కృత్రిమములుగాఁ గాన్పించుచుండినను ప్రకృతిసౌందర్యమును బోషించుటకుఁ దోడ్పడినట్లు వ్యాకరణశాసనములు భాషాసౌందర్యమును బోషించుట కాధారము లగుచున్నవి. మానవాంతఃకరణప్రవృత్తులను బ్రకృతిచిత్రములను బాగుగాఁ బరిశీలింప నేర్పుగలమహాకవులు భాషాప్రపంచమందలి మనోహరశబ్దరూపములనుగూడ లెస్సగాఁ గనిపెట్ట వలంతు లనియే మనము నమ్మవలసియున్నది. కావుననే మహాకవులధారాళప్రయోగములు వ్యాకరణస్థములై సర్వజనానుకరణీయము లగుచున్నవి. భాషాసౌందర్యమును జెడఁగొట్టుకొనకుండఁ గోరుదు మేని వ్యాకరణశాసనముల నుల్లంఘింపకుందుముగాక! అట్లుల్లంఘింపక వ్రాసినవారిభాషను కృతకభాషయనుట పొరపాటని నాయభిప్రాయము. కృతకత్వ మెచ్చట నున్నది? భాషలో లేదు. భాషాపదములు ప్రకృతినుండి గ్రహింపఁబడినవే. మన మెన్నుకొనుటలోఁ గృతకత్వము కలదు. అంతమాత్రముచేఁ గృతకభాష కాఁజాలదు. ప్రకృతిసిద్ధము లగునరణ్యములందు వృక్షము లే క్రమమును లేక జీకాకుగాఁ బెరిఁగియుండఁగా వానిలోఁ గొన్నిటిని మనోహర మైనవానిని సేకరించి యుద్యానవనము నిర్మించినచో నందలివృక్షములు కృతకము లగునా? మనము వాని నెన్నుటలోను పాటు క్రమములోను కృతకత్వ ముండును గాని యవి పెరుఁగుటలోను వాంఛితఫలంబు లొసంగుటలోను బ్రకృతిధర్మమునే యనుసరించును గాని లక్కవస్తువులవలెఁ గృతకములు కాఁజాలవుగదా. అటులే వ్యాకరణమున స్వీకృతములైన పదములును భాషాప్రకృతిలోనివియే గాని కృతకములు కాఁజాలవు. భాషాప్రపంచమందలి మనోహరపదార్థములను మేధావంతు లగుమహాకవులు సర్వకాలములయందును గ్రహించి భాషను స్వాభావికమైనపెంపును బొందించుచున్నారే కాని యస్వాభావికముగా నొక్కమాటు వృద్ధిచేయ సమకట్టి వికృతరూపములు గలపదములఁ దూర్చి భాషాస్వరూపనాశనమున కెన్నఁడును బూనుకొని యుండలేదు. ఇప్పుడు మన పట్టి

యత్నములలోఁ బ్రవేశించితి మేని భాషాస్వరూపమును నాశనముచేసి శాశ్వత మగునపకారము మాతృభాష కొనర్చినవార మగుదు మని కావ్యకర్తలకును వ్యాసరచయితలకును ప్రబోధము చేయుచున్నాఁడను మార్పులభివృద్ధి కవసరము లనుమాట సత్యమే కాని రాజకీయవిషయములలో నాఙ్గ్లజాతి కనుగుణ మగు రీతిని సాంఘికవిషయములలో నాఙ్గ్లసంఘమున కనుగుణ మగురీతిని మార్పులు చేయుట సమంజస మని బుద్ధిమంతు లెట్లు తలఁచుచున్నారో యట్లే భాషావిషయములోఁ గూడ నాఙ్గ్లభాష కనుగుణ మగు రీతిని మార్పు లొనరించుట భాషాసంప్రదాయానుసరణ మగునభివృద్ధియే యగును. ఒ అనునక్షరమున కిన్ని వంకర లెందుకు? ఆంగ్లేయభాషలో సున్న చుట్టిన "ఒ" యగుచున్నది. కావున మనమును సున్నవంటిసులభరూపమునే పొందుద మని కాని దానితో బాలురవిద్య నారంభింత మని కాని యసాంప్రదాయికముగ యత్నించుట మతిభ్రమణసూచకము గాని మేధాస్ఫురణము కాదు. కావున సంప్రదాయానుసరణముగ భాషాపరిణామములఁ గావింప నిచ్ఛగించుట యొకకర్తవ్యము.

వాఙ్మయమందు సద్రుచి కలిగియుండుటయు నితరులకుఁ గలిగించుటయు రెండవకార్యము. "కవితాయ ద్యస్తి రాజ్యేన కిం"మ్మనువారోక్తికిఁ బాత్ర మగు కవితాపటిమను గొందఱు తుచ్ఛవిషయంబులను దుచ్ఛవర్ణనలందును వినియోగించుచున్నారు. అట్టివానిని సద్గ్రంథములుగఁ బరిగణించి త్యజింపుచుఁ బాఠకులకుఁ బ్రోత్సాహము కలిగింపకుండవలెను. గ్రంథపఠనము కేవలవినోదమునకే కాక జ్ఞానాభివృద్ధికిని నవసర మని యెంచెడుపక్షమున సదసద్గ్రంథవిచారణ మత్యావశ్యకమై యున్నది. ప్రస్తుతకాలమున నవలలు నాటకములు కుప్పలుతిప్పలుగ బయలుదేఱుచున్నవి. భూభారమునుఁ దొలఁగించుటకై పరమేశ్వరుని యవతార మవసర మైనయట్లు భాషాభారమును దొలఁగించుటకై సదసద్గ్రంథవిచక్షణ మనుశాసించుట యవసరమై యున్నది.

తరువాత, పాఠశాలలలో బాలురు పఠించుటకై యేర్పడుగ్రంథములు ప్రస్తుతము విశ్వవిద్యాలయమందలి విద్యాశాఖోద్యోగులవలనఁ గాని కొండొకయుపసంఘమువలనఁ గాని నిర్ణయింపఁబడుచున్నవి. భాషాగ్రంథములు సాహిత్యపరిషత్తు నిర్ణయించుట కధికార ముండవలెను. ఏగ్రంథకర్త "ఎక్కువ

కవివర్మ" యిచ్చునో యాతని గ్రంథములు పాఠశాలలలోఁ బెట్టుపద్ధతి మానవలెను. బాలుర మనములు కోమలములై లక్కవలె నుండి తొలుదొల్త నేవిషయముల గ్రహించునో యవియే భావిజీవితంబులం దాదర్శప్రాయము లగును. రామాయణభారతవీరుల చరిత్ర లత్యాసక్తితోఁ జిన్నతనమున వినిన శివాజి భారతదేశమునం దొకముఖ్యమైనరాజ్యమును స్థాపింపఁగలిగినవాఁ డాయెను. కావునఁ జిన్నతనమున మంచియాదర్శముల బాలురకుఁ గనఁబఱుచుగ్రంథములఁ బఠింపఁజేయవలెను. అట్టిగ్రంథముల నిర్ణయించుటకు సాహిత్యపరిషత్తు పూనుకొనవలెను.

తరువాత, అముద్రితగ్రంథముల పరిశీలన మొకకార్యము. తాళపత్త్రగ్రంథము లెన్నియో పల్లెలయందును బట్టణములందును గూడ లభ్యమగుచున్నవి. వానిలోఁ గొన్ని ముద్రితగ్రంథములై యున్నను పాఠభేదములఁ జూపు ప్రతులుగా నుండును. వానిని బరిశీలించి యేపాఠములు న్యాయమైనవో నిర్ణయింపవలసి యున్నది. దీనివలన ననేకాంశములు బయలుపడును. ముద్రణకాలమున కేదోయొకప్రతి దొరికి దానఁ దమయూహలకుఁ బ్రమాణము కలుగునట్లుగా సవరించి ప్రకటించిన వారి దొంగతనము బయలుపడును. ప్రక్షిప్తముల నిర్ణయింపవచ్చును. ఇఁక నముద్రితములుగా నున్నగ్రంథములవిషయములో సరసమగుగ్రంథము లేవో ప్రామాణికములుగా గ్రహింపఁదగుగ్రంథము లేవో విమర్శించి చూచి వానిని సాధ్యమైనంతత్వరలో ముద్రింపించవలసి యున్నది. ఈకార్యమీసాహిత్యపరిషత్తు కొంత యిదివఱలోఁ జేసియున్నది. కాని యెంతయో యింకను జేయవలసియున్నది. "ధనమూలమిదం జగత్తు"ను నట్టికార్యములు ద్రవ్యైకసాధ్యములై యున్నను విద్యావంతులు చేయవలసిన పని పూర్తిగావించి కార్యక్రమ మేర్పఱిచి యుంచుకొన్నచో ద్రవ్యవంతుల సమీపించి వారియౌదార్యమునకుఁ దగినదేశకాలపాత్త్రములు గలవని నివేదింపవచ్చును. సత్కార్యమనుఃస్మిక గలదేని నెంతధనమైనను విరాళ మొసంగఁగల దాతలు మనయాంధ్రదేశమున లేకపోలేదు.

మఱియొకముఖ్యమైనపని శిలాశాసనాన్వేషణము. ఇది దొరతనము వారియం దొకశాఖ పనిచేయుచున్నది. అయినను మనము గూడఁ దోడ్పడినచో భాషావిషయమున మంచిఫలములఁ బొందఁగలమని చెప్పఁగలను. మన దేశపరిపాలకుల కాలాదికమగుచరిత్ర మెంతయో శాసనరూపమున నున్నది.

అది లెస్సగాఁ బరిశీలించినచో నాంధ్రకవితాకన్యక యెక్కు డద్భవించి యెట్లు వృద్ధినందినదియుఁ దెలిసికొనఁగలము. దానికిఁగాను మొట్టమొదట యేయే గ్రామముల నేయేకట్టడములపై శాసనములు లిఖింపఁబడియున్నవో వానిపట్టిక నొకదానిని దయారుచేయవలెను. పిమ్మట వానిప్రతులను దెప్పించి విమర్శించి చూచి ప్రస్తుతకాలపు భాషతో లిఖించి యుంచవలెను. తరువాత వాని నన్నిటిని ముద్రింపించి గ్రంథరూపమునఁ బ్రకటింపవలెను. ఇవి కాలాదికముల నిర్ణయింపఁగోరువారి కివి యెంతయో యుపయోగకరము లనుట నిర్వివాదాంశము.

ఇట్టికృత్యముల సాహిత్యపరిషత్తుమూలమున నెఱవేర్చుకొనఁ గోరుదుమేని నయ్యది యొకయధికారము గలసభగా నుండవలెను. దీని కధికారమెవ రిచ్చెద రని మీ రనుకొనవలదు. మన మందఱమే యీయవలెను. ప్రతివిషయమునను సంఘపరిపాలనము గోరు నీదినములలో భాషావిషయమునఁ గూడ నది యేల వర్తింపఁగూడదు? భాషకు సంబంధించిన సర్వవిషయములు నిర్ణయించుట కొకప్రామాణికసభ యుండుట భాషాభివృద్ధికి నెంతయో యవసరమే. చట్టముల నిర్మించుటకును వ్యవహారమందుఁ బ్రయోగింపఁజేయుటకును శాసనసభలు రాజకీయమం దెట్లవసరములై యెట్టి యధికారగౌరవములఁ బడయుచున్నవో యట్లే భాషావిషయమునఁ గూడ సాహిత్యపరిషత్తులు ప్రవర్తిల్లినఁగాని భాష సద్రూపమునను నూర్జితసత్త్వమునను బ్రకాశింపనేరదు. భాషావిషయికకృత్యము లన్నియు సాహిత్యపరిషత్తునకు సంక్రమింపఁజేయునెడల నయ్యది యొకవిశాలమైన సభగా నుండవలెను. అనఁగా నన్నియాంధ్రమండలములవారి ప్రతినిధులను గలిగి యుండవలెను. మండలమున కిద్దఱు పండితులు చొప్పున నెన్నుకొనఁబడవలెను. వారు చందా నిచ్చినను నీయకపోయినను సరే మండలప్రతినిధిత్వమున కర్హులైనచోఁ బరిషత్తున నుండవలెను. సంవత్సరమునకు నాలుగుసార్లైనను వారందఱు సమావేశమై ప్రకటితగ్రంథములలో సదసద్గ్రంథవిచారణచేసి నిర్ణయింపవలెను. వారిచే నిరాకరింపఁబడినగ్రంథములు పాఠశాలలలోఁ బఠనీయగ్రంథములుగా నుండకుండుటకై విశ్వవిద్యాలయమువారి కొకవిజ్ఞాపనము పంపవలెను. ప్రకటితగ్రంథముల ప్రతి నొకదానిని పరిషత్తునకుఁ బంపునట్లు దొరతనమువారిని గోరవలెను. వారికి విమర్శననిమిత్తము ప్రతిముద్రాశాలనుండియు రెండుప్రతులు

కంపఁబడుచుండును, గనుక, యొకప్రతి పరిషత్తున కొసంగినచో వారివిమర్శనకుఁ దోడ్పాటుగా నుండును గావున నట్లుచేయుటకు నభ్యంతర ముండఁగూడదు. ప్రతిచందాదారునకును ప్రతినిధి నెన్నుకొనునధికార ముండును గాన భాషాభిమాను లెల్లరు చందాదారులుగఁ జేరునట్లు ప్రోత్సాహింపఁబడవలెను. చందాధనములును, విరాళములును గాక స్థిరరూపక మగువసతులుగూడ సాహిత్యపరిషత్తునకు సమకూర్ప యత్నించవలెను. ఈప్రకార మధికారములతోడను నైశ్వర్యముతోడ ను సాహిత్యపరిషత్తు వర్ధిల్లున ట్లచిరకాలమున నీశ్వరుఁడు ప్రసాదించుఁగాక.

కపిలగడ్డము, కలకంఠుఁడు నన్నయ ప్రయోగించె ననవచ్చునా ?

—♦ చంద్రాభట్ల రామమూర్తిగారు—రాజమహేంద్రవరము. ♦—

విభవసంవత్సరశ్రావణభాద్రపదమాసములందుఁ బ్రకటింపఁబడిన యాంధ్రసాహిత్యపరిషత్పత్త్రికలో బాలవ్యాకరణసంజ్ఞాపరిచ్ఛేదమున 'నార్యవ్యవహారంబుల దృష్టంబు గ్రాహ్యం' బనెడుసూత్రమున నుదాహరించిన కలకంఠాద్యనింద్యగ్రామ్యములం గూర్చి నాకుఁ దోఁచినయభిప్రాయములను వ్రాసియుంటిని.

అందుమీఁద మ॥ రా॥ శ్రీ॥ జాస్తీ శ్రీరాములు చౌదరీగారు చాలఁ బ్రయాసపడి యాశ్వయుజకార్తికమాసములందు వెలువడిన తత్పత్త్రికలో విమర్శించియుండిరి.

వారివిమర్శనము కేవలము పక్షపాతసూచకముగా నుండుటచే సమాధానము వ్రాయుచున్నాను.

"సూరిగారు ప్రాసభంగమును గుర్తింపఁజాలనట్టి యవిమర్శకులుగా"రని శ్రీచౌదరీగారు వ్రాసిరి. అవిమర్శకు లని నే ననలేదు. కాని ప్రమాదపడి యుండనచ్చు నని నాతలంపు.

"వారు ప్వప్రాసము నంగీకరించియు 'కపిలగడ్డము' మొదలగుపూర్వముల నొప్పుకొని వాని ననింద్యగ్రామ్యములలోఁ జేరిచి" రని లిఖించిరి

పూర్వులాక్షణికు లెవరును నీ ప్వప్రాస మంగీకరింపలే దనియు నీవిషయమున సూరిగారు ప్రమాదపడి రనియు నాయభిప్రాయము. ఇట్లు నేను మాత్రమే తలంచుటలేదు.

"చిన్నయసూరిగారు కపిలగడ్డము కపిలజడ లుదాహరించుట ప్రమాదమునసే, కవిలగడ్డము కవిలజడ లనియే భారతమునందుఁ బ్రయోగింపఁబడె" నని యాంధ్రవాల్మీకి నాఁబరఁగు వావిలికొలను సుబ్బారావుగారు తమసులభవ్యాకరణమునఁ దెల్పియుండిరి. వావిలికొలను సుబ్బారావుగారు భారతకవులకు ప్వప్రాస మిష్టమో యనిష్టమో గ్రహింపఁజాలని యవిమర్శకులా ?

దీనింబట్టి భారతమందుఁ గవిలగడ్డము కవిలజడ లనియే ప్రయోగింపఁబడె ననియు, సూరిగారు ప్రమాదపడి రనియు స్పష్టముగాఁ దేలుచున్నది.

"కపిలశబ్దభవము కవిలశబ్దం బొందు గానంబడెడి- ఉ. అక్రూర. అవసరజ్ఞుండయి..........కవిలగడ్డంబును...............దవినయున్నవ...........యువిదకన్నంగవ.......... ..భార ఆది ౪ ఆ " అని శబ్దరత్నాకరాదినిఘంటునిర్మాతలును బహుగ్రంథపరిశోధకులును నగు బహుజనపల్లి సీతారామాచార్యులవారు తమత్రిలింగలక్షణశేషమందు వ్రాసియున్నారు. ఈపొత్తమును శ్రీసీతారామాచార్యులవారు బాలవ్యాకరణమందలి ప్రమాదములను జూపెట్టుటకును నంతు విడువఁబడిన విషయములను విపులపఱిచి తెలుపుటకును నుద్దేశించి వ్రాసిరి. ఇట్టిసీతారామాచార్యులవారు సూరిగారు ప్రమాదపడి రని గ్రహించియే కదా తమవ్యాకరణమందు "కవిలశబ్దం బొందు గానంబడెడి" నని సూత్రించి యుదాహరించియుండిరి. ఇట్టివారు భారతకవులకు ష,వప్రాస మిష్టమో యనిష్టమో గ్రహింపఁజాలని యవిమర్శకులా ?

కవురుగడ్డం బని తమయొద్ద నున్న భారతప్రతిలోఁ గలదనియు గారుశబ్దభవము గవురు కావచ్చు ననియు, "గారో౽రుణే సితేపీతే" యని యమరమనియు 1903 సంవత్సరము ఫిబ్రవరు నెలలో వెలువడిన యముద్రితగ్రంథచింతామణియందు 18 పుటలో నొకవిలేఖకుఁడు వ్రాసియున్నాఁడు. ఆవిలేఖకుఁడు భారతకవులకు ష,వప్రాస మిష్టమో యనిష్టమో గుర్తింపఁజాలని యవిమర్శకుఁడా ?

వారిమాట యటుండనిండు "వారిపెంపు వరీక్షింపవె" (వసు ఆ 3 ప.) యనుచో వికృతిశబ్దప్రథమకుఁ బరమైన సాంస్కృతికపకారమునకు వకారము ప్రయోగింపఁబడినది. ఇది ప్రాపస్థలముగాన నచ్యుత ష్పనుటకు వీలు పడ" దని చాదరీగారి గురువర్యు లగుపజ్జల చినసీతారామస్వామిశాస్త్రి గారు తాము రచించినవసుచరిత్రవిమర్శనగ్రంథమున 108 పుటలో లిఖించి యుండిరి. *దీనింబట్టి శ్రీచాదరీగారిగురువర్యులును ష,వప్రాసమున కనిష్టు లనియే ప్రకటిత మగుచున్నది.

సూరిగారు భారతకవులకు ష,వప్రాస మిష్ట మని యెచ్చటను ముచ్చటించి యుండలేదు. వారు పద్యము వప్రాసముతోఁ బ్రారంభింపఁబడిన దని

*వసుచరిత్రవ్యాఖ్యాతలైన సోమకవి 'పెంపువితర్కింపవె' యనుపాఠము నిట దెల్పినాఁడు. అక్కవి ష,వప్రాసము నిర్దుష్టమని తలంచినయెడల నట్లేల సవరించును ?

గుర్తింపక ప్రమాదమున కపిలగడ్డము మున్నగున వనింద్యగ్రామ్యము లని వ్రాసియుండిరి.

అట్టిప్రమాదమును సమర్థించుటలో చౌదరీగారును భారతకవులకు శ,వప్రాస మిష్ట మని పొరబడిరి.

మఱియు శ్రీచౌదరీగారు "శవదోనలును గాండీవము, నవల నిడంబ నువు ముంచ రరదముడిగు మే, నుపిదప డిగియెద సుభకర, మవు నివ్విధ మిట్లు సేయు మనుడు నతండున్" (శల్యపర్వము) అను మొదలగు భారతపద్యోదాహరణమువలనను భారతకవు లీశ,వప్రాస మంగీకరించినట్లు తెలియుచున్న" దని యొకయపూర్వవాదమునకుఁ గడంగిరి.

అప్పకవి యిప్పద్యమును సంధిగతప్రాసమున కుదాహరించి "ఏనువిదప" యని ప్రాసస్థానమున వకారముంచి యే వ్రాసెను. ఇటీక సముద్రితగ్రంథచింతామణి యనెడు మాసపత్రికలో శ్రీ వేదము వేంకటరాయశాస్త్రులవారు "ఏన విదప" యని ప్రాసస్థానమున వకార మనియే సమర్థించిరి. వేమూరివారిచేతను వావిళ్ళవారిచేతను ప్రకటింపఁబడిన భారతప్రతులలో "ఏనవిదప" యని ప్రాసస్థానమున వకారము పెట్టియేయున్నారు. పైఁగా వారు వ్రాఁతప్రతులలో "ఏను విదప" యనియున్నట్లుకూడ వ్రాసిరి. కాని చౌదరీగారు వ్రాసినట్లు 'ఏను పిదప' యని యెక్కడను లేదు. వీరివ్రాఁత నిరాధారము.

దీనికై చౌదరీగారి కింతగోలయ యేల? 'ఏను వెనుక' యనిన నిర్బాధముగదా.

"కలము మనచేతిలోనిది గాన నిచట కూడ ఏను బిదపయని దిద్దిన, వలకథేవప్రాసము చెప్పుకొనరాదా? యని శంకింప వీలులేదు. స్వత్వము మీఁద సరళాదేశము చేయఁబడ" దని స్వకపోలకల్పితరాద్ధాంత మొకటి చౌదరీగారు కల్పించిరి.

ఏను బిదప యని దిద్దఁగూడదంట. ఎందువలననో?

"ద్రుతప్రకృతికములమీఁది పరుషములకు సరళములగు (సంధిపరిచ్ఛేదము. సూత్రము ౧౬. బాలవ్యాకరణము) పూచెను......కలువలు......... పూచెనుగలువలు. అని యెవరియం దింత యభిమానమునకు లోనై చౌదరీగారీవ్యాసము వ్రాసిరో యట్టిచిన్నయ్యసూరిగారే పైని పేర్కొన్నరీతిని సూత్రించి స్వత్వముమీఁద సరళాదేశ ముదాహరించియున్నారు. వారిచ్చిన

యిట్టియుదాహరణము లింకను గలవు గ్రంథబాహుళ్యభీతిని వాని వదలితిని. వానినెల్ల బాలవ్యాకరణమునఁ జూడనగును.

దీనినిబట్టి 'యేను బిడప' యని దిద్దిన దోసమేమో చౌదరీగారు దెల్ప వలసియున్నది.

మఱియు నాసూరిగారే "దాను నేను పదంబులద్రుతంబునకు సంశ్లేషంబు లేదు. (సంధిపరిచ్ఛేదము. సూత్రము ౨౩.) తాను......చదివె......తాఁ జదివె, తానుజదివె" యని వ్రాసిరి. ఇక్కడఁ దానుజదివె నని విస్పష్టముగా స్వత్వముమీఁద సరళాదేశము చేసి యుదాహరింపఁ బడియున్నది.

దీనింబట్టి ఏను బిడప యని దిద్దిన దోసమేమొ శ్రీచౌదరీగారు దెల్ప వలసియున్నది.

ఇంకను "ఏను నేను తాను పదంబులద్రుతంబునకుఁ బూర్ణబిందుసంశ్లేషంబులు లేవు.........ఏనుపలికితి.........ఏనుబలికితి, ఏఁబలికితి" అని సులభ వ్యాకరణకర్త 'ఏనుబలికితి' నని స్వత్వముమీఁద సరళాదేశముచేసి యుదాహరించెను. దీనింబట్టి ఏనుబిడప యని దిద్దిన దోసమేమొ చౌదరీగారు దెల్పవలసియున్నది. ఇంతెందుకు? పరిషత్పత్త్రికలో చౌదరీగారివ్యాసమందే వారుదాహరించి వ్రాసిన యక్కరలో "కపిలగడ్డంబును, గపిలజడలును, గపిలకన్నులను......దీర్ఘపుదమ్మును జూచి" యని స్వత్వముమీఁద సరళాదేశముచేసి వ్రాసినారు. దీనింబట్టి ఏనుబిడప యనిదిద్దిన దోసమేమొ వీరుదెల్పవలసియున్నది.

వీరుదూరమాలోచింపక స్వకీయవాదసంరక్షణార్థమై 'కలము మనచేతిలోనిది గాన" యని యితరులను దామాక్షేపించినరీతిని వ్రాసిరి. తాము వ్రాసినరీతి నొరులెవరును వ్రాయరా దనుచున్నారు. ఒరు లెవరునునట్లుసాహసించి వ్రాయఁజాల రని విన్నవించుచున్నాను. 'ప్రాసస్థానములందు స్వత్వముమీఁద సరళాదేశము చేసిన రూపము లగపడకుంటయే దీనికిఁ గారణ" మని చౌదరీగారొక క్రొత్తవింతహేతువును గల్పించిరి. ప్రాసస్థానములందు స్వత్వముమీఁద సరళాదేశముచేయఁగూడదనియాంధ్రవ్యాకరణకర్త లెవరును నిషేధించి యుండలేదు. చౌదరీగారును నగపడకుంటయే దీనికిఁ గారణ మనిరి గాని నిషేధించి యుండలేదు. అట్లగపడకుంటచే నిషిద్ధమెట్లగునో దెల్పవలసియున్నది.

"మఱియు సులక్షణ సారమున నున్న 'బవయోరభేద మనియెడు, నెపమున వఫబభలు వాకు నిలిచినయెడలం, గపమింపవచ్చుఁగృతులం, దుపనిష

దుచిరార్థసూక్తి రొమవరుటవలనఁ' అను పద్యమును వవప్రాసమునకుఁ జూపట్టి యీయభిప్రాయమును దృఢపరచుచున్న" దని వ్రాసిరి.

సులక్షణసారమం దీపద్యము చాదరీగారు వ్రాసినరీతిని లేదు, సరికదా, యది వడికొఱకుఁ జెప్పఁబడియున్నది గాని ప్రాసము కొఱకుఁ జెప్పఁబడియుండ లేదు. ఆనందరంగరాట్ఛందములో నీపద్యము గనఁబడుచున్నది. కస్తూరిరంగ కవి యుం దభేదయతి కుదాహరించినాఁడు. వన్నయభట్టు లక్షణసారములోని దని చెప్పినాఁడు. వవయోరభేదమని వ్రాసినాఁడు గాని బవయో రభేద మని వ్రాయలేదు. సులక్షణసారములోని దని చెప్పియుండ లేదు.

వవయోరభేదమనియున్నదానిని బవయోరభేద మని మార్చి అభేద యతి యనుశీర్షికను దీసివైచి వన్నయభట్టులక్షణసారములోని దని చెప్పిన దానిని పాఠకప్రతారణము నిమిత్తము సులక్షణసారములోని దని శ్రీచాదరీ గారు వ్రాసి 'యీపద్యము రంగరాట్ఛందమున వ, బయోరభేదమనియెడు నెప మున' అని ముద్రింపఁబడినది. అది తప్పు. 'ఉపనిషదుక్తి బవయో రభేదః' యని కాని 'వవయోరభేదః' అనికా దని ౧౫౯ పుటయం దదుగున వ్రాసిరి.

పూర్వలాక్షణికు లెవరైన నీవ,వ ప్రాసము పనికివచ్చు నని సిద్ధాంతీకరించిరా? సిద్ధాంతము లేదు. సరికదా పైఁగా నిషిద్ధముగాఁ గనఁబడుచున్నది.

ఎందు బవయనుటకు వవయని తప్పుగా ముద్రింపఁబడిన దని చాదరీ గారు భ్రాంతిపడుచున్నారో యాయానందరంగరాట్ఛందములో నుండియే బ, వప్రాసము నిషిద్ధ మని తెల్పిన యుదాహరణములను నీక్రిందనిచ్చెద.

కవిరాక్షసచ్ఛందమున:—క॥ లళలకు లడలకు నొకటొక, టలవుగఁ బ్రాసంబు యతియు నా వవలకునా, వ్వల దడలకు రళలకు యతి, వెల యుం బ్రాసంబు తగ దభేదమిది యగుఁన్." అని వవలకు దడలకు రళలకుఁ బ్రాసము నిషేధించెను.

ఉత్తమగండచ్ఛందంబున:—క॥ లడలు లళలు నొండొంటికి, వడిప్రాసము చెల్లు రలలు వవలును దడలున్, వడిఁ జెల్లుఁ బ్రాస మునురదు, రదున రయు నభేదసంజ్ఞఁ గను నివి యెల్లన్" అని రలలకు వవలకు దడలకుఁ బ్రాసము నిషేధించెను.

అట్టి కస్తూరి రంగకవి వన్నయభట్టులక్షణసారములోని "బవయో రభేదమనియెడు" పద్య ముదాహరించె ననియు వ,వప్రాసమును జూపెట్టెననియు

చాదరిగా రూహించుట పొరపాటనక తప్పదు. అతఁడు వసుదో రథేదమని యెడు-అనియున్న పద్యమునే యుదాహరించె ననియే చాదరిగా రొప్పక తప్పదు. అది ముద్రణమునఁ దప్పుపడిన దని తోఁపింపఁజేయుటకుఁ జాదరీగారు ప్రయత్నింప కుందురుగాక. కస్తూరిరంగకవి యతికిఁ గాలి యాపద్య ముదాహరించెను గాని ప్రాసమునకై యిచ్చియుండ లేదు. ఇఁక వీరికి నన్నయమీఁద నెట్టిగౌరవము కలదో యీక్రింద వ్రాసిచూపిన యక్షరములఁ దేలఁగలదు.

“అవసరజ్ఞుండయి వ్యాసుఁ డేతెంచె నంత నత్తపసి
కపిలగడ్డంబు, గపిలజడలును, గపిలకన్నులును
తపసియున్నవి పల్లనైన దీర్ఘపుఁదనువును జూచి
యువిద కన్నుంగవ మొగిచి తెలివక యుండె భయమున”

అని గపిలగడ్డమును వర్ణించుటకు నన్నయ యక్కర యీరూపము కల దని నిరూపించుచున్నారు. వీరు నిజముగా నన్నయకవిత్వమం దాదరము కలవారేనా. ఇందు మొదటిపాదము వకారప్రాసమునఁ బ్రారంభింపఁబడినది. ద్వితీయ తృతీయపాదము లన్ననో పకారప్రాసము గలవి. ఇఁకఁ జతుర్థపాదమన్ననో మొదటిపాదమువలె మరల వకారప్రాసమైనది.

భిన్నాక్షరప్రాస మంగీకరించినచోట్ల మూఁటనొకటిగాఁ బ్రాసస్థలమున నందునుగాని సరిసంఖ్యగా పల్లులు ప్రామాణికప్రయోగములందుఁ గాన రావు. అట్టిసందర్భములో సరిసమానసంఖ్య గలవ,పప్రాసములోఁ గూడిన పద్యము నన్నయ రచించియుండె నని వాదించుట నన్నయకుఁ గళంక మాపాదించుటకే ప్రయత్నించిరని నాయూహ.

ఇంతియెగాక ప్రథమపాదాంతమున నత్తపసి యని ప్రయోగించె ననియు, తృతీయపాదప్రారంభమున మరల తపసియని ప్రయోగించెననియు జూపెట్టి పునరుక్తిదోషమునకు నన్నయను పాల్పడఁజేసిరి. ఇట్టివారా నన్నయ మీఁద నాదరము కలవారు?

మఱియుఁ దవిన యున్నవ యనిన పారస్యము చెడిన దనియుఁ దపసి యున్నవలో నేమో పారస్య మున్నదనియుఁ దలఁచి వీరు కొంత ప్రసంగమునకు దిగిరి. కాని తవినయున్నవకంటెఁ దపసియున్నవి అనిన పారస్య మేమికలదో యర్థమేమొ వివరింపక దానినే వీరివాదదౌర్బల్యము తెల్లమగుచున్నది.

చాదరీగారు వారిగురువర్యులు వ్రాసిన అక్కర లను వ్యాసము చూడు మనిరి. నే నీరాజమహేంద్రవరమున నెంత ప్రయత్నించినను నా కది లభింప లేదు. తమరికడనున్న దానిని నాకుఁ బంప వేఁడుచున్నాను. అది చూచిన పిమ్మట నీవిషయమై విరివిగా వ్రాయఁదలంచితిని గాన నిప్పటి కీవిషయము విర మించుచున్నాను.

“మిశ్రబహువ్రీహి గనుక యియ్యది గ్రామ్య మని బాలవ్యాకరణము తద్భవ మగుదీనియందు సంస్కృతవర్ణతకార ముండుటచే గ్రామ్య మని ప్రౌఢ వ్యాకరణకర్త” యని కఆకంఠశబ్దమును గుఱించి లిఖించిరి.

పరికించిచూడ వీరినిశ్చయము మిశ్రబహువ్రీహియనియో తద్భవ మని యో తేలుటలేదు. కాని గ్రామ్యమనిమాత్ర మంగీకరించిరి. అంతియె చాలు.

వీరియూహ ననుసరించి యాంధ్రశబ్దచింతామణి నన్నయకృతమే యైన “అనియమా గ్రామ్యంహి యత్త్వపభ్రంశ” యని యందుఁ దెల్పిన యిమ్మహా కవి కఆకంఠుఁ డనునట్టి యపభ్రంశగ్రామ్యప్రయోగ మొనర్చియుండునా?

“కఆకంఠుఁడు బహువ్రీహి (చూ సంజ్ఞా-౯) దీని సాహాబలవతి పండితుఁడు మిశ్రబహువ్రీహి యని గాని య దట్లగుట దుర్ఘట” మని ప్రౌఢ వ్యాకరణమునఁ దెల్పఁబడియున్నది.

“శకటరేఫము తద్భవతత్సమములందు లే” దని చిన్నయసూరిగారు వ్రాసిరి. “తద్భవములందును నలఘురేఫము కల” దని సీతారామాచారిగారు వ్రాసిరి. కఆశబ్దము తద్భవమో దేశ్యమో చాదరీగారు నిర్ణయింపరైరి.

ఎట్లయినను గఆశబ్ద మాచ్ఛిక మని యొప్పుకొనవచ్చును కాని కంఠ శబ్దము కంఠము పట్టుకొనుచున్నది. తద్భవములందు సంస్కృతవర్ణతకారము లేదు. కఆకంఠుఁడు బహువ్రీహి యని సీతారామాచార్యులు వారు చెప్పి నారు. ఏబహువ్రీహియో నిర్ణయింపలేదు సరికదా మిశ్రబహువ్రీహి యగుట దుర్ఘట మని పైఁగా నిరసించిరి. సీతారామాచార్యులవారిమతము ననుసరించి మిశ్రబహువ్రీహి కాదని తేలుచున్నది. అంతియె గాని సాంస్కృతికబహువ్రీ హియో యాచ్ఛికబహువ్రీహియో తేలుటలేదు. ఏమన శకటరేఫము సంస్కృ తమున లేదు. తద్భవములందు తవర్ణము లేదు.

ఇఁకఁ జిన్నయ్యసూరిగా రన్నచో మిశ్రబహువ్రీహి యని యొప్పుటను దెల్పలేదు. చాదరీగారు మాత్రము కఆకంఠుఁడు మిశ్రబహువ్రీహి యని సూరి

గారితలం పైనట్లువ్రాసిరి. వీరు సూరిగారితలం పెట్లుగ్రహించిరో నాకుఁ దెలియకున్నది.

ఎట్లయిన నేమి సూరిగారును సీతారామాచార్యులుగారు నఁ గూడఁ గళకంఠుఁ డను ప్రయోగము నింద్య మని విశ్వసించియే గ్రామ్యమునఁ జేర్చిరని నిశ్చయింపకతప్పదు.

చింతామణియందలి "అనియమాద్గ్రామ్యంహి యత్త్వపభ్రంశ" యను నదు సూత్రమే నన్నయభట్టిట్టి ప్రయోగము చేసియుండఁడని తెల్లముచేయుచున్నది.

కావున నిట్టిదుష్టప్రయోగమును నన్నయభట్టున కంటఁగట్టి దానిని సమర్థించుటకు నిరర్థక ప్రయాసము పడుటకంటె చౌదరీగారు మూఁటి కొకటిగా లఘ్వలఘు రేఫప్రాస మంగీకరించి గరకంఠుఁడను సిద్ధశుద్ధసమస్తపదమును నన్నయమహాకవి ప్రయోగించె నని యంగీకరించుట నిర్వివాదాంశము.

పూర్వలాక్షణికులలో నిట్లు రేఫద్వయప్రాస మంగీకరించినవారు గలరు.

క. కరుణాకర నినుజూచిన వెఱతురు రక్కసులు సురలు వేఁడుదు రెపుడున్
మురహర భవహర యనియనఁ బరఁగును రేఫమునకిట్లు ప్రాసం బగుచున్"
అని అనంతచ్ఛందము.

గీ. పరఁగ రేఫకు రేఫయే ప్రాస మగు ఱకారమైన ఱకారంబె గలుగుఁ గృ
తులఁ, గలితరేఫఱకారసంకలితముగను, జెల్లదిట మూఁటికొక్కటి చెల్లుఁ
గృష్ణ." అని కవిరాట్ఛంకము.

ఇఁకమీఁద నైన వీరుపూర్వలాక్షణికులు కొందఱు మూఁటి కొకటిగా గురులఘు రేఫప్రాస మంగీకరించినవారు కల రని గ్రహించి నన్నయమహాకవి కూడ నామతమువాఁడే యనియు, నాతఁడు గరకంఠుఁ డని సంస్కృతసమాసమునే ప్రయోగించి యుండు ననియు నొప్పుకొందురుగాక.

"రామమూర్తిగారు చింతామణి నన్నయకృతము కాదని వాదించువారైన నన్నయభారతభాగము రేఫఱకారములకు నొకప్రాసమున మైత్రి గలిపిన వేఱొండుపద్యమును జూపుబాధ్యత వారియం దున్న"దని చౌదరీగారు ప్రకటించిరి.

అట్లయిన మిశ్రబహువ్రీహిసమాన మైనకఱకంఠుఁడువంటి ప్రయోగముగల వేఱొకపద్యమును, సమానసంఖ్యాక,వప్రాసమును జూపెట్టుచుఁ దాము

వ్రాసిన యక్కరఫక్కిగల మఱొకపద్యమును, నన్నయభారతభాగమునఁ గనఁ
బఱుచు బాధ్యత శ్రీచాదరీగారియందును గలదు.

తాముదాహరించిన "కవదాన"లనుపద్యము తిక్కనమహాకవి విరచిత
మనియు నన్నయవిరచితము కా దనియు వీరికీసందర్భములో విశదము చేయవ
లసివచ్చినది.

(I) 1-క. కాఱడవిఁ బఱచుమృగముల, నూఱడకం దిగిచి డస్సి యున్న
తని శ్రమం, బాఱగ నెదఁబరితాపము, దీఱగఁ బైవీచె నన్నదీపవనంబుల్.
(భారతమాదిపర్వము)

2 క. కౌరవులు చేయు నవమతి, కారణముగఁ గోపమెత్తు కర్ణుని వదనాం
భోరుహము గనుఁగొన శ్రమ, మాఱు న్వా వశముగాక యాతనిబుద్ధిన్." (శాంతి
పర్వము)

మొదటిపద్యములోఁ శ్రమంబాఱ. గ యనుచోట ఆఱుధాతువు గురు
రేఫముగాఁ బ్రాసస్థానమునఁ జెప్పఁబడినది.

రెండవపద్యములోఁ 'శ్రమమాఱున్' అనుచోట ఆఱుధాతువు రేఫ
ముగాఁ బ్రాసస్థానమునఁ జెప్పఁబడినది.

ఆఱుధాతువు ను శ్రీచాదరీగా రలఘురేఫముగా నిశ్చయించినయెడలఁ
దిక్కనమహాకవి భారతమున మాఁటి కొకటిగా రేఫఱకారప్రాస మంగీకరించె
నని నిశ్చయింపవలసివచ్చును. అట్లు కాదని లఘురేఫముగా నిశ్చయించిన
యెడల నన్నయమహాకవి భారతమున మాఁటికొకటి గా లఘ్వలఘురేఫప్రాస
మంగీకరించె నని నిశ్చయింపవలసివచ్చును.

(II) 1-క. ధరణిం గాశ్యపవైశ్యా, పరమార్కండేయులోలి నజగద్ధి
తవాక్పరులై రొక్కెడ వారొకమఱిగోష్ఠిఁ రతినుండి మనుజాధీశా."(అను- ఆ ౧)

2-క. ఉఱుముచు మెఱుముచుఁ బిడుగులు, వఱలఁగ నల్గడలఁ బడ నవా
రితవృష్టుల్, గఱుకొని కురియఁగఁబంచెను, మఱియును నయ్యనలుమీఁద
మఘవుం డలుకన్." (ఆది ఆ ౮)

మఱి మొదటిపద్యమున రేఫముగాను రెండవపద్యమున శకటరేఫము
గాను భారతమున బ్రయోగింపఁబడినది.

ఇట్టే ముందర మొదలగుమాటలు బండిరాగాను రేఫముగాను గూడఁ
బ్రయోగములందుఁ గలవు

వీనికి రెండురూపములును గలవని రేఫద్వయప్రాసనిరోధకులు వాదించెదరు గాని వారివాదము నిరాకరము రెండురూపము లెట్లు వచ్చినవి? వారు రేఫద్వయప్రాసము కనికిరా దని తలంచుటయే యిందులకుఁ గారణము గాని వేఱుకాదు.

పోనిండు రెండురూపములును గలవని వాదించువార లట్టిప్రయోగములను మూఁటికొకటి గాక పరిసంఖ్యగలవిగా నొక్కపద్యమునందు భారతమున గనఁబఱుపఁగలరా ?

కావున భారతకవులు మూఁటికొకటి గా రేఫద్వయప్రాస మంగీకరించి చెప్పినపద్యములలోఁ దమకు బాధకములు గా నున్నపదములకు స్వవాదోపబలార్థము రేఫద్వయప్రాస మంగీకరింపనివారు కొందఱు రెండురూపములను గల్పించి రనియు సిద్ధసమాన మైనగరకంఠుఁ డనుదాని కట్లు కల్పింప వీలు లేక దానిని గఱకంఠా యని దిద్ది నన్నయయందు దోషారోపణము చేసి రనియు నమ్మహాకవి యిట్టియపభ్రంశగ్రామ్యప్రయోగమును జేసియుండఁ డనియును మొకట సిద్ధశుద్ధసమస్తపదము గానే గరకంఠుఁ డని యాతఁడు ప్రయోగించి యుండు ననియు నా నమ్మకము.

కావునఁ జేరెన్నికఁగన్న యాంధ్రమహాకవుల ప్రయోగములు కూడ మఱికొన్ని నిందుఁ దార్కాణముగాఁ జూపెదను.

కం॥ మాతా సీనఁ గోపింతువు, సీఱుగ శపియింతు రేము నీబోంట్లకు నీ
 శూరతములు వెఱుతురె మనుఁ, గాటియఁ గానిట్లు పలుకఁగల రే మున్యుల్.

(హరివంశము. ఉ. భా. 6. ఆ.) ఇందు మూఁటి కొక్కటి రేఫద్వయప్రాసమంగీకరింపఁబడి యున్నది.

కం. పోరామిచుట్ట మితఁ డని, కూరిమి చెలికాఁ డనంగఁ గోఁ వరుసగో, త్రా
 రి హరిబాంధవుల వేఁర్వేరన్ గుశలంబు లడిగెఁ బ్రియమెలరారన్.

(హరివంశము. ఉత్తరభాగము) వేర్వేరన్ అని వట్టిది ప్రాసస్థానమున వచ్చిన యీరేఫము శకటరేఫము. రేఫము గా వ్రాయుట అచ్చుపొరపాటు కావ నిట మూఁటికొకటి రేఫద్వయప్రాస మంగీకరించి వ్రాయఁబడినది.

శబ్దరత్నాకరమందు "కౌరవులసేమ మెల్ల వేర్వేర నడిగె"నని భారతోద్యోగపర్వము రెండవయాశ్వాసమం దున్నట్లు చెప్పఁబడినది. ఇక్కడఁ బ్రా

నయుతికి రేఫద్వయ మంగీకరింపఁబడెను. వే ఱలఘు రేఫముగానే వాడఁబడుచున్నది గాని లఘురేఫముగా వాడఁబడుచుంటలేదు.

కం. పెరజనులయందు విభునకు,నరయంగ వినోదమాత్ర మనురాగమెదం
బొరసిన యత్నము పలుపురు,తరుణులయెడ రాగమొకఁడు తాల్పుట తరుణీ.

(మార్క. ఆ. ౫) పెర పరశబ్దభవము శకటరేఫయుతము ఇట మూఁటికొకటి రేఫద్వయప్రాస మంగీకరింపఁబడినది. దీని నన్నయ "చఱచి యొక చేతఁగూర్మఁబెఱచేతగజం"బని శకటరేఫముగానే యాదిపర్వమున వాడెను.

మఱియును శ్రీచౌదరీగారు "కవదోనలును గాండీవము నవలనిడంబను పు ముందర రథముడిగు"మని యిందు ముందర అలఘురేఫముగా వ్రాసిచూపెట్టిరి. శబ్దరత్నాకరమందు గురురేఫముతోఁ గూడిన ముందఱ శబ్దములు వ్రాయుచు "౩ మొదలు క. ముందఱరథముడిగుము భార- శల్య- ౨" అని యలఘురేఫముగా నుదాహరింపఁబడినది. ఇట్టి పరస్పరవిరుద్ధమునకు గారణమేమో?

శబ్దరత్నాకరమందు "క. ధరణిఁ గడుఁజేనవారును బొరిటికి ఘృతతైల ధాన్యములఁ జెచ్చెరముం దరసంగ్రహింతు రని మన కరుడుగ నతికుర్లభంబు లర్థము లేమిన్. భార. అర. ౩ ఆ.

చ. చిఱుతతనంబునం దగవు చిత్తమునం దలపోయు లేకముం
దఱ నటుపోవ నిచ్చితి— భార ఉద్యో. ౩ ఆ" యుదాహరణపద్యములు.

దీనినిబట్టి మైనఁ జెరీతిని రేఫద్వయప్రాసమును భారతకవులు భారతమం దక్కడక్కడఁ బ్రయోగించినపద్యములు కల వనియు, దరువాత లఘ్వలఘురేఫప్రాసమైత్రి నంగీకరింపనివారు కొందఱు బయలుదేఱి తమవాదము నెటులైన నిలువఁబెట్టికొనుటకై సాహసించి వానిని రెండురూపములు కల వానినిగా దిద్దిరనియు సిద్ధసమాసమైన గరకంఠుఁ డనుచోట నట్లు సాధ్యపడమిఁ గఱకంఠుఁ డనిదిద్దిరనియు చౌదరీగారు తెలిసికొనవలయును.

ప్రాణశబ్దభవము పాన మని శబ్దార్థచంద్రికలోను లక్ష్మీనారాయణీయములోను దెల్పఁబడియున్నది. తూర్పుదేశమున పానాలనియు వాడుక గలదు. కుట్టుక శబ్దభవము గొడ్డ మగునుగాని ప్రాణకుట్టుక శబ్దభవము ప్రాణగొడ్డము కాదు. ఇందు రెండుపదములు కలవు. ఏకపదము కాదు. కాన ప్రాణశబ్దభవమైన పానశబ్దముతో కుట్టుకశబ్దభవమైన గొడ్డముచు జేర్చి సమాసముచేయుట

నిర్వాహకము. పానగొడ్డము నాచ్ఛిక మనవచ్చును. ఇట్లని నే ననుటవలన దోష మేమికలదో వారు నిరూపింపవలెరి.

జీవగఱ్ఱను సాధింపక విడిచితి నని శ్రీచౌదరిగారు నన్నధిక్షేపించిరి. కవిత్రయమువారి భారతమున నీప్రయోగము వారుఁ గాన్పింపలేదు. అందు వలన దానిని గూర్చి వాదించుట నిరర్థక మని యూరకుండుదుఁగాక.

"అంతియె గాని చంద్రాభట్ల రామమూర్తిగారు వ్రాసినటుల నన్నయభట్టు మొదలగుకవీశ్వరులకుఁ గళంకము వాటిల్లఁజేయుటకైఁ ఆర్యవ్యవహారంబుల దృష్టంబు గ్రాహ్యంబు, అను సూత్రమును సూరిగారు వ్రాసియుండలే"దని చౌదరీగారు వ్రాసిరి. నేను సూరిగారు నన్నయభట్టు మొదలగుకవీశ్వరులకుఁ గళంకము దెచ్చిపెట్టుటకై ప్రయత్నించి రని యెచ్చటను వ్రాసియుండలేదు. కాని, వీరివాక్యములను బట్టి యావిషయ మిట వ్రాయవలసి వచ్చినందులకు విచారించుచున్నాను. సూరిగారు వ్రాసినయాసూత్రమువలనను దాత్పర్యము వలనను మనయాంధ్రకవులకును భాషకును గళంకము వాటిల్లుచున్నది.

"పెద్దలు వ్యవహరించినమాట గ్రామ్యం బయిన గ్రహింపఁదగు నని తాత్పర్య"మని సూరిగారు వ్రాసిరి. పెద్దల ప్రమాదములు ప్రామాణ్యము లని సూరిగారీసూత్రమును రచించి రనిస్పష్టము. కలికాంతుఁడు మున్నగు నుదాహరణములు గ్రామ్యము లైనను గ్రాహ్యము లనియు నట్టివి ప్రయోగార్హము లనియు నిందువలనఁ దేలుచున్నది. ఇట్టియపభ్రంశప్రయోగములను జేసినవారెవరు? నన్నయభట్టాదులు. ఇట్లనుటవలన నన్నయాదులకుఁ గళంకము వాటిల్లునా వాటిల్లదా యని చౌదరీగారి నడుగుచున్నాను.

ఇట్టివి గ్రాహ్యము లగుటచే భాషకుఁగూడఁ గళంకమే భాషలో నిప్పగిదివి చేర్పవచ్చు నని తేలుచున్నది. అపభ్రంశప్రయోగములు పనికిరా వను వారు భాషోద్ధారకులా? పనికివచ్చు ననువారు భాషోద్ధారకులా?

ప్రమాద మెన్నఁడును బ్రమాణము కాదు. హేయమని నాయభిప్రాయము. అట్టి హేయము లగుగ్రామ్యములు సూరిగారిసూత్రతాత్పర్యములను బట్టి గ్రాహ్యము లని భ్రాంతిపడవల దనియు గ్రామ్యప్రయోగములను గావ్యములందు రానీయకుండుఁడనియు చౌదరీగారిని పాఠకమహాశయులను బ్రార్థించుచున్నాను. ఇఁక నీసూత్రోదాహరణములనుగూర్చి విచారించి చూచినయెడలఁ బ్రాణగొడ్డ మనిన్యగ్రామ్యములలోఁ జేర్పవలసినంత యావశ్యక మేలవచ్చెనో

కారణము గ్రహింపఁజాల మని వీరు సూరిగారితలంపును ద్రోసిపుచ్చిరి. కపిల గడ్డము మున్నగునవి సూరిగారు ప్రమాదమున నుదాహరించినట్లు సులభప్రౌఢ వ్యాకరణములనుబట్టి తెలుచున్నది. ఇఁకఁ గఱకంఠుఁ డను ప్రయోగము నింద్యమనియు మిశ్రబహువ్రీహియగుట దుర్ఘట మనియు మూఁటికొకటిగా గురులఘురేఫప్రాస మంగీకరించి నిర్దుష్టమగుగరకంఠుఁడను ప్రయోగమునే నన్నయ చేసియుండెననియు, దెలుచున్నది. ఇఁక శివగఱ్ఱ మాత్రమే సూరిగారిచ్చినయుదాహరణములలో నున్నది. దీనిని గవిత్రయమువారు భారతమునఁ బ్రయోగించినట్లు కనఁబడుచుండుటలేదు. అందువలన నీయుదాహరణమునకుఁ బ్రాముఖ్యములేదు. కావున సూరిగారివ్యాకరణమున "ఆర్యవ్యవహారంబుల దృష్టంబుగ్రాహ్యం"బనెడు సూత్రమును దానివృత్తియునుదీసివైచినచో సూరిగారికిగాని నన్నయభట్టు మున్నగుమహాకవులకుఁ గాని భాషకుఁగానికళంకము వాటిల్ల దనియు మీఁదుమిక్కిలి వన్నె హెచ్చు ననియు నాయాశయము.

శ్రీ ర స్తు.

ఆంధ్రసాహిత్య పరిషత్ప్రశంస.

పండితారాధ్యుల నాగభూషణము, ముమ్మిడివరము.

శా. శ్రీసంపన్నులు సద్బుధుల్ సుకవితాశ్రేష్ఠుల్ సుధీశాలురన్
దానశ్రేణిం భజింపసాంపెసఁగు నీదర్బారు నేత్రోత్సవ
శ్రీసంధిల్లఁగఁ జూడఁగల్గె బరిషత్సీమంతినీ నేటికిన్
వాసింగాంచెను గోనసీమయు భవద్భద్రాగ మప్రాప్తిచేన్.

ఉ. పండితులున్ గవీశ్వరు లపారసుధీఖనులున్ విమర్శనో
ద్దండకళాధురంధరు లుదారులు దాతలు నేతలండగా
నుండి భవద్యశంబున కనూనవికాసము గూర్చుచుండి ర
జ్జాండమునిండ నోపరిషదంబ! భవత్సుకృతంబవర్ణ్యమా.

చ. ఘనుఁడలపీఠికావగర కాంతుఁడు పోషణభారమూని నా
డనఘుఁడు రామయాభిఖుఁ డహర్నిశలున్ బనిబూనిసేమమున్
గనుఁగొనుచున్నవాఁడు; కవినాథులు పండితులెల్ల దాసులే
మని గొనియాడుదున్ బరిషదంబరొ! తావకభాగ్యమేనికన్.

(౨) జయంతి స్వామినాయనగారు — ముమ్మిడివరం.

సీ. శ్రీపీఠికాపురీభూపాలశేఖరుం డుర్విఁ గైదండ నీ కొసఁగుచుండఁ
గార్యనిర్వహణదీక్షాదక్షుఁ డారామయాఖ్యుండు నీసేవ మరయుచుండ
వర్ధిష్ణుమనీషాశాలు లౌబుధుల్ సద్భక్తి శుశ్రూష సలుపుచుండఁ
గవిరాజు లెల్ల నీఘనయశశ్చంద్రికల్ నిఖలదిక్తటముల నింపుచుండ
నాంధ్రదేశంబున సద్గుణఘను లెల్ల, వివిధరీతుల నీ యభివృద్ధికొఱకుఁ
బాటుపడుచుండ నీకు లోపంబిఁకేమి? యాంధ్రసాహిత్యపరిషదబ్జాయతాక్షీ!
సీ. రాజన్మహారాజరాజేంద్రునాఁటివైభవము రాకుండునే? పరిషదంబ!
తొలిరెడ్డిభూపాలకులనాఁటి యసదృశప్రతిభ రాకుండునే? పరిషదంబ!
అలకృష్ణదేవరాయలనాఁటిమేటి యాదరణ రాకుండునే? పరిషదంబ!
శ్రీతిమ్మజగపతిక్ష్మాతలేంద్రునినాఁటి పరువు రాకుండునే? పరిషదంబ!
కాల మొకరీతి నెవరికిఁ గడవఁబోదు, నేఁడు గాకున్న రేపైన నిశ్చయముగ
మంచిదినములు నీకుఁ బ్రాప్తించితీరు, బ్రవిమలయశఃకదంబ! యోపరిషదంబ!
సీ. సంతానశాంత్యై యైజలజసంభవకృపాకలనచేతను నిన్నుఁ గాంచినాఁడు
గాంచు టాదిగ నీకు మించువేడుకతోడ ఘనసంప్రదాయముల్ గఱపినాఁడు
కఱపుటయేగాక కవిబుధాగ్రణులచే వివిధశాస్త్రముల నేర్పించినాఁడు
నేర్పించుటయెగాక నిఖిలదేశాధీశ దివ్యసభలఁ గీర్తి దెచ్చినాఁడు
చేయవలసిన దంతయుఁ జేసినాఁడు, వృద్ధుఁడైనాఁడు రామయాభిధుఁడు నేఁడు
ప్రాజ్ఞజీవునుఁ దగినభూభర్త నెనసి, సౌఖ్యముల నందుమీ! పరిషచ్ఛుభాంగి!
గీ. కోవిదారామసీమ, మా కోనసీమ కరుగుదెంచితి మాదుభాగ్యంబుకతనఁ
గైకొనఁగదమ్మ మాయిచ్చు కాన్క లివియె భవ్యపద్యప్రసూనముల్ పరిషదంబ!
గీ. ఆంధ్రసాహిత్యపరిషదబ్జాయతాక్షీ! నీకు నినుఁ గొల్చు సద్బుధానీకమునకు
నిఖలశుభముల నొసఁగి నిర్నిద్రకరుణ, నెలమి రక్షించుఁగాత మా కుక్కుటేశ్వరుండు.

---

(3) దువ్వూరి కామేశ్వరరావుగారు — కానపల్లిలంక.

శ్రీమత్పండితమండితం బగుచు వాసిం గాంచి పుణ్యావగా
స్తోమానూనమహానిధాన మగుచుఁ జెంపారు నీసీమ ని
స్సీమశ్రీ వలకోనసీమ యిటు నిన్ సేవింపఁగాఁ గల్గె భ
వ్యామేయోన్నతి నందుచుం బరిషదంబా! యింక వర్ధిల్లుమా.

సీ. రాజితశ్రీమహారాజరాజనరేంద్రు నాస్థానమున మహాయశము నంది
యనవేమభూపాలుఁ డాదిగాఁగల రెడ్డిరాజులచే నాదరణ వహించి
యాంధ్రభోజఖ్యాతి నధిగమించిన కృష్ణరాయలచేత గౌరవము వడసి
యానందగజపతిక్ష్మానాథుపోషణంబున బెంపుసొంపులు బొందఁగల్గి
దినదినాభివృద్ధి దీపింపఁగా నేఁటి, దనుక గీర్తితోడఁ దనరుచుంటి
వంది రింకఁ జేతి కనుకూలు రాసుతుల్, ప్రణుతకవికదంబ! పరిషదంబ!

చ. దినదినగండ మన్న గతి తేటపడంగ నదేమిపాపమో
దినమున కొక్కగండ మయి దీప్తి నసింపఁగఁ జేయఁబూననీ
కును బ్రతిభావిశేషకవికుంజరు లైనభవత్తనూజు లా
ఘనతరదుర్దశల్ దొలఁచి కావరొకో పరిషత్సతీమణీ!

సీ. పట్టినకార్య మేపట్టున జయముచేఁ బెంపారు ననన నింటిపేర సాక్షి
మాతృభాషాసక్తి మహితమంచు వచింపవాంధ్రవిజ్ఞానమే యధికసాక్షి
సంస్కృతభాషావిశాలపోషణసమాసక్తికిఁ బురపాఠశాల సాక్షి
సకలవిద్వత్కవీశానాదరణచే నెసంగు నవంగ నీసభయె సాక్షి

గీ. యట్టియనఘాత్ముఁ డైన జయంతిరామ
యార్యుఁ డిటఁ బెద్దకామందుఁడై యలరుచుండ
నెందు నభివృద్ధియే కాని యేమిలోటు
వటిలఁగల దమ్మ నీకు నో పరిషదంబ!

చ. జననము నందినందులకు సార్థకమౌ జననీపదాబ్జముల్
మనమున నిల్పి సేవలు సమంచితభక్తిఁ బొనర్చుచుంట గా
వున భవదీయగర్భమునఁ బుట్టినయర్భకుఁ డైననేను నీ
కును దగఁ బంచరత్నములు గూర్చెదఁ గైకొను మమ్మ నెమ్మిమై.

భాషాయోషాసౌష్ఠవము.

— క్రొత్తపల్లి సుందరరామయ్యగారు, ఏలూరు. —

ఉ. ప్రాణము లైదిటిం బిగియఁబట్టి, యిట్టును లాగు నర్థపుం
బ్రాణము లొక్కరెండు నడుమం గలియం గనువంగి తూలుచుం
జేనెఁడు మద్దమెత్తు గలచెక్కలతోఁ దలబిర్ర వెల్లనా
నానవనీమతోఁ బలుకు నాంగ్లకళాలలనం గనుండదే! 1

చ. స్థిర మని నీకు లేఖని రచించుపదంబులయందుఁ గల్గు న
క్షరములు నీకునోటఁ బలుకంబడ వాంగ్లకళావధూటి! య
క్షరములు కావు కా వవి ధ్వనీప్రకరంబులు గాని, యిర్వమున్
సరియని రేఫఁ జేసి కొన సంస్కృత మాడుదె! యెన్నిభంగులన్. 2

గీ. ఊరియందలి వొకదారి యులిపిసెట్టి, దొక్కదారి యు వన్నట్టు లుర్వి నొరగి
పుట్టచేయువాటంబుగాఁ దట్టుమనుచుఁ బాఉమలకు బలుకునవలారతనము

క. పలువంకరటింకరనడ, కలును, నొడలిమచ్చలును, వికారాకృతియుం
దలముఖ్యపిలుఁగుదుప్పటి తొలిచూపులఁ దురకబానతొయ్యలికి తగున్.

గీ. పంటిక్రిందికి యవలగబడకయుంట
నోయనుచు మాటమాటకు వాయిఁ దెఱచి
యఱచుచుం బికిరమ్మెత్తు పతివఁబోలె
నుత్కళకళావరారోహ యొఱపుఁజూపు. 5

చ. పలుకఁగ వ్రాయ గష్ట మగువర్ణములోడఁ గళంబు దాఁటి గుం
డెలకును నాభికిం గలనరీ బిగదట్టుచు వర్ణభేదముం
దెలియని గఁద్రగోళము ప్రతిస్రుతులం దొలి వేయునేమొ నాఁ
బలుకుచు వచ్చు నీయఱవబానపడంతియలంతి వింతయా. 6

గీ. కృష్ణకుం గ్రిష్ణ యంచు మాతృపదశుద్ధిఁ
దొలఁచి నాల్క చివరపల్లుతోడ హృదయ
గతముఁగానీక యఱవాయి నతుకువెట్టి
యఱవఁ బఱవఁబు నాఁబడె నఱవబాస. 7

క. వినువని జడముడి తలయును, నడువడి వ్యర్థ్యస్తమునుఁ గనఁ తబొట్లుఁ గను
న్నదయూనుగోచిగల కన్నడబానపొలంతి తీరు 'నాఁ' గనఁ దెలియున్. 8

గీ. ఆంధ్రభాషావధూటి యిస్సార మింత, పూవనెచి చరించునుగాని దానఁ
దనకుఁ దలవంపు లంచును దలఁచఁబోదు
బాగు! భళిర! కర్ణాటభాషావధూటి. 9

చ. అవయవసౌష్ఠవంబు నిడు పక్షరమాలలఁ గంఠమందుఁ దా
ల్చు పులను దంతసీమ నెదలోపల నాదల నూష్మవాసికో
ష్ఠవితతి వెల్వరించు చనిశంబును దత్సముదూత పద్యోదన్
హావణిలలాగుచుం దిరుగు నాంధ్రకళారమణి న్నుతించెదన్ 10

శా. ప్రాయంబాలిన వారలుండినను ద్వ్యర్థశ్లేషకావ్యంబు లెం
తే యోగ్యక్రియఁ బల్కనేర్చెదవు, సాధ్వీ పాకమందైనఁ బ్ర
జ్ఞాయుక్తంబుగ నీవచస్సరణి విశ్వస్తుత్య మో యాంధ్రభా
షా యోషామణి! మాతృభక్తి యరయ న్సర్వంబు నీసొమ్మగున్. 11

ఉ. నాల్కఁ గదల్పకుండ రదనచ్ఛదశక్తిని ముద్దులొల్కఁగాఁ
బల్కు నిరోష్ఠ్యపద్ధతిని బల్కిన నేకలిపి న్వదించినం
బల్కిన బల్కె యర్థమును భావము శేషము నొందఁ బల్కినం
బల్కొర వేయురాఁ దెలుఁగుబాసపదంబుక యెంతదానవే! 12

ఉ. వాసిని గన్న నీదగుసువర్ణశరీరమునం దొకించుకే
దోసము గల్గ నన్న కనుదోయిది దోసముగాక నీదియే
బాసలయందునం దెలుఁగుబాసయె లెస్సని నీముఖంబునన్
వ్రాసినవాఁడు బ్రహ్మ యనవచ్చు నిజంబుగ నాంధ్రసత్త్రవా! 13

ఉ. పుట్టిననాఁటఁగోలె బహుభూములఁ గ్రమ్మరి ప్రాభవాదు నీ
విట్టులు పుట్టినింటఁ బను నేడవయేటి జయంతి వేడుకం
జట్టము లుబ్బ జేయఁగను జూచితె! యాంధ్రకళాసభాసతీ!
పెట్టుము ముక్తిభిక్షను కవిప్రకరంబుల కందు వీఁగఁగన్. 14

క. తెనుఁగము త్రీశ్వరమునసన్, బ్రణుతించిన వేఱచెప్పవలయు నని ద్వ
జ్జనముల భాగ్యము, వికృతిఁ, గణియింపరుగాక! మఱువఁగా శక్యంబే? 15

ఉ. నీవరయంగ దేవతవు నీదుజయంతి సఖుఁ బెన్నఁగా
దేవనమంబు లీ తెలుఁగుదేశము నీకుది యాంధ్రరామ! నిన్
బావనఁ గాంచి పెంచెడు భవజ్జనుమిత్రి కవంగవృద్ధ, భా
షావిషయప్రచార మిఁక సర్వము నీవ యొనర్చి చేయుమా! 16

ఁడు

జయంతి రామయ్యపంతులుగారు. బి. ఏ. బి. ఎల్.

"డు, ము, వు, లు ప్రథమ" యని మనము బాలవ్యాకరణములోఁ జదివి యున్నాము. ఇందు డువర్ణకము మహదర్థకప్రథమావిభక్త్యేకవచనప్రత్యయము. అనుస్వారపూర్వకమును. అనుస్వారము పూర్ణ మనియు, ఖండ మనియుఁ దెలుఁగులో రెండువిధములు. నిండుసున్న పూర్ణానుస్వారరేఖ. అరసున్న యర్ధానుస్వారరేఖ. తాటియాకులపుస్తకములలోఁ గాని పూర్వశాసనములలోఁ గాని యర్ధానుస్వారరేఖ యెక్కడను గనఁబడదు. నిండుసున్నయే కనఁబడుచున్నది. దానిని సందర్భోచితముగా నొకచోటఁబూర్ణముగానునొకచోట ఖండముగాను నుచ్చరింపవలయును.

క. "ఆకరికాలనరేంద్ర ప్రాకటవంశమునం బుట్టె భాస్కరకులర
త్నాకరచంద్రుండు రిపునృప । భీకరుం డధికుండు చోడబిజ్జన బిరుదై"

ఈపద్యములో 'వంశమునం బుట్టె' 'చంద్రుండు' ననుచోటుల రెండవ యనుస్వారమును 'భీకరుం డధికుం' డనుచోట మొదటి యనుస్వారమును దేల్చి పలుకవలయును. అట్లు పల్కనిచో ఛందోభంగ మగును.

ఇంతకంటెను బ్రాచీనము లగుశాసనములలో బిందువునకు బదులుగా ననునాసికాక్షరములే కనఁబడుచున్నవి. అనఁగా ననుస్వారమునకుఁ బరమందున్న వ్యంజన మేవర్గములోనిదో యావర్గములోని యంత్యాక్షరము కనఁబడుచున్నది. కట్టిఞ్చె, తమ్ముణ్డు, అన్తయేనియు, అశ్వమేధమ్బుల ఫలమ్బు-ఇత్యాది రూపములు కానవచ్చెడిని. ఈరూపములను వీనిపౌర్వాపర్యమును బట్టి చూడఁగాఁ దెలుఁగులో ననుస్వార మని వాడఁబడుచున్నది వర్గాంత్యానునాసికాపరరూప మనియు, అది తొలుత ననునాసికాక్షరముగానే వ్రాయఁబడుచుండి కొంతకాల మైనపిదప సౌకర్యార్థము బిందురూపముగా వ్రాయఁబడియె ననియు నాబిందువు తొలుతఁ బూర్ణముగానే యుచ్చరింపఁబడి రానురాను లాఘవార్థము దీర్ఘముమీఁద నిత్యముగాను హ్రస్వముమీఁద వైకల్పికముగాను దేల్చి పలుకఁబడసాగె ననియు, దీనివలననే పూర్ణార్ధానుస్వారభేద మేర్పడె ననియుఁ దేలుచున్నది. వర్ణక్రమములో ననునాసిక మేస్థానమం దుండెడిదో దాని కాదేశముగా వచ్చినబిందువు కూడ నాస్థానమందే తొలుత

నుండెడిది. వాకు యనుచోట నువర్ణము నెత్తిమీఁద నుండెడిది కొంతకాలము వఱకుఁ గొంచె మెడము ప్రక్కకు జరిగి యుండి మఱికొంతకాలమునకు నిప్పు డున్నట్లు పూర్వాపరాక్షరములు రెంటికి నడుమఁ బ్రవేశించినది. వాణ్డు వాఁడు, వాడు, వాండు. ఇది యనుస్వారరూపావతారక్రమము. మఱియుఁ బూర్ణానుస్వారరేఖ తొలుత నాగరలిపియందువలెఁ గేవలబిందు (బొట్టు) రూపముగా నుండి పిదప నిప్పటి సున్నగా మాఱినది. ఆసున్న నడుమను నిలువుగీతగీసి రెండుసమానభాగములుగాఁ జీల్చఁగా నందలి మొదటిభాగ మర్ధానుస్వారరేఖ యైనది.

దీనినంతను బట్టి చూడఁగాఁ దెలుఁగులోని యనుస్వారము నిజముగా హల్లుగాని యచ్చు కాదని స్పష్టపడుచున్నది. బిందుయుతులు, అనుస్వారసంబంధియుతులు, అనునాసికాక్షరయుతులు ననువ్యంజనాక్షరయుతు, లీయర్థమును దృఢపఱుచుచున్నవి. ఇది యిట్లుండఁగా నిటీవలి లాక్షణికులు? అనుస్వారమును స్వరముగాఁ బరిగణించుట రూపమునం దిది సంస్కృతములోని యనుస్వారమును బోలియుండుటవలనఁ గలిగిన ప్రమాదముచేత నయి యుండవచ్చునని యూహింపవలసి యున్నది. ఇంతియకాక అర్ధానుస్వారమే ప్రథమరూప మని యనది హ్రస్వముమీఁద వైకల్పికముగాఁ బూర్ణమగు ననియుఁ జెప్పెడి లాక్షణికమతము కూడఁ బొరపాటని తేలుచున్నది. ఇది యనుస్వార విచారము.

ఇఁక నువర్ణకస్వరూప మెట్టిదో చూతము. పుస్తకములలో నేమి శాసనములలో నేమి యీయక్షర మిప్పటివలె నువర్ణకముగానే కనుపట్టుచున్నది. కాని, కొంతకాలము క్రిందట, కడపమండలములోఁ గనిపెట్టబడిన యతిప్రాచీనాంధ్రశాసనములు కొన్నింటిలో డకారమునకు బదులుగా శకటరేఫము వంటి మఱియొక యక్షరమును దానికిఁ బూర్వము తృతీయానునాసికమునకు, బదులుగాఁ జతుర్థానునాసికమును, అనఁగా న్ఱ అనురూపము గనుపట్టుచున్నవి. ఉదాహరణములు.

౧. దీని లచ్చువాన్ఱు పఞ్చమహాపాతకన(ంయుక్తు) న్ఱగుఁ (క)

౨. (దీ) ని రక్షిఞ్చు కట్టి (పి) వాన్ఱు అశ్వమేధమ్బున ఫల్లమ్బు కాఞ్చున్ (క)

(క) జాయొద్దనున్న యొకశిలాశాసనప్రతిబింబము, దీనికై గ్రామము పేరు తెలుగాని కడపమండలములో, ప్రొద్దుటూరుతాలూకాలోని, అరకటవేముల గ్రామములో నీశాసనము దొరికినట్లు జ్ఞప్తి కలదు.

3. దీనికి వక్రంబు వచ్చువాన్రు కఞ్చుమహాపాతకన (ం)యుక్తన్రగక (చ)
౪. దేవస్వంబులఞ్చంబు గొన్నవాన్రువారివాశ్రన్రద్చినపావంబుగొన్నవాన్రు(ట)
౫. నూఱయేణుబ్రొన్ర ఇడ్డసమయంబున (త)
౬. యన్రవయేయు అఁగొణ్ణవాన్రు నిచ్చినవాన్రు చెఱువాన్రు (తి)
౭. శత్యాదిత్యున్రు (సత్యాదిత్యుండు.)¹(స)

ఈశాసనములు చాళుక్యరాజులనాఁటి శాసనములకంటెను ప్రాచీనములయి యిప్పటి కించుమించు పదునాలుగువందలసంవత్సరములనాఁటివని చెప్పఁదగియున్నవి. ఇవి యచిరకాలములోనే ప్రకటింపఁబడును. దీనిస్వరూపము నిర్ణయించుట కితరభాషాసంప్రదాయము లేమైన నుపకరించునేమో యని విచారింపఁగా ద్రావిడభాషలోఁ గొంతయాధారము దొఱకినది. ఈభాషలో రెండురేఫలుగలవు. ఒకటి మనలఘురేఫమువంటిదే. అదికాక గురురేఫ మొకటి గలదు. ఇది యరవభాషకు విలక్షణ మైనదనియు, దీనికి సరియగు నక్షరము తెలుఁగులోఁ గాని కన్నడములోఁ గాని లేదనియుఁ దెలుగులోనిది సాధారణముగా డకారముగా మాఱుననియు కాల్డువేల్ (Caldwell) గారిసిద్ధాంతము.

"Neither the Telugu nor the Canarese possesses the Tamil ṛ',
"The same Consonant which is ṛ in Tamil, is generally ḍ in Telugu and always ḷ in Canarese."

అరవములో రెండు నకారములుఁ కూడఁ గలవు. అందొకటి యీగురురేఫముందే వచ్చును, గాని దానికి అన్నగరము (అకారనకారము) అని పేరు. ఈ నకారఱకారములు కూడినప్పుడు వాని సంయుక్తోచ్చారణములో డకారో

(చ) కడపమండలములోని అరకటవేములలో విష్ణ్వాలయములోనున్న యొక తాతిమీఁదిశాసనము (1906 సంవత్సరములో శాసనాధికారులు సంపాదించిన శాసనములలో 474 సంఖ్యగలది)

(ట) కడపమండలములోని పెద్దముడియము గ్రామమున శివాలయములో నొక శిలాస్తంభముమీఁద నున్న శాసనము (1905 వ సంవత్సరములో శాసనాధికారులు సంపాదించిన శాసనములలో 351 సంఖ్యగలది)

(త) ట సంజ్ఞశాసనముగల తాతి యడుగుభాగమునఁ జెక్కఁబడి యున్నది.

(స) కడపమండలమునందలి మాలెపాడు గ్రామము పడమటనూతిసమీపమందున్న యొకతాతిమీఁద నున్నది. Epigraphia Indica. పత్రిక ౧౧ సంచికలోఁ బ్రకటింపఁబడినది.

చ్చారణ మొకటి యంతర్భూతమై వచ్చును. ఒన్ఱు, పెన్ఱి యనునవి సరిగా నుచ్చరించునప్పుడు ఒన్డ్ఱు, పెన్డ్ఱి యగును. వాండు అను మన తెనుఁగు సర్వనామమునకు ద్రావిడరూపము అవన్ అని వర్ణవ్యత్యయమున మొదటి అకారము వకారమును దాఁటి యావలకు రాఁగా వాన్ అను రూప మేర్పడినది. దానికి నకారయుక్తగురు రేఫమును జేర్చినచో వాన్ఱు అను రూపము సిద్ధించును. ఈశబ్దము కొంత కాలమీరూపమునందుండి క్రమక్రమముగా నందలి రేఫోచ్చారణము లోపించుటయు డకారోచ్చారణము స్ఫుటమగుటయు, దాని కనురూపముగా దంత్యనకారము మూర్ధన్యణకారముగా మాఱుటయుఁ దటస్థింపఁగా వాణ్డు అనియు, తేల్చిపలుకుటచే వాఁడు అనియు రూపము లేర్పడినవి. ఇట్లే ఏనమండ్రు రూపముగూడ సాధించునది, వాన్ఱులోని చివరిహల్లు డకారమే యనుకొనరాదా యని కొంద ఱనవచ్చును. ప్రస్తుతశాసనములు కొన్నింటిలో విలక్షణమైన డకారరేఖ వేఱుగ నుండుటచేతను, రేఫకు ముం దున్న నకారము దంత్య మగుటచేతను నట్లనుట కవకాశము కనఁబడదు. ఈయక్షరము బండిఱాను గొంతవఱకుఁ బోలియున్నను రెంటికి నాకారమందు భేదము కొంత యగపడుచున్నది. ఎణుబొన్ఱు యనునప్పు డీవింతయక్షరమును శకటరేఫముఁ గలిసియున్నవి. కాని వాని యుచ్చారణములు వేఱు. కావున నీయక్షరములు రెంటను ఱ అని చెప్పఁదగియున్నది. ఈరెం డక్షరములయొక్కయు డకారముయొక్కయు శాసనస్థరూపము లీక్రిందఁ జూపఁబడుచున్నవి.

ఆంధ్రమందలి మహదర్థక ప్రథమావిభక్త్యేకవచనప్రత్యయ మగు బిందుపూర్వకడువర్ణకముయొక్క ప్రథమరూపము ద్రావిడభాషలోని అన్నగరపూర్వకగురురేఫ మనియు, ఆ నకారరేఫల యుచ్చారణములతో డకారోచ్చారణముకూడ సమ్మిళితమైయుండె ననియుఁ గ్రమముగా నీమూఁడుచ్చారణములలో రేఫోచ్చారణము లోపించి డకారోచ్చారణము స్ఫుటమగుటవలనఁ జతుర్థాంతస్థమైన నకారము తృతీయాంతస్థముగా మాఱిన దనియు, నీయంతస్థము లేఖనసౌకర్యార్థము బిందురూపము ధరించినది యనియు నీబిందువును దేల్చిపలుకుటచేత నర్ధానుస్వారోచ్చారణము కలిగిన దనియు, దీనివలన వాన్ఱు అనునది క్రమముగా వణ్డు, వాండు, వాఁడుగా మాఱిన దనియుఁ దెలుఁగులోని యనుస్వారము నిజముగా హల్లుగాని యచ్చుగా దనియు నీవ్యాసము ఫలితము.

సంస్కృతదూతకావ్యోత్పత్తి వికాసములు.

యీయుణ్ణి వేంకటవీరరాఘవాచార్యులుగారు.
(ఆన్ధ్రగీర్వాణసాహిత్యపరిషదధ్యక్షుఁడు ; విజయనగరము.)

విజ్ఞప్తి.

సంస్కృతసాహిత్య పరిషత్కార్యద్రష్టలును గావ్యతీర్థోపాధిధారులును, వంగగీర్వాణాంగ్లేయ సాహితీసంపన్నులును, మన్మిత్రసత్తములు నగు శ్రీ చిన్తాహరణచక్రవర్తి (M. A.) గారు "భారతీయేతిహాసత్రైమాసికపత్త్రిక" ("Indian Historical Quarterly" Vol. III. No. 2. June 1927 Calcutta) లో "Origin and Development of Dutakavya Literature in Sanskrit" అను శీర్షికతోడను, సంస్కృతసాహిత్యపరిషత్పత్త్రికలలో (Vol. VIII. No 10; Vol. X No. 4. August 1927) "దూతకావ్య"మను శీర్షికతోడను సర్వోత్కృష్టవ్యాసములం బ్రచురించియుండిరి. నా వ్యాస మా వ్యాసములకు (ముఖ్యముగా నాంగ్లవ్యాసమునకు) నాంధ్రీకరణము. వారియనుజ్ఞ ననుసరించియే నేనీవ్యాసమును వ్రాసియున్నాను. ఈవ్యాస మొక్క రసికునకైనను సారస్వత పిపాసను గొంతవఱకైనఁ దీర్పఁజాలినచో నీయనువాదకర్త ధన్యుఁడు.

'*' ఇట్టులు గుర్తింపఁబడిన వ్యాసభాగములు శ్రీచిన్తాహరణసూరి యాంగ్లవ్యాసమున లేవు. అవి యనువాదకారునిచే నిందుఁ జేర్పఁబడినవి.

*దూతకావ్యములు(సన్దేశకావ్యములు) సంస్కృతసారస్వతమునఁ బ్రధానస్థానము నలంకరించును. ఈసన్దేశకావ్యములు, పంచకములు, అష్టకములు, దశకములు, శతకములవలెనే గీర్వాణసారస్వతరత్నాకరమున నిట్టి రసోద్రేకపూరితకావ్యరత్నముల (Lyric) వైరళ్యముం జాలవఱకుఁ బూరించును. కాని యీ లఘుకావ్యము లన్నిటియందును "దూతకావ్యము" లే యత్యున్నతపదము నలంకరించును. ఏలన, నివి యత్యున్నతకవితాభావభాసురము లై, నాయి

---

*ఉత్తరహిందూస్థానమున మేఘసందేశమువంటి కావ్యయుగళ ప్రతులన్నియు "దూత" పదయుక్తము లగుటచే నీకావ్యములకు "దూతకావ్య" నామ మొసఁగఁబడినది దాక్షిణాత్యప్రతులలోఁ బ్రాయికముగ నీకావ్యములు సందేశశబ్దసంయుక్తములు. ఉదా. హంససందేశము, మేఘసందేశము. సందేశకావ్యము లనియే యిట్టికావ్యములు వ్యవహరింపఁబడుచుండెడివి ఉదా. "విద్వచ్ఛ్రీనైషబహుళరసబుధాస్యన్దిసన్దేశకావ్యమ్." సుభగసన్దేశము- కడపటి శ్లోకము.

కానాయకవిప్రలంభశృంగారవర్ణనాత్మకము లగుటచే నతిమాత్రమనోహరకవితాసౌరభసంపన్నము లై యలరారుచున్నవి. ఇందు విరహవేదనాదోదూయమానమానసులగు నాయికానాయకుల హృదయవేదన గుండె నీరైపోవునట్లు వర్ణింపఁబడెను. ఇట్టి కమనీయకవితాసుధనే కదా రసికాళి యాస్వాదించును! మఱియు నీదూతకావ్యములలో నాఁటిభారతవర్షమునందలి యాయాపట్టణము లభివర్ణింపఁబడియుండుటచే నీకావ్యములప్రాధాన్యము మఱింత యతిశయించుచున్నది. అందుచే నీకావ్యములయుత్పత్తిపరిణామచరిత్రము కించుక యరయుట యవసరము.

అనేకవిద్వాంసులు వారికిఁ దెలిసిన దూతకావ్యముల ప్రణాళికలను వ్రాసిరి. మహారాజరవివర్మ మలబారుదేశమున రచింపఁబడిన *యాఱుదూతకావ్యములం గూర్చి యుల్లేఖించెను. ఆఫ్రెట్ అంతర్వాణి (Prof. T. Aufrecht) వీనికంటె భిన్నములగు †పది దూతకావ్యములఁ జేర్చెను. పండితమనోమోహనచక్రవర్తి యీరెంటిని గలిపి ‡పదునాలు దూతకావ్యములఁ జేర్చెను. బహుకాలగవేషణాఫలముగ నాకు లభించిన యేఁబది దూతకావ్యములఁగూర్చి యిట ముచ్చటించెదను. మఱియు మన తీక్ష్ణపరిశోధనాతీతములై, యసూర్యంపశ్యము లగుకొన్ని దూతకావ్యము లుండియుండు నని మున్ముందు గోచరించెడిని.

— సముపలబ్ధ దూతకావ్య పరిగణనాభివర్ణనములు —

దూతకావ్యముల యుత్పత్తికి నిదాన మేదియో, యవి యే యేమార్గముల నభివృద్ధి నందినవో యరయుటకుఁ బూర్వ మీవాఙ్మయశాఖయొక్క యితిహాసమును సింహావలోకనన్యాయమున యథామతి నరయుట సమంజసము. ఇందుఁ బెక్కుకావ్యముల కాల మిదమిత్థ మని నిశ్చయింపఁబడమి నీకావ్యనామములఁ గాలక్రమానుసారముగఁ గూర్చుట దుశ్శకము; అందుచే నిట నీకావ్యనామము లకారాదిగాఁ గూర్పఁబడినవి. కావ్యములోని వృత్తవిషయము వ్రాయఁబడనియెడల నాకావ్యము "మన్దాక్రాన్తా" వృత్తమయ మనియే యెఱుంగునది. నామమాత్రావశిష్టము లగు కొన్నికావ్యములయెడ నిది వర్తింపదు,

* Journal of the Royal Asiatic Society. 1884—401 పుట.

† Z. D. M. G. Vol. 54. p 616.

‡ Journal of the Asiatic Society of Bengal. 1905. p 42.

I. ఇన్దుదూతము*:—వినయవిజయగణికృతము.

తద్విరచితేతరగ్రంథములు:—కల్పసుబోధిక, హైమలఘుప్రక్రియ † (1710 V. S.) లోకప్రకాశము [*బృహత్కథామంజరి, కవికంఠాభరణము, పద్యకాదంబరి మొదలగు ననేక కావ్యములకు నిర్మాతయగు క్షేమేన్ద్రకవీన్ద్రుని కంటె భిన్నుఁడు, కాశ్మీరదేశోత్పన్నుఁడు మహారాజహర్ష సమకాలీనుఁడు నగు క్షేమేన్ద్రకవిచన్ద్రకృతమగు "లోకప్రకాశము" మఱియొకటి కలదని యెఱుంగునది. చూ. నిర్ణయసాగరయన్త్రాలయముద్రితమగు "కథాసరిత్సాగర" పీఠిక. 3 వ పుట*] ఇన్దుదూతమునందు 181 శ్లోకములుగలవు. జైనుఁడును జోధాపుర (Jodhpur) నివాసియు నగు నీకవి, సూరతునగరమున నున్న తన మతాచార్యునకుఁ దా నతిమాత్రభక్తిశ్రద్ధలతోఁ జేయుచుండు మతప్రచారవృత్తాంతమును జంద్రుని సందేశహరునిగాఁ జేసి యభివర్ణించుట యిందలి యితివృత్తము. జోధాపురమునకు సూరతునగరమునకు నడుమనుండు జైనదేవాలయములు, జైనపుణ్యస్థలములు నిం దత్యంతమనోహరముగ వర్ణింపఁబడియున్నవి.

II. ఉద్ధవదూతము‡:—మాధవశర్మనిర్మితము.

ఇందు 141 శ్లోకములు గలవు. శ్రీకృష్ణుఁ డుద్ధవుని గోపికలయొద్దకు దూతగాఁ బంపుట, ఉద్ధవుఁడు తన్ను గోపికలకుఁ దెలిపికొనుట, వారు తమ దుర్భరవిరహావేదనము నాతనితోఁ జెప్పికొనుట, అతఁడు శ్రీకృష్ణసందేశముం జెప్పి వారి ననునయించుట యిం దభివర్ణితములు. ఈయితివృత్తమే భాగవతమునఁ (10 స్కం. 47 అ) గూడఁ జూడనగు.

* మాధవశర్మ క్రీ. శ. 17 వ శతాబ్దాంతమున విలసిల్లి యుండెను. 'ఉద్ధవదూత' లిఖితప్రతులలోఁ బ్రాచీనతమము తలితనగరము (Talita) న నున్నది. ఇది 1742 వ శకవత్సరమున లిఖితము. ఈకావ్యము కాళిదాసమేఘ

* కావ్యమాల. 14 వ గుచ్ఛము. 40—60 పుటలు. (బొంబాయి) † Dr. Belvelkar) 'Systems of Sanskrit Grammer,' p. 79.

‡ i Dr. John Haeberlin's काव्यसंग्रह (A 'Sanskrit Anthology being a collection of the best smaller poems in the Sanskrit language) pp. 348 ff. W. Thacker & Co., Calcutta. 1847; (ii) "కావ్యకలాపము" హరిదాస హీరాచన్ద్రప్రకటితము. (బొంబాయి, 1864), pp. 59 ff; (iii) "కావ్యసంగ్రహము" [illegible] ప్రకటితము (కలకత్తా, 1874) pp. 145 ff., (iv) "కావ్యసంగ్రహము" (ప్రథమ సంపుటము; జీవానన్ద విద్యాసాగరభట్టాచార్య ప్రకటితము (కలకత్తా; 1888) పుటలు 581—595.

దూతకునీచానుకరణము.("It is a slavish imitation of the Meghaduta")

—Vide Sriman M. Krishnamacharya's (M. A., B. L.,) "The Classical Period of Sanskrit Literature." p. 127.

III. ఉద్ధవసందేశము*:—శ్రీరూపగోస్వామికి నారోపితము.

ఇది 138 శ్లోకపరిమితము. ఇందుఁగూడ మధురానగరమునుండి శ్రీకృష్ణుఁడు, గోకులవాసినులగు గోపికలయొద్ద కుద్ధవుని దూతగాఁ బంపుట వర్ణింపఁబడియున్నది. ఈకవి క్రీ. శ. 16 వ శతాబ్దిలో జీవించియుండెను. వంగదేశీయుఁడును, వైష్ణవమతసంస్థాపకుఁడు నగు శ్రీ చైతన్యస్వామియొక్క ప్రియశిష్యులలో నీతఁ డొకఁడు. వైష్ణవమతము నవలంబించుటకుఁ బూర్వ మీతఁడు గౌడదేశాధీశుని (Allauddin Hussain Shah) సంస్థానమున రాజకీయోద్యోగిగా నుండెను. నూతనమతస్వీకరణానంతర మీతఁడు తన యాచార్యుని మతము నత్యంతాభినివేశముతో నదలకు బోధించుచుఁ దన్మతప్రతిపాదకము లగు ననేకగ్రంథరాజముల నిర్మించెను. ఈతని గ్రంథము లన్నియుఁ బరస్పరవిలక్షణము లగు కావ్య, నాటక, అలంకార, నాట్యశాస్త్ర, శబ్దశాస్త్ర వేదాంతశాస్త్రరూపము లయ్యు, నేకసూత్రగ్రథిత వివిధసుమములం బోలి, యాతని నూతనమతతత్త్వములం బ్రబోధించును. ఈవిషయమున నీ కవితల్లజుఁడు, సర్వతంత్రస్వతంత్రులును, కవితార్కికసింహులును, వేదాంతదేశికులు నగు వేంకటేశ(వేంకటనాథ)విద్వచ్ఛిఖామణిం దలఁపించుచున్నాఁడు. అప్రతిమ ప్రతిభాభాసురులును, సర్వంకషప్రజ్ఞాధురంధరులు, నగు నీవేదాంతదేశికమహాశయులు తమయావద్గ్రంథముల విశిష్టాద్వైతవేదాంతశాఖ యగు "వడగల" సాంప్రదాయప్రతిపాదకములుగా విరచించి తన్మతము నుద్ధరించెను. ఇట్టులే శ్రీరూపగోస్వామి గ్రంథము లన్నియు వైష్ణవమతప్రబోధకములు.

* "Rupa is a true poet and his verse is always of an unstrained construction. Long compounds do not mar the effect of easy intelligibility. Not unfrequently his poetic-fancies are good and fresh, and his lines have an air of simplicity around them."* ("A History of the Classical Sanskrit Literature" by Mr. M. Krishnamacharya, M. A., B L., pp. 105—1906)

* (i) Haeberlin's "Sanskrit Anthology," 323—47; (ii) 'కావ్యసంగ్రహము' జీవానందవిద్యాసాగర ప్రకటితము (కలకత్తా), III సం 315—75 పుటలు; (iii) 'కావ్యసంగ్రహము' భువనచంద్రబసాక్ ప్రకటితము (కలకత్తా, 1874), 120 పుట.

శ్రీరూపగోస్వామికృత గ్రంథరాజిలో నీక్రిందివి ముఖ్యములు:—(i) ఉజ్జ్వలనీలమణి, (ii) ఛందోష్టాదశకము, (iii) దానకేళికౌముది. (iv) నాటకచన్ద్రిక, (v) పద్యావళి, (vi) భక్తిరసామృతసిన్ధువు. (vii) లలితమాధవము, (viii) హంసదూత, (ix) ఉద్ధవదూత, (x) విదగ్ధమాధవము*, (xi) ముకున్దముక్తావళి. (చూ. xiii) హంసదూత)

iv. కీరదూతము:†—రామగోపాలకృతము. ఇందు 104 శ్లోకములు గలవు. ఈనడుమ నాచార్య (Doctor of Literature) బిరుదము నందిన శ్రీమహామహోపాధ్యాయ హరప్రసాదశాస్త్రిపాదులవారి యభిప్రాయ ప్రకారము, పైకవి నవద్వీపాధినాథుఁడును, (Nuddea in Bengal) "వివాదార్ణవసేతువు‡"ను విర్మించినవారిలో నొకఁడు నగు కృష్ణచంద్రుని యాస్థానములోని రామగోపాలకవి యని తెలియుచున్నది. బృందావనమునుండి గోపికలు మథురానగరమునను న్న శ్రీకృష్ణునకుఁ గీరము (చిలుక)ను దూతగాఁ బంపుట యిందభివర్ణింపఁబడెను.

v. కోకిలసన్దేశము§:—ఉద్దండకవికుంజరకృతము. ఈతఁడుత్తరార్కాటుమండలవాసి, రంగనాథరంగదేవీసూనుఁడు; గోకులనాథపౌత్త్రుఁడు; క్రీ. శ. 15 వ శతాబ్దారంభమున జీవించియుండెను. (Indian Historical Quarterly Vol I II part i, Page 223.) వాసుదేవకవి యనునతఁడు "భృంగసన్దేశము"ను రచించి (చూ. xxiii) యుద్దండకవిదండకుఁ బంప నీతఁడు దానికిఁ బ్రత్యుత్తరముగ "కోకిలసన్దేశము"ను రచించె నని తెలియుచున్నది. ఈ కావ్యమునఁ గాంచీపురవాసుఁ డగునొక కాముకుఁడు (Lover) కేరళదేశమున నున్న తనప్రియురాలియొద్దకుఁ గోకిలచేఁ బ్రేమసన్దేశ మంపుట వర్ణితము.

* ఈయుద్దండకవియే "మల్లికామారుత" ప్రకరణప్రణేతయగు నుద్దండకవియని తోఁచెడిని. ఇందుకుఁ గొన్ని ప్రమాణములఁ బ్రదర్శించెద:—

---

* శ్రీమద్భాగవతదశమస్కంధమునకు రూపగోస్వామి సోదరుఁడు సనాతనగోస్వామి (జీవగోస్వామి?) "వైష్ణవతోషిణి" యను వ్యాఖ్యానము రచించెను. వ్యాఖ్యానాంతిమశ్లోకముల లో నిజవంశానువర్ణనావసరమున వాతఁడు రూపగోస్వామికృతకృత్యల ప్రణాళిక నొసంగెను. (Rajendralal Mitra, op. cit. Vol. VI No. 2125.)

† ఈగ్రంథముయొక్క వ్రాఁతప్రతి కలకత్తా సాహిత్యపరిషత్తులో నున్నది.

‡ "Notices of Sanskrit Manuscripts" Mahamahopadhyaya Haraprasadasastri Vol. I Preface. P. XXXIX.

§ "A Descriptive catalogue of Skt. Mss. in the Gov. Oriental Library"—Madras; Vol. XX No. 11835 (page 7914.)

ఆచార్య బెరిడేల్ కీత్ మహాశయుఁడు తన "సంస్కృతనాటకచరిత్ర (పుట 257) లో నిట్లు వ్రాసియున్నాఁడు:—

"The Mallikamaruta (Ed. Calcutta 1878) of Uddandin or Uddandanatha, who has had the quite undeserved houour of being taken for Dandin, but who was really no more than the court-poet of the Zamindar of 'Kukkutakroda' or Calicut, in the middle of the 17th century. The plot follows that of Bhavabhuti's "Malatimadhava" almost slavishly.

Dr. A. B. Keith's, Sanskrit Drama. P. 257.

మద్రపుర ప్రాచ్యలిఖితగ్రంథాలయపట్టికలో నిట్లున్నది.

"The author is Uddandakavi, son of Bhatta Ranganatha and grandson of Gokulanatha and a native of Ladapura, a village on the banks of the Palar in the North Arcot Dt. This poem (Kokilasandesa) is said to have been written in response to a similar poem named भृङ्गसन्देश written and sent to the author by Vasudevanambudri, a poet in the court of Ravivarma and Godavarma who ruled at Calicut."

D. C. S. Mss. (Vol. XX No. 11835; P. 7914.)

ఉద్దండకవియొక్క జన్మాదికములకు గ్రంథాలయపట్టికలోఁ 'కోకిలసన్దేశము' నుండి యేమియుఁ బ్రమాణములు చూపఁబడియుండలేదు. ప్రమాణములుచూపఁబడక యిట్టులేల లిఖింపఁబడెనో ? "మల్లికామారుతము" నుండి ప్రకృతోపయోగములగు వను కృతులం జూపెద:—

"తత్రచాముష్యాయణస్య ఆపస్తంబశాఖాధ్యాయినో వాధూలకులతరుపల్లవస్య కవితావల్లభస్య కాంచమోఽభ్రితకీర్తే రుపాధ్యాయ గోకులనాథ పౌత్త్రస్య కృష్ణసూనోః పుత్త్రో రంగనాథస్య ఉద్దండకవిరిత్యుదారమభిజన్మ"

ప్రథమాంకాంతిమశ్లోకము:—

"శ్లో. ఉద్దండం రంగనాథ స్సుతమలభత యం రంగదేవీ తథాంబా
త్రైవిద్యేశోమహార్కి ర్నిరవధిమహిమా యద్గిరే జాగరూకః
తస్య శ్రీవిక్రమాజ్ఞాబహుమతిరచితే మల్లికామారుతేస్మిన్
అద్యః ప్రాగాత్ దశానాం ప్రకరణతిలకే ఽమ్మలజోఽయమఙ్కః!"

ఈకవియాపస్తంబశాఖాధ్యాయి; వాధూలకులతరుపల్లవుఁడు; ఇతని జన్మస్థలము కాంచీపురనికటస్థము గు లాటపురము. దక్షిణహిందూదేశమునందలి యనేకవిద్యాపీఠములలోఁ దనకవితాగానముం జిమ్ముచు నీకవికోకిలము

పిమ్మట మలబారుదేశమునందలి 'శాక్తమానవిక్రమ' పండితపారిజాతము నాశ్రయించెను. ఈకవి తన "మల్లికామారుతము" లోఁ గుక్కుటక్రోడము (ప్రకృతము, కాలికట్టునగరము)ను, స్థాలీశ్వరమును సూచించి యుండుట యీతఁడు 'జమోరిన్' (Zamorin) రాజధానిలో నుండియుండె ననుటకత్యుజ్జ్వలనిదర్శనమగుచున్నది. (చూ. కృష్ణమాచార్యకృత "సంస్కృతసారస్వతేతిహాసము" పుట. 107) పైగ్రంథమునుండి కొన్నివాక్యముల నుటంకించెద:—

"Tradition says he (Uddandı) was a contemporary of Narayana Bhattasri, the renouned author of the lyric 'Dasavata--rastava' For the present the 16th cy. A. D. must be accepted as the proboble date of Uddanda's literary activity. His 'Mallika-maruta' is a 'prakarana' in ten acts and *the only work extant* of our poet. The drama follows in strict detail the plot of the Malati-madhava. But the wide learning of Uddanda tended to improve upon Bhavabhuti's construction in various details of development. * * * Uddanda's touches are not always original" (Mr. M. Krishnamacharya's "A History of the Classical Period of Sanskrit Literature." p. 107)

కోకిలసన్దేశమల్లికామారుతనిర్మాతల యైక్యముం గూర్చి విద్వాంసులు విమర్శింపఁ బ్రార్థితులు.

కోకిలసన్దేశమునుండి గ్రంథాయుకట్టికలో నుదాహరింపఁబడిన శ్లోకములం జూపెద:—

కావ్యప్రారంభము:—

శ్లో. సాధేతుఙ్గే సహదయితయా కోఽపిసంక్రీడమానః
ప్రావస్వాపం పరమపురుషః శేషభోగే శ్రియేవ
చిత్రా దైవీగతి రియమసౌ శైలజామణ్డితాయాం
కాఞ్చ్యాం కమ్పాతటభువి తయానన్వితో బుధ్యతేస్మ.

* * *

శ్లో. తత్రద్విత్రాన్ ప్రియసహచరీవిప్రయోగాతిదీర్ఘాన్
కామార్తోఽయం శివశివసముల్లఙ్ఘ్యమాసాన్ కథంచిత్
చైత్రారంభే సముదితమధుశ్రీకటాక్షాభిరామం
చూతాఙ్కూరాస్వాదనరసికం కోకిలం సన్దదర్శ.

* * *

శ్లో. గన్తవ్య స్తే త్రిదివవిజయీ మఙ్గలాగ్రేణదేశః
ప్రాప్తః ఖ్యాతిం విహితతపసః ప్రాగ్జయు న్యస్యనామ్నా
పారేమూర్ణ్యాః పరిసరసమాసీన గోవిన్దపత్త్రో
లక్ష్మీపీతావివలితసుధాశీతలః కేర లేషు.

* * *

“శ్లో. ముక్తాజాలైర్ధవలపులినం వీచిమాలావికీర్ణైః
కూలాభ్యాసంకసుమితకు (త) రుస్నిగ్ధమాలంబమానః
దేశాద్దేశం వ్రజసి కుతుకా త్తానముగ్ధాఙ్గనానాం
వామాక్షీణాం నయనపులకైః సాదరం పీయమానః
శ్లో. కుర్యాత్ ప్రీతిం తవనయనయోః కుక్కుటక్రోడనామ
ప్రాసాదాగ్రోల్లిఖితగగనం పత్తనం తత్ప్రతీతం
యద్దోర్వీర్య ప్రథిమకరదీభూతరాజన్యవీరాః
శూరాగ్రణ్యశ్శిఖరిజలధిస్వామినం (నః) పాలయన్తి.

కావ్యోపసంహారకశ్లోకములు:—

శ్లో. ఏతత్కృత్యం ప్రియసఖ మమభ్రాతురార్తస్య కృత్వా
నాసీరఃస్యా జగతికరుణాశాలినాం సంవిభాగే
శంసన్తిత్వాం సముపరభృతం శైశవే యద్భృతోఽన్యైః
పత్త్రివ్రాతాభరణభరణే నాద్యసత్యం పరేషామ్.
శ్లో. ఏవం తస్యా విరహవిధురం జీవితం స్థాపయిత్వా
గచ్ఛ స్వేచ్ఛావిహరణ యథాప్రార్థితం దిగ్విభాగమ్
వన్యశ్రీఃస్యాన్నథనన్నృపతేః కోకిలా తేఽనుకూలా
భూయాన్నైవంసకృదపి తయావిప్రయోగ ప్రసఙ్గః.”

D. C. S. Mss. Vol. XX No. 11835; Page 7915—6.

vi. కోకిలసందేశము*:—నృసింహకవినిర్మితము.

vii. కోకిలసన్దేశము†:—తాతయతనూభవుఁడగు వేంకటాచార్య రచితము.

viii. చకోరసన్దేశము‡

* “A Preliminary List of Skt. & Prakrt MSS. in the Adyar Library”—Madras. P. 128.

† Burnell—“A Classified Index to the Skt. MSS. in the Palace Library” Tanjore, 157.

‡ Burnell—Op. Cit. P. 158.

శ్రీరస్తు.

శుకసప్తతి—కృత్యాది.

— పాలవేకరి కదిరీపతి నాయకుఁడు. —

ఉ. శ్రీకమలాక్షి యై మెలఁగుసీత తటిద్రుచి నొంద లక్ష్మణ
శ్రీకరబాహుదండమునఁ జేర్చుధనుర్లత యింద్రచాపశో
భాకృతిఁ దాల్ప మేరుశిఖరాశ్రయనీరదలీల సింహపీ
ఠీకమనీయుఁ డౌ జయపటిష్ఠుని శ్రీరఘురాము నెన్నెదన్ ౧

మ. వరవామాంకమృగేంద్రపీఠి నెలమి న్వర్తించి ప్రాంచత్కృపా
కరవీక్షాంకురచంద్రిక న్సకలలోకశ్రేణి నీడేర్చుచున్
వరసౌభాగ్యధురీణ యౌ జనకరాడ్వంశాబ్ధిజాత న్సువ
ర్ణరుచిస్ఫూర్తిసమేత సీతఁ ద్రిజగన్మాతం బ్రశంసించెదన్. ౨

మ. మును శేషత్వముఁ బారతంత్ర్యమహిమంబుం దాల్చి లక్ష్మీప్రియుం
గని సేవించి యతండు రాముఁ డయి జోకన్ ధాత్రి నుండంగ నిం
పున శేషత్వముఁ బారతంత్ర్యమహిమంబుం దాల్చి సేవించి మిం
చిన శ్రీలక్ష్మణదేవు నాత్మఁ దలఁతున్ శ్రీవాక్ప్రభావాప్తికిన్. ౩

మ. సిరు లొప్పంగ రఘూద్వహుండు సుజనక్షేమంకరోద్వృత్తిమై
నరుదార న్మణిభద్రపీఠమునఁ గొల్వై యున్నచో ఛత్రచా
మరముల్ ప్రేమ వహించి చిత్త మలరింపం జాలి భక్తాలి బం
ధురపాపౌఘభయఘ్ను లౌ భరతశత్రుఘ్ను ల్ననుం బ్రోవుతన్. ౪

సీ. పరిపక్వసహకారఫలమా సముద్దండమహనీయమార్తాండమండలంబు
తూలికాఘటితకందుకమా నభశ్చుంబి దృఢతరద్రోణధాత్రీధరంబు
బిసకాండవిసరమా యసమత్రిలోకవిద్రావణాసురమహారాజబలము
క్రీడానివాసమా కృతశాంబరీభయంకరనక్రవరగర్భగహ్వరంబు
బళిర యీలీల యని సురల్ ప్రస్తుతింప
నలరి శ్రీరామచంద్రపాదారవింద
వందనానందరససుధాస్పందహృదయుఁ
డగుసుధీమంతు హనుమంతు నభినుతింతు.

క. వాణిన్ వీణాపుస్తక, పాణిన్ శుకవాణి విపులభాసురపులిన
శ్రోణి స్ఫలభిన్నణిజి, ద్వేణిం గమలభవురాణి వినుతింతు మదిన్. ౬

ఉ. ముద్దులుగుల్కు శైలసుతముందట శైశవలీల నాడుచో
నొద్దికనున్న తండ్రి తలయందు జటామకుటాభ్రరేఖపై
నిద్దపుఁజబ్బమోహమున నెమ్మిఁ గరాగ్రము సాఁచు వేలుపుం
బెద్ద గణేశుఁ గొల్తు మదభీప్సితకావ్యకళాసిరాఢికిన్. ౭

మ. కవితాకన్యకల న్సువర్ణపదలంకార ప్రయుక్తిన్ యథా
ర్థావరప్రాప్తి సమర్చి కీర్తినిధులై యాచంద్రతారార్కమై
భువి వర్ధిల్లఁగఁ జేయుపుణ్యుల మదిం బూజింతు వల్మీకసం
భవులన్ వ్యాసులఁ గాళిదాసముఖుల న్సత్కావ్యసంసిద్ధికిన్. ౮

గీ. శ్రుతి దురాచారమతి నేకదృష్టివలన, బహుపదార్థపరిజ్ఞానపటిమ లేక
కర్ణకటువుగ వదరెడు కాకవులను, గాకవులటంచు నెంచి తృణీకరించి. ౯

వ. ఇవ్విధంబున నిష్టదేవతానమస్కృతియును సకలసుకవిజనపురస్కృతియును
గావించి సముచిత సకలరసానుబంధబంధురం బగునొక్క మహాప్రబంధంబు
నకళంకరాకానిశాకర కరనికరానర్గళగళిత సుధారసధారా మాధురీధురీణ
వాగ్ధోరణీనిబంధనంబుగఁ జెప్పంబూని యున్నసమయంబున నొక్కనాఁటి
శుభావహాగరీయం బైనవిభావరీతుర్యయామంబున. ౧౦

సీ. మరకతంబులకొప్పు మైనుప్పతిలనొప్పుఁ గోమువాఁ డెలనవ్వుమోమువాఁడు
వనజాతములబింక మెనయుకన్గవపొంక మమరువాఁ డొకవింతకొమరువాఁడు
చికిలిక్రొంబగడంపు జిగిగుంపురవణంపు మోవివాఁ డెనలేనిఠీవివాఁడు
మిసిమిబంగరుచేల పసమించుకటిలీలఁ జెలఁగువాఁడు శుభాప్తి మెలఁగువాఁడు
దివ్యకోదండశరకాండధృతకరాబ్జ, యుగమువాఁ డెన్నరానిసోయగమువాఁడు
జానకీలక్ష్మణులతోడ స్వామి రాముఁ, డెలమిఁ గలలోన నాచెంత నిలిచెనంత.

క. కని విస్మయసమ్మోదము, లెనయ న్భయభక్తియుక్తిహృదయుఁడనగుచున్
వినయస్థితి నల్ల జగ, జ్జనకున కే నతు లొనర్చి సంప్రీతుఁడనై. ౧౧

* * * * *

క. ఈవిధమున మాయనుమతిఁ, గావించితి వేని సకలకవిబుధజనసం
జీవన మై నీవంశము, పావన మై వెలయు మత్కృపామహిమాప్తిన్.

వ. అని యద్దేవుం డానతిచ్చిన మహాప్రసాదం బని యంగీకరించి యత్యంత
భయభక్తి కరకమలనమ్రశిరస్కుండ నై సాష్టాంగనమస్కృతులు గావించి
యానంద బాష్పంబులు చిలుక పులకాంకితగాత్రుండ నై మేలుకాంచి యమం
దకందళితానందనిష్యంద హృదయారవిందుండనై ప్రభాకరప్రభావిభాసు
రం బగుప్రభాతంబున సౌశీల్యాదిమాంగల్య హేతుకాల్యకరణీయంబులు
నిర్వర్తించి నిరంతర సితాంతతంతన్యమాన కాంతికాంత దంతురిత ద్వార
బంధనందానిలగంధసింధురకరాసీత శాతకుంభకుంభ సంభృతాంభోవిజృంభ
మాణ ధారాభిషిక్తాంకోదవాసినీ సంవాసితంబును నిశాత్యంతాయమాన
వనవానమాగత రోలంబకదంబ విలంబమాన ; ప్రసూనమాలికా లలిత
నానాసూన వర్ణనీయవర్ణవిచిత్ర చిత్రాంబరవితాన విద్యోతమానంబును
బృందావనాళిందకళిందనందనీ నందనోద్యానవల్లవసుందరీసందో హానంద
విహరమాణముకుందక్రీడావిలాస చిత్రితభిత్తిప్రభాభాసితంబును వినూ
త్నరత్నకంబళాస్తరణోపరిభాగవిన్యస్తప్రశస్తనిస్తులగాంగేయ విస్తీర్ణోదీర్ణ
సూర్యపుటోపధాన శయ్యారమణీయంబును నటనటీ గాయనగాయనీ
నాట్యసంగీత సందర్శనాకర్ణనోత్కంఠాయాత పురందరపురసుందరీ సందో
హవిభ్రాంతికృత్సాలభంజికాపుంజ రంజితవలభీప్రదేశ ప్రభూషితంబును
వేదవేదాంగాద్యనేక శాస్త్రరహస్య విజ్ఞానధురీణ విపశ్చిన్మౌహూర్తిక
సుకవి గాయక మంత్రిపురోహిత విలసితంబును భరతమతంగదత్తిలకోహ
లాంజనేయశార్ఙ్గదేవమతాది వివిధభరతశాస్త్రవిశారద కుశీలవలలితం
బును గమలరాగోపల ఫలకాయమాన చూతనూతనపల్లవోల్లసిత తోర
ణాలంకృతంబును హిమవాలుకాచూర్ణ రంగవల్లీ విరాజమాన ప్రాంగణ
దేశదేదీప్యమానంబును సముదితానవరతాగురుధూపవాసనా వాసితం
బును నై విరాజిల్లు నాస్థానభవనరాజంబు వందిమాగధబృందంబు లందం
ద కైవారంబు సేయుం బ్రవేశించి బంధుహితామాత్య సామంతజనంబు
లభ్యర్ణప్రదేశంబున వసియింపఁ బేరోలగంబున నుండి సముద్భట వీరభట
రాహుత్త సంఘంబుల కొలువు గైకొని భూసురాశీర్వాద భాసురమంత్రాక్ష
తంబు లుత్తమాంగంబునఁ ధరియించి విద్వజ్జనంబులకు నమస్కరించి స్వ
ప్నప్రకారంబు విన్నవించిన వినవవధరించి వార లిట్లనిరి. నీలనీరదశ్యా
మాకృతియగు రఘుపతి ధనుర్బాణపాణియై ప్రోలనిల్చుట్లు జేసి దిగ్విజ

యంబు సకలజగన్మాత యగు సీతసందర్శనంబువలన నిరంతరసంపత్పరంపరావాప్తియగు నిజాగ్రజన్మ సేవాశుభలక్ష్మణుం డగు లక్ష్మణవిలోకనంబు కతన గురుభక్తి యుక్తియును గలుగు సీస్వప్నంబు వివిధశోభన ప్రయత్నంబులు దెలుపుచున్నయది. సీయట్టికృతార్థన కీర్తిమహత్త్వంబు లబ్బుట యాశ్చర్యంబె మహావంశసంభవుండవు ధైర్యస్థైర్యశౌర్యౌదార్యగాంభీర్యలతాలవాలంబగు భవద్వంశావతారం బభివర్ణించెద మాకర్ణింపుము.

గీ. సారమై శౌరికేళికాసారమైన, పాలమున్నీటివలన సంభవమునొందెఁ
గువలయామోదకారియై కుటిలచక్ర, హారియైనత్త్రశాధారియైనరాజు.

క. ఆయమృతాంశుఁడు త్రిజగన్నేయుండగు రోహిణేయుఁ గిల్పిమహారణో
పాయున్ సంశ్రితనికరవిధేయు న్బుధనామధేయు ధీయుతుఁ గాంచెన్.

క. అతనికిఁ గల్గె బురూరవుఁ, డతఁడాయువుఁ గాంచె నహుషుఁ డాపుణ్యునకున్
సుతుఁ డతఁడు కనియెఁ దనయుం, దతవిభవోన్నతి యయాతిఁ దద్వంశమునన్

మ. భువనాధారవిహారియైనహరి యాపుణ్యాత్మనాతుంబుచే
భువి భాసిల్లు కులంబునన్ హరిహరాంభోజాసను ల్మెచ్చ సం
భవుఁడై ధాత్రి నరాతిజాతిభయకంపం బెల్ల వారించి సం
స్తవనీయుండన నొప్పె వాఁడు యదుక్ష్మాభర్త పౌల్బున్ మహిన్

ఉ. ఆరసికావతంసకుల మాత్మసముద్భవహేతుభూతమై
ధీరతఁ జాలవెల్లి జగతిం దగెఁ దన్మహిమం బపారగం
భీరఘునాఘసంభరణభీమబలప్రతిభాప్తిఁ గాంతు సం
చారయఁ జాలవేకరికులాఖ్య వహించె సదాదితోన్నతిన్. ౯

ఉ. ఆమహితాన్వవాయ వసుధాధిపులవ్యయగోత్రపాత్రు లు
ద్దామభుజాపరాక్రమ విదారితఘోరమదారి వీరులై
భూమి భరించి రానృపుల భూతి మహోన్నతిసేలె భోగసు
త్రాముఁడు తాడిగోళ్ళ పురధాముఁడు శ్రీపెదకూబళుండిలన్ ౧౦

సీ. తనమాట శకయుగంధర లాటనృపవరు ల్వినమొక్తిఁ గనుగారవించి మెలఁగఁ
దనకీర్తి దశదిగంతరపూర్తి నేవేళ నిండారు పండువెన్నెలలు గాయఁ
దనధాటి రిపుమహీధవకోటి కద్రిగంహారకుటీరములఁ గాఁపురము మర్పఁ
దనదాన మర్థిలోకనిదాన మనఁ గర్ణఖచరామరాగవైభవులఁ బొనఁగఁ

దనమహోగ్రప్రతాప ముద్దండచండ, భానుమండలి నారయసౌభాగ్యవిభవ
రాజ్యలక్ష్మీసహాయుఁడై ప్రబలెరూప, భావజనిభుండు పెద్దయాబళీవిభుండు

సీ. రాయదత్తాశ్వవారణరత్నవరత్నహారాంబరంబు లేయధిపుఁడందె
నళిరామరాజేంద్ర బలవద్రిపులఁద్రుంచు కలని కేఁధీసుండు కర్తయమ్యో
(?)ˣదెరాకమున తెర్క మొదలుగల్గు బహురాజ్యమైశౌర్యమహితుఁడే లె
గురుదేవతాపాదసరసీరుహార్చనాపరత నేనిపుణుండు ప్రార్థిగాంచె
నతఁడు వెలయు సమగ్ర మహాహవోగ్ర, సప్తకసహస్రచాపభృత్సైన్యజితమ
దాహితెంగాగనుద్రుండు(?)తాడికోళ్ళ, జలధిచంద్రుండు పెద్దయాబళీవిభుండు.

చ. పరచక్రేశుల నెంచిచూడ హనుమన్నాగారి బిహాన్నధ్యులై
పరబాణాసనచాతురిం గనిరి తత్త్యాగల్భ్య మెంతెందుఁ దా
పరచక్రేశత రాయదత్త హనుమన్నాగారి బిహాన్నధ్యుఁడై
పరబాణాసనచాతురిం దనరె నోబక్షోణిపాలుం డిలన్. ౨౩

సీ. క్రోడుగ ల్లోదలైన గురుతరగ్రామము ల్గహిమఁ జెన్నగు భోగమండపములు
సరస గుబాళించు పరధూపవాసన ల్వివిధరాజాన్ననివేదనములు
కట్టాణిముత్యాలగట్టిచౌకట్లజో డమరైన నవరత్నహారలతలు
కమదీప్తి మెఱయు నఖండదీపజ్యోతు లనుపమ సుప్రసూనార్చనములు
మొదలుగాఁ గల్గుకైంకర్యములనమర్చె, శ్రీకరుండైనఖాద్రినృసింహమూర్తి
కెనయఁ బ్రహ్లాదుఁడీతఁడో యనఁగభక్తి, గలిగి పెదయాబళేంద్రుడు వెలయజగతి

క. ఆపెద్దయోబనృపతికిఁ, గోపకసద్భావ్యవదంశుకుముదీభవదా
ఘోపాలసముదవసరి, క్ష్మాపాలకుఁడైన నారశౌరి జనించెన్. ౨౪

సీ.   నలుపఁ డనుచు
జీవనంబొసఁగి రక్షింపఁ జాలుఘనుండు చంచలాత్మకతగర్జించుననుచుఁ
దాభోగియై యనంతాభిధానుఁడు జగత్ప్రాణాపహారియై
                                న్యాజనవృద్ధికోర్వఁ డనుచు
జలజరిపు మేఘ శేషసూర్యులవహసించి, కాంచెనలచక్రభరణమార్గించెధైర
మవనిఁ బాలించె నిర్జించె నఘజనాళి ౨౫

చ.   యోబవిభు నారనృపాలుని యోలగంబునం
గలితసుగంధమాల్యవసనంబులతో నెలవైనవక్త్రలా
కులె యొకరాయ మన్నదొర
                    త నుతింప ఫణీంద్రునకైన శక్యమే. ౨౬

సీ. తొలఁగినఁ గడుసూతుదొరలవనాయానవర్ధితదుఃఖాశ్రువర్షములకుఁ
గొలిచినసరి ములకు
నాశ్రయించిన భూసురాగ్రేసరులు సేయఁదొడగినసవనాగ్నిధూమములకు
నిడిన సత్రముల నభీష్టమృష్టాన్నభోజనజనజయజయశబ్దములకు
నేమిటి కిందని తెలిసి దాఁటె
నేకువార్ధులు గడవెళ్ళఁ దాడిగోళ్ల, నారవిభునియశఃకాంత నడతవింత ౨౮

క. మేరుగిరిస్థైర్యనిధియౌ, నారనృపాలకు
హారులఁ దొమ్మండ్రుసుతుల నతులితమతులన్ ౨౯

క. ఆరమణీయయశోవి, స్తారులలో వినుతిఁ గాంచె సకలధరిత్రీ
భూరితర భారవహ ౩౦

సీ. వరదానవాగ్వైభవముల నీకనవచ్చుఁ గర్ణుతో శేషదృక్కర్ణుతోడ
సంగసౌందర్యశౌర్యముల జోడనవచ్చు మారుతో గిరిజాకుమారుతోడ
భవునితోఁ గమలసంభవునితోడ
కలితసాహిత్యకీర్తుల సరి యనవచ్చు భోజుతో నిర్జితాంభోజుతోడ
నముచుఁ దను గీ స్నానదాన
ధర్మగుణముల శోభిల్లు తాడిగోళ్ళ, నారవరపాలుసాబళనాయకుండు. ౩౧

చ. వననిధిమేటిదానము
లకువాఃపతి మీఁటు సముద్రవారివా
హనకమఠేంద్రసైంధవుల కబ్బుఁడు మిక్కుటమాశుగాధిరా
డ్వసధరపాశభృజ్జ ౩౨

సీ. ఘనములై ముక్తిసాధనములై హానిపావనములై పొలుపొందు వనములలర
శ్రుతులై పదార్థసంగతులై విలసదలంకృతులై విరాజిల్లు కృతులు దనర
మురువులై మున్నీటిహారువులై చూడనచ్చెరువులైవెలయుబల్చెఱువులోనర
సయములైమణిహేమమయములైయుత్సవాలయములైమనసురాలయము
లమర
ధరఁ బ్రతిష్ఠించి వెలసెసంగరధరోగ్ర, బహుళహాళహాళనిభకోపగహనదహన
భీమరిపుభూమివిభుమనోభీకరుండు, నారభూవరుసాబళనాయకుండు. ౩౩

క. అవసుధాధిపువట్టపు, దేవులలో సకలజలనిధిప్రాకృతగో
త్రావలయదీనరత్నా, ప్రావీణ్యకళాప్తిఁ గాంచె బాలమ ధాత్రిన్. ౩౪

సీ. మగనికి సకలసంపదలు గల్గ మెలంగి కమలవై నెగడె నీకంబుకంఠి
ప్రజల సత్పుత్త్రులఁ బడసి గన్గొని యన్నపూర్ణవై తనరె నీపువ్వుఁబోఁడి
యోర్పు గల్గి రొంకింతయును గోపమెఱుఁగక ధాత్రివై వెలసె నీతరళనయన
సుచరిత్రధర్మమెచ్చోఁ గాయ కలయరుంధతివై రహించె నీ నళినవయన
యనుచుఁ దనతోడిసతు లెల్ల నభినుతింపఁ, బరఁగుఁ బరమపతివ్రతాభరణమగు
చుఁ దాడిగోళ్ళబళసుమాధవునిరాణి, భవ్యసద్గుణనికురుంబ బాలమాంబ.
క. ఆరమణీమణివలనన్, గారవమున నోబవిభుఁడు గనియెఁ గుమారున్
ధీరుని నవమన్మథశ్రీం, గారుణిఁ గరెమాణిక్యేంద్రుఁ గరుణాసాంద్రున్. ౩౬
మ. కరెమాణిక్యనృపాలుకీర్త్యధికిం గంజారితారాపము
ల్తరము ల్ఫేనము లింద్రదంతి జలనాగం బీశతాలాంకని
ర్ఝరమూర్వ్యావళి నీరపాకమి భాస్వద్రత్నపావ్యాదిభూ
ధరము ల్రత్నము లబ్జజాండములు మత్స్యాండంబు లయ్యెన్ ధరన్. ౩౭
సీ. ఏవదాన్యుఁడు రామదేవరాయలసరిగద్దియ నొడ్డోలగమున నుండె
నేమనుజాధీశుఁ డితరనృపాలరాజ్యస్థాపనాచార్యుఁడై చెలంగె
నేపరాక్రమవంతుఁ డెదిరిన శత్రుభూపాలుర నడవులపాలుపఱిచె
నేమహామహుఁడు శ్రీరామనామధ్యాననిష్ఠాగరిష్ఠప్రతిష్ఠఁ గాంచె
నతఁడు చతురబ్ధివలయితకుతలభార, ధరణవిభవప్రచురబాహుబలవిహారి
తాడిగోళ్ళబళనృపాలతనయమౌళి, నీతిగీష్పతి కరియమాణిక్యనృపతి.
క. అలకరెమాణిక్యేంద్రుని, బలుఁధాటికి నళ్కి యవనపతు లందఱు న
వ్వలయాచలపశ్చాత్స్థలి, నిలువఁగఁ బాశ్చాత్యు లనెడునియతి ఘటిల్లెన్.
సీ. తాళి చౌకళి కుంచె తాళంజి చామరద్వయము ముత్తెపుఁదురావాహనమూపి
రంగికత్తి మొదలౌ రామరాయమహీవరదత్తబిరుదాంకవారమంది
కదనభూతలభయంకరకరాగ్రసమగ్రకరవాలహతరిపుక్ష్మారుఁ డనంగఁ
దాడిగోళ్ళన్వయోదధినిశాకాంతుండు కరియమాణిక్యభూకాంతుఁ డలరు
నథయదావార్థసతవినుతావనీశ, పాకభిల్లోచనానందభావ్యకనక
రందబంధురపాదారవిందుఁ డగుచుఁ, జక్రవాళావృతాచలచక్రమునను.
క. ఆకరెమాణికరాయ, క్ష్మాకాంతుని కాంత లమిత కమనీయసుధ
శ్రీకాంతలు సంపత్సౌ, క్ష్మాకాంతలు నల్గు రెన్నఁ దనరుదు రెలమిన్. ౪౧
గీ. అందు లచ్చమ్మ లచ్చమ్మయగు గుణమున, వలపు రాచమ్మ రాచమ్మ కలిమి కెలన
ధృతికి రంగమ్మ రంగమ్మ పతిహితమున, నాసుభద్రమ్మ భద్రమ్మ యాదరమున.

శా. శ్రీకృద్ధిం గరిమణి కేంద్రుఁ డిసధారేయుండు తేజోఘనుం
డాకాంతామణులందుఁ గాంచెను వసంతాధీశు రామాధిపుం
బాకారిప్రతిమాన వైభవయుతు న్వారప్రభు న్వారదా
శ్రీకంఠాభయశోవిశాలుఁ గదురోర్వీపాలు లీలాంగజున్. ౪౩

క. అందగ్రజుండు వెలయుఁ బు, రందరభోగాఢ్యుఁ డమలరమణీయయశః
కందళజితముక్తాహారి, చందనమందారుఁ డనవసంతేంద్రుఁ డిలన్. ౪౪

చ. సమరదిలీపుఁ డైతగు వసంతనృపాలుని కీర్తిశౌర్యముల్
సమరసధర్మమార్గణ విశాలవిలీర్ణిమనంటి జంటగాఁ
గమలభవాచ్ఛభామకరకాంతిత మెంతని సంతరించె నా
క్రమకలధౌతభూధరవికస్వరరూకము లేపుమీఱఁగన్. ౪౫

క. అధమ్యనకును సంభవుఁ, డై ధాత్రిధరించి భీకరాకృతి రిపురా
ద్భూధరసంఘాతేంద్రా, ణీధవుఁ డన రామమేదినీధవుఁ డలరున్. ౪౬

మ. సమరక్షోణిని రామభూవిభుఁడు భాస్వల్లీల ఖండింపఁ ద
ద్విమతాధీశ్వరకంఠరక్తతటినీవేగాహతిక్షుబ్ధవా
ర్ధిమహారావచరత్తటిద్రుసుకముల్ ద్వీపక్షమాపాలనా
ర్థము గట్టించిన తోరణంబు లనఁగా రంజిల్లు నబ్ధిక్షులన్. ౪౭

గీ. ధాత్రి తనకీర్తి రంజిల్లు తాడిగోళ్ల, రామభూపతి శ్రీరంగరాయదత్త
మత్స్యమకరధ్వజాఢ్యుఁ డై మధురధర్మ, భరణతరహించురతిమనోహరునికరణి

సీ. తనగుణలతికాకదంబకంబునకు లోకాలోకనగముకుడ్యంబు గాఁగఁ
దనశౌర్యచండభానుని కరాతిధరాధినాథులు ఘూకసంతతులు గాఁగఁ
దనదానసంతానమునకు శుభ్రాంశుధామములు భాస్వత్ప్రసూనములు గాఁగఁ
దనకీర్తిబాలకు వనజాండకటాహ మెల్లప్పటికి బొమ్మరిల్లు గాఁగఁ
బరఁగు రణరంగరంగదభంగజవతు, రంగసారంగయోధ శతాంగధుతవ
రాగపరిభూతభీతారిరాజచయుఁడు, తాడిగోళ్లాపురీరామధరణివిభుఁడు.

మ. ధర రామక్షితిపాలుఁ డెల్యున వసంతత్యాగకాలంబునన్
వరమాణిక్యపురాసు లెల్ల భటవిద్వద్యాచకు ల్వచ్చి యం
దఱు నొక్కుమ్మడిఁ గొల్లలాడి కొనిపోఁ దచ్ఛేషముం దానిజో
దరమం దుంచుక రత్నగర్భ యను ప్రోద్యత్సంజ్ఞచే మించదే. ౫౦

క. ధామనిధితేజుఁ డగునా, రామనృపాలకుఁడు శరవరాభూతమహా
భీమరిపుస్తోమవపుః, స్థేముని రఘునాథవిభుఁ జెల్వుగఁ గాంచెన్. ౫౧

సీ. తనసదాచారంబు తనసదాచారంబు సరణి నానాఘనోత్సవమొనర్పఁ
దనశుభాలోకంబు తనశుభాలోకమ ట్లతిలోకబాంధవోన్నతి ఘటింపఁ
దనకలావిభవంబు తనకలావిభవంబు మాడ్కిని సర్వజ్ఞమౌళి నెనయఁ
దనసన్నిధానంబు తనసన్నిధానమ ట్లనవద్యతర నిరంజనత వెలుఁగఁ
బరఁగు యుద్ధధరిత్రీద్ధ కటుపటహాళి, జృంభణార్భటీ దళితదిక్సింధురాళి
కుంభముక్తాఘగుంభితకువలయుండు, రామభూపాలురఘునాథభూమివిభుఁడు

చ. నరనుతమూర్తి యైన రఘునాథనృపాలుని కీర్తిసంఘ మా
హరిశరజన్మ హంసభవ హారివిలాసము, తత్ప్రదాన మా
హరిశరజన్మ హంసభవ హారివిలాసము, తత్ప్రతాప మా
హరిశరజన్మ హంసభవ హారివిలాసము, ధాత్రి నెన్నఁగన్. ౫౩

ఉ. ఆరఘునాథభూమివిభుఁ డంబరభూజసమీభవత్ప్రస
ద్గౌరవకీర్తియై కొలువఁ గంసహరాంశభవుండు రామధా
త్రీరమణుం డనేకజగతీపరిపాలతఁ బూనె సద్గుణా
వారణలీల సర్వజనవర్ణితదానకళాకలాపుఁడై. ౫౪

క. ఆరామశౌరితమ్ముఁడు, నారనృపాలకుఁడు వెలసె నక్షత్రశర
ద్ధారాధరతారావర, హారామరతరుహిమాచలాంచద్యశుఁడై. ౫౫

మ. అరిపక్షంబులచే మహోత్పలకళోద్యద్వృద్ధిచిత్తంబులం
బరమాహ్లాదముఁ జెందవచ్చు మదిలోఁ భావించి రేఱేఁడు భా
స్వరతేజుండగు నారభూవిభుని సచ్ఛత్రాకృతిం దాల్చి తా
నరిపద్మంబుల మైత్రి గన్గొనియె నాత్మాలోకమాత్రంబునన్.

సీ. సురసరిత్పురహరస్థిరశరద్ఘనవయశ్శరనిధిచ్ఛవికనచ్చటులకీర్తి
ఘనరటత్పటహనిస్వనవినిర్దళితశాత్రవపురప్రకటవప్రనికరుండు
రణవిఖండితరిపుప్రభుగళస్రవదసృక్తతరసప్రకరపూరితపయోధి
సలిలభృజ్జలజభిజ్జలధికల్పకవికర్తనసుతస్తవనీయదానయుతుఁడు
మన్నెమాత్రుండై నిజపాదమంజుకటక, ఘటితపటురత్నపటల విస్ఫుటవిదృశ్య
మానమత్తారిరాజన్య మస్తకుఁడు, నారభూపాలుఁ డమితసన్నాహబలుఁడు

శా. ఆపృథ్వీపతిసోదరుండు కదురక్ష్మాధీశవర్యుండు సో
పానంచాస్త్రఁ దనంతభూమణివిశేషస్ఫూర్తియుం బ్రాప్తల
క్ష్మీపాలత్వముఁ గల్గి సజ్జనగణశ్రేయస్కరోద్యోగుఁడై
దీపించెన్ శివకేశవాంశజుఁ డనన్ దివ్యప్రభావోన్నతిన్. ౫౮

సీ. పద్మాప్తపద్మాప్తపద్మాప్తతుల్యుఁ డేఘనుఁడు సంపత్కృపాకలితరుచుల
హరిణాంకహరిణాంకహరిణాంకసముఁ డేరసానాయకుఁడు బలైశ్వర్యకళల
హరిరాజహరిరాజహరిరాజనిభుఁ డేనృపాలుండు శౌర్యోక్తిభక్తిరతుల
మకరాంకమకరాంకమకరాంకసదృశుఁ డేఘనుఁడు దానాకారగౌరవముల
వఱలుఁ డు గుణధాముఁ డభిరాముఁ డర్థధాముఁ
డమితజయభీముఁ డుద్దాముఁ డరివిరాముఁ
డతులవైభవసుత్రాముఁ డనఁగ భద్ర
నాముఁ డలరారుఁ గదురభూనాయకుండు. ౫౯

క. సంగరజయుఁ డగుకదురనృ, పుంగవు వాక్కీర్తులలరె భూస్థలిఁ హరజూ
టాంగనటద్గాంగరట, ద్భంగాభంగోద్ధనీనదధవళద్యుతులన్. ౬౦

చ. హరనరవాహవహ్నిహరు లాకదురేంద్రుని కీర్తిదానశౌ
ర్యరసకృపావిశేషముల కల్కి కృశించి కురూపిమై సదా
మొరయుచుఁ జాల నల్లనయి భూమిధరంబున మూలచట్ల సా
గరమున విశ్రమింప నొదుగం దిరుగం బడియుండెఁ జూడరే. ౬౧

క. ఆమహిమాఢ్యునకుం బురం, ధ్రీమణియగు కదురమాంబ దీనావనయై
శ్రీమెఱయ మహిని వర్ధిలు, తామరసాక్షునకు వార్ధితనయ యనంగన్.

సీ. తారత్నగర్భాభిధానయయ్యును విభు నవ్వుల తాయి మోయంగఁ జేసెఁ
దాఁ గల్మియొసఁగెడు తరుణియయ్యును నిజప్రాణేశుఁ బసులకాపరిగఁ జేసె
దా జనకజయయ్యు ధవునిఁ గారడవిలో జనకవియోగాప్తి నెనయఁ జేసెఁ
దా హైమవతియయ్యు దనమనోనాథుని బునుక పేరులు దాల్చువానిఁగఁ జేసె
నని ధరాదేవి నిందిర నవనికన్య, నచలజాతను నిరసించి యాత్మపతికిఁ
గీర్తితాభీష్టవైభవస్ఫూర్తులొసఁగు, వదనజితపూర్ణశశిబింబ కదురమాంబ.

గీ. పరమగుణశాలి కదురనృపాలమౌళి, కదురమాంబికయందు శృంగారనిధుల
నందనులఁ గాంచెఁ గదురభూనాథు నిన్న, వేంకటాగ్రణిసతిదాసవిబుధమణిని.

చ. ఇనవిభ తాడిగోళ్ల కదురేంద్రుని శ్రీకదురావనీశ సీ
తనుజుని వేంకటక్షితివరాగ్రణి నెన్నఁదరంబె ధాత్రిపై
ననయముఁ దత్ప్రతాపజలజాప్తునిచే వలయాద్రిరాడ్విలం
ఘనమగు శత్రుభూభుజులు గాంతురు సత్పథసౌఖ్యసంపదల్. ౬౮

సీ. అనిమిషావాససంప్రాప్తిఁ జెందనివారి కనిమిషావాస సంప్రాప్తిమొసఁగ
విషధరస్థలినుండ వెగటైనవారికి విషధరస్థలినుండ వెలయుకూర్చు
స్వస్థానవిహరణాసహ్యులౌ వారికి స్వస్థానవిహరణాసహ్యముడిపెఁ
దశమహాబిలపదస్థలి లేనివారికిఁ దశమహాబిలపదస్థితిగడించె
నారతోలుదొత్తిడ సిబ్బెమ్మ దిమిగదిమి, చించిచెండాడి గానిఁ జేసినది యయ్యె
విపులతరతివట్ల కదురభూవిభుని వేంక, టాగ్రణికరాసి యొంతదయాంబురాశి.

చ. సరసతఁ దాడిగోళ్లపురశాసనుఁడై తగు వేంకటప్రభుం
డరివిజయప్రయాణ సమయానకనాదవిధూతతారకాం
బరమున కాత్మఖడ్గహరిమర్దితశాత్రవహస్తిమస్తకో
ద్ధురుచిరమౌక్తికప్రతతి తారలపెక్కు ఘటించు నిచ్చలున్. ౬౯

సీ నవనవాగతశీతపవనవారమహోగ్రదవలవావళిచేత దర్పముడిగి
తలతలావృతసుకోకిలకులానకశత్రుకలారభటిచేఁ గనుఁ గలంగి
ప్రనవసారసితసారసరసాశనమత్త భసలసాధ్వసముచే భంగ ముంది
స్మరశరానననముద్ధుకశరాకులమనస్సరసరాగముచేత శయ్యనొరగి
ధరణి నెఱిఁగింతురికిఁ దాడిగోళ్ళ, కదురవిభు వేంకటేంద్రుని కదనధాటి
కలికి దుర్గమకాననస్థలులఁ బడిన, యాత్మనాథులపైతమి నహితసతులు. ౭౦

ఉ. శ్రీనిధి తాడిగోళ్లకదిరీపతినాయుని వేంకటక్షమా
జాని జయప్రయాణకటునఃశ్రమఖంభృత భూరిభేరికా
ధ్వాన మమర్త్యలోకవనితా జనము ల్విని నూతనప్రియా
నూనసుఖోన్నతుల్గలుగునో యని యెంతురు సమ్మదంబునన్. ౭౧

ఉ. ఆయనుజుం డఖండవిభవాఢ్యుఁ డమందముదం బొనర్ప నా
రాయణపుణ్యమూర్తి వయిరంజిలితీవ్ర శుభైకశాశ్వత
శ్రీయుత తాడిగోళ్ళకదిరీపతినాయక వేంకటాంబ యా
త్మీయతకీర్తిపూరితదిగంతర పట్టపుదేవి యై తగన్. ౭౨

చ. అమితయశఃపయోధి కమరాధిప (శ్రీ) కమరక్షితీంద్ర చి
త్రము విను మొక్కనాఁడు సమరస్థలి దుర్మదవద్విరోధిరా
ట్సమదభవద్భయంకరభుజప్రవిభాసిక రాసినంహతి
న్విమతులకంఠరక్తము స్రవించి ద్రవించు మనంబు రంభకుఁ. ౨౧

సీ. మేఘంబు లేనిక్రొమ్మెఱుంగులు కుముదారి లేనివెన్నెలలు వార్ధిలేనిబాడ
బములు సురాద్రిలేని మణిసానువు లరణ్యములేని దావానలములు కొలను
లేని కెందమ్ములు ప్రావులేనిచివుళ్లు గనిలేని కెంపులు మదనిజారి
లేనికన్నెంటలై లీల నిండెను ధరాస్థలి నీదు యుష్మత్ప్రతాపయుతులు
దహనసహాకారకారాజదర్పహరణ, రణమహాభీమభీమాబ్జరమ్యకీర్తి
కీర్తితాలోకలోకైకకీర్తనీయ, ఘనగుణాకలాప కమరేంద్రకమరభూప. ౨౨

క. తతరణమున నీవిమత, క్షితినాథు లనంతధనముఁ? కెందరె భయసం
యుతులై నతులై హతులై, గతకల్మషతాశిఖోల్ల కమరనృపాలా. ౨౩

చ. అమృతము శీతభానుగత మన్నది కాదు తృణాస్థితం బటం
చమలమతి న్వదింతురు మహాత్ములు కాదని కేం నీపుల్
రనుఁగఁ దదాప్తిమాత్రమున రక్షితులై మనుటెల్లు ధాత్రిభూ
రిమహిత తాడిగోల్ల కదిరీపతినాయక లోకపాలకా. ౨౪

సీ తనపేరుకంబుఁ ద్రొక్కినవాఁడు సిగ్గుచే నరిగాక తలయెత్తవెఱవలేదా
తనతలఁ దన్ని నిల్చినవాఁడు సామ్యంబుఁ జెందలేక కృశత్వ మందలేదా
తన వాలుజనలనిండి నది దీటునుగాక బెట్టుగాఁ బొరుమొత్తపెట్టలేదా
తనమోది తినఁగఁ జొచ్చినదితుల్యముగాక ఘనభయంబునఁ బూనికలవలేదా
తానుసరిచనఁదలఁచి నీనవకీర్తి, కెనయఁగాలేక నగమున్కె నీసుఁడతఁడు
వసున సర్వజ్ఞుఁడెల్లు సర్వజ్ఞమౌళి, కంజకరహార కమరేంద్రకమరభూప.

క. ధర్మగుణకలితమార్గణు, లర్మిలి నీచర్యలెంచ నలరితివౌరా
ధర్మగుణకలితమార్గణ, నిర్మథితవిపక్ష కమరనృపహార్యక్షా. ౨౬

సీ. కావ్యనైపుణిశబ్దగౌరవప్రాగల్భ్య మర్థావవానసక్తి యతిశయోక్తి
నాటకాలంకార నయమార్గసాంగత్య సాహిత్యసాహిత్య సరసముద్ర
సకలప్రబంధవాసన సువాక్ప్రౌఢిమాన్వితచతుర్విధసత్కవిత్వధాటి
లక్ష్యలక్షణగుణశ్లాఘ్యతాపటిమంబు నైఘంటికపదానునయనిరూఢి

గనిననీకునసాధ్యంబెగఁటుకిసీయు, ధాత్రి శుకసప్తతియొనర్పఁ దాశిగోళ్ళ
ఘనకులకలాపకకురేంద్రకుఱభూప, చెలఁగి వాక్ప్రౌఢిచేఁ గృతిసేయుమనిన.

వ. అని విద్వజ్జనంబు లానతిచ్చిన నేను సమందానందసంధరభరిత హృదయా
రవిందుండనై. ౭౮

క. శుంభద్వ్యాత్మజ వాకుచ, కుంభపరీరంభణాత్తకుంకుమపంకో
జ్జృంభితనంకుమదాగురు, శుంభద్వక్షునకు భానుసురరక్షునకున్ ౭౯

క. బంధురదశకంధరగ, ర్వాంధనజిద్గంధవాహహితునకుఁ బటుద
ర్పాంధకహరబంధునకుఁ గ, బంధాసురనిబిడతిమిరభాస్వంతునకున్. ౮౦

క. చండద్యుతివిభమణిమయ, కుండలునకఁ జాండభాండ కోదండకళా
మండలపండితదనుజా, ఖండలఖండనసమర్థునకాండునకున్. ౮౧

క. భర్గేష్వాసనదళనా, నర్గళదృఢబాహుపీఠ్యునకుఁ బూర్వవచో
మార్గచరిష్ణుమునీశ్వర, వర్గప్రణుతానివార్యవరచర్యునకున్. ౮౨

క. పద్మదనజనకసుమనో, రాధ్యవుకచరిత్రునకును రాజద్గాత్ర
త్విడ్విజితాదిత్యునకు వి, రాడ్విగ్రహధామునకును రఘురామునకున్. ౮3

గ్రంథవిమర్శనము.

---

1. క్రీడాభిరామము.

కర్త:—వినుకొండ వల్లభామాత్యుఁడు (?)

ప్రకాశకులు:—గంటి సూర్యనారాయణశాస్త్రి అండుకో.

Post Box No. 110 మదరాసు.

వెల రు ౧౦—౦—౦

ఈగ్రంథము తొలుత నిరువదిసంవత్సరముల క్రిందట మానవల్లి రామకృష్ణకవిగారు ప్రకటించినారు. అశ్లీలములని కవిగారు విడిచిపెట్టిన భాగములఁ జేర్చి వేటూరి ప్రభాకరశాస్త్రులుగారీప్రతిని సమకూర్చుటయేకాక దానికి విపులమైన పీఠికనుగూడఁ జేర్చినారు. ఈరెండుప్రతులకునుగూడ, తంజావూరు సర్ఫోజీమహారాజా సరస్వతీ భాండాగారమునందున్న వ్రాతప్రతియే మాతృక. మాతృకలోఁ గొన్ని గ్రంథపాతము లున్నవఁట. అవి ముద్రితప్రతులయందునుగలవు.

ఈగ్రంథము వీథి యనురూపకము లక్షణమునకు సరిపోవుచున్నది. కార్యరంగము ప్రతాపరుద్రదేవునినాఁటి యేకశిలానగరము. గోవిందమంచనశర్మ యను బ్రాహ్మణుఁడును నతని చెలికాఁడగు టిట్టిభసెట్టియను వైశ్యుఁడునుగలసి ఓరుగంటి రాజవీథిలోఁ దమ కగపడిన విషయముల నన్నింటిని వర్ణించుకొనుచు సంచరించినట్లున్నది. కోడికూఁత, కోడిపందెములు, మేష యుద్ధము, పల్నాటివీరులు, సాములవాఁడు, మైలారభటులు మొదలగు విషయము లనేకము లిందు వర్ణింపఁబడినవి. ప్రస్తావవశమున శ్రీకాకోళము తిరునాళ్ళుకూడ వర్ణింపఁబడినవి. వర్ణనములు హాస్యరసప్రధానములుగను హృద్యములుగ నున్నవి. ఆకాలమునాఁటి యాంధ్రదేశాచారవ్యవహారములనుగూర్చిన పెక్కువిషయము లీగ్రంథమునఁ దెలియుచున్నవి.

ఈగ్రంథము కర్ణాటాధీశ్వరుండగు హరిహరరాయల కోశాధ్యక్షుఁడైన తిప్పనమంత్రి కుమారుఁడు వల్లభామాత్యునిచే రచియింపఁబడినట్లు గ్రంథావతారికయందున్నది. ప్రథమముద్రణపీఠికలో, "పైకారణములచే నిది శ్రీనాథరచిత (మే)మోయని సందేహించుచున్నాను." అని రామకృష్ణకవిగారు వ్రాసినారు. శ్రీనాథుఁడును వల్లభమంత్రియు నేకకాలమువారే. శైలినిబట్టి యీ

గ్రంథము శ్రీనాథకృతమనియే పండితలోకములోఁ బలువుర యభిప్రాయము. వ్యతిరేకాభిప్రాయము గలవారు లేకపోలేదు. ఆయభిప్రాయమును ఖండించుటకే ప్రభాకరశాస్త్రిలుగారి పీఠికలో నధికభాగము వినియోగపడినది. శాస్త్రులవారి సిద్ధాంతము సరియైనదే యనియు శ్రీనాథుని వీథి నాటకమని వాడుకగల గ్రంథ మిదియేకాని యీపేరఁ బ్రకటింపఁబడుచున్న చాటుపద్యమంజరి కాదనియు మామతము. రావిపాటి త్రిపురాంతకదేవ విరచితమగు ప్రేమాభిరామమను సంస్కృతనాటకము ననుసరించి యీ తెలుఁగు నాటకము రచింపఁబడినట్లీ గ్రంథమందున్నది. సంస్కృతమాతృక దొరకినట్లు లేదు.

మూలగ్రంథమునందును టీకయందును అశ్లీలభావములుగల పద్యములుగలవు. అశ్లీలపద్యములఁ బ్రకటింపనేకూడ దని కొందఱి యభిప్రాయము. అది మాయభిప్రాయము కాదు. అశ్లీలగ్రంథములవలనఁ గూడఁ దెలిసికొనఁదగినవిషయము లనేకము లున్నవి. కావున నట్టిగ్రంథముల నాశనముచేయుట యుచితముకాదు. విద్యాగంధములేని సామాన్యజను లీనాటకమును జదివినచో వారికి విపరీతమనోవృత్తులు పుట్టవచ్చును, గావున, విద్యాధికులకుమాత్రమే గ్రంథము లభ్యమగునట్టి యుపాయము చేయుట యుచితము. ఈయుద్దేశముతోడనే పుస్తకమునకుఁ బదిరూపాయలు వెలపెట్టి పండితులకుమాత్రమే యమ్మవలయునని ప్రకాశకులు నియమము చేసికొన్నారు. పదిరూపాయలవెల యత్యధిక మని మాయభిప్రాయము. అంతసొమ్ముపెట్టి పుస్తకము కొనఁగల పండితులరుదు. పండితులకుమాత్రమే యమ్మవలయునను నియమమునుంచి వెల తగ్గించుట మంచి దని యెంచెదము.

"ఎల్ల నృపులుఁ గొలువ నెఱుఁగవే బాసాడి, దేశభాషలందుఁ దెలుఁగులెస్స"

అని యాముక్తమాల్యదయం దుండుటచేత నీరెండవగీత పాదములోని వాక్యమును కృష్ణరాయలే తొలుత రచించెనని యింతవఱకు లోకము గ్రహించుచున్నది. కాని కృష్ణరాయల కాలముకంటెఁ బూర్వముపుట్టిన యీక్రీడాభిరామములో—

"జననిసంస్కృతంబు సకలభాషలకును, దేశభాషలందుఁ దెలుఁగులెస్స."

ఇత్యాదిపద్యమం దీవాక్యము మిక్కిలి యుచితముగాఁ బ్రయోగింపఁబడినది. ఈగ్రంథమునుండియే రాయ లీవాక్యమును గ్రహించియుండునేమో యని యూహింపఁదగియున్నది. జ॥ రా॥

2. ఆంధ్రమీమాంసాపరిభాష.

కర్త:—కూచిమంచి గోపాలకృష్ణమ్మగారు. ఎం. ఏ. ఎల్. టి.

ప్రకాశకుఁడు:—కూచిమంచి రామమూర్తిగారు. అమలాపురము, తూర్పుగోదావరి జిల్లా.

వెల రు ౧—౦—౦

ఇందలి విషయము "పూర్వమీమాంసాపరిభాష." వేదమునందు ముందు వెనుకలుగా నుండు నర్థములకుఁ బరస్పరవిరోధము లచ్చటచ్చట భాసిల్లుచుండుటం జేసి యీవేదమునకు వాస్తవమగు నర్థమేది యను నాశంక కలుగఁగా దీని నుపశమింపఁ జేయుటకొఱకే మీమాంసాశాస్త్రము రచియింపఁబడినది." అని గ్రంథోపోద్ఘాతమునం దీ శాస్త్రమునకుఁ బ్రయోజనము చెప్పఁబడినది. ఈశాస్త్రమునకు ముఖ్యవిషయము వేదమేయైనను నిందలి కట్టుపాటులు న్యాయములు నవైదికశాస్త్ర సమన్వయమునకుఁగూడ నుపకరించును. ప్రకృతమం దీశాస్త్రమునకు ద్రావిడదేశమునందుఁగల వ్యాప్తి యాంధ్రదేశమునందు లేదు. ఈశాస్త్రమునకు సంబంధించిన గ్రంథము లింతవఱకుఁ దెలుఁగులో వెలువడి యుండలేదు. ఈనడుమ శ్రీపీఠికాపురాధీశ్వరుని యాజ్ఞానుసారముగ, కీర్తిశేషులయిన శ్రీ పురాణపండా మల్లయ్యశాస్త్రులుగారు ఉత్తరమీమాంసాశాస్త్ర మగు బ్రహ్మసూత్ర శాంకరభాష్యమును దెలిఁగించినారు. ఇప్పుడు గోపాలకృష్ణమ్మగారు. పూర్వమీమాంసా శాస్త్రవిషయములను సంగ్రహముగాఁ దెలిఁగింపఁగోరి ముందుగా నీచిన్న గ్రంథమును బ్రకటించినారు. ఆంధ్రమీమాంసార్థసారము, ఆంధ్రమీమాంసాన్యాయదీపిక యను మఱిరెండుగ్రంథము లచ్చగుచున్నవఁట ఈమూఁడు గ్రంథములను జదివినవారికీశాస్త్రములోని ముఖ్యవిషయములు చక్కగాఁ దెలియును.

గోపాలకృష్ణమ్మగారి యాంధ్రవచన రచనాపద్ధతి చక్కగా నున్నది. భాష సలక్షణము. శైలిసులభము. శాస్త్రగ్రంథరచనకీశైలి యాదర్శముగాఁ గొనవచ్చు నని మాయభిప్రాయము. విషయము క్లిష్టమైన దగుటచేతను గొన్నితావుల నర్థస్ఫూర్తి వెంటనేరాకపోవచ్చును. అది రచనాశైలిదోషముగాదు.

ఆంధ్రమునందు శాస్త్ర ప్రతిపాదక గ్రంథము లత్యల్పముగా నున్నవి. ఇట్టిగ్రంథములు పెక్కులు పుట్టినఁగాని యాంధ్రవాఙ్మయము సర్వాంగసుందరమనిపించుకొనఁజాలదు. గోపాలకృష్ణమ్మగారి గ్రంథములు పండితాదరణీయములై యాంధ్రసరస్వతికిఁ గంఠాభరణము లగుననుటకు సందేహము లేదు. జ॥ రా॥

శ్రీరస్తు.

కాళిందీకన్యాపరిణయము.

ద్వితీయభాగము.

—— చతుర్థాశ్వాసము ——

క. శ్రీమద్భార్గవరామవి,రామకరస్తోమధామ రమ్యభుజబలో
ద్దామాభిరామ నుతసు,త్రామా సాకేతధామ దశరథరామా. ౧

వ. మహాత్మా దివ్యచిత్తంబున నవధరింపుము. ౨

—॥ వసంతర్తువర్ణనము ॥—

క. అంతట విమలక్షీరత, సంతతసుమనఃకదంబసంజీవనతం
బొంతై సురభికి మిక్కిలి, వింతై *యేతెంచె సురభి విరహులు †బెగడన్.

గీ. ఉదయరాగచ్ఛదంబు లై సూనికొనఁగ,దలఁచి వనలక్ష్మి జీర్ణచ్ఛదంబు విడిచె
మాధవుని రాక కని వృక్షమండలంబు,దాల్పఁగను బట్టు జీర్ణచ్ఛదంబు ‡రాలె.

సీ. నిఖిలాగమాంతనిర్ణిద్రశోభ నొసఁగు నిరుపమమహిమచే §నెసఁగువాఁడు
శుకముఖద్విజరాజిచూపుల కింపైన ఫలములు చేకూర్పఁ గలుగువాఁడు
బలుజడిచే నైనయలజడి సహియించు మానుల మధురోక్తి మనుచువాఁడు
తెలిపువ్వుసీటిచే దేహయాత్ర ఘటించు మాధుకరశ్రేణి మంచువాఁడు
సాధుసుమనోనిరంతరసౌమ్యవైక,మూలకారణ మైనట్టి మేలువాఁడు
మాధవుఁడు వచ్చె నవ్వేళ మధుకలీల,వనరమాంగనయామోదమున నెలంగ

సీ. తనరు దక్షిణజగత్ప్రాణున కేవేళఁ జెనఁటిమాంద్యగుణంబు సేయుకతన
నతిరక్తపల్లవప్రతతి వర్ధిలఁజేయు నభ్యుదయంబుచే నడరుకతన
నఖలనిమ్నంగల నాయాసపడఁజేయు నీలదేహుల కుక్తి నేర్పుకతన
సురుచిరాకృతి జాతిసుమనోవిలాసంబు కొదవకు నోడిగట్టుకొన్నకతన
నప్రసాదత కాటపట్టైనకతన, నధికసాంద్రరజోవ్యాప్తి నందుకతనఁ
గలుగునయశోవితానంబు కరణిఁ గనుచు, గుబులుచరియించు నామని వాళిఁ గొనుచు.

చ. అలరులచే జగద్విజయ మందె మరుం డన యుక్తి భూషకుం
గలుగును లక్ష్యమన్న నది గాదు జగజ్జయసాధనంబు లై
మెలఁగెడు చాపబాణములు మేలుగ నిర్మితి చేసి మాధవుం
డల మరు నంగహీను విజయాన్వితుఁ జేయు ననంగ లక్ష్యమా. ౭

---

* యేతెంచు-రా. †పొగడకరా. ‡రాలె! §మెఱుఁగువాఁడు-అనుటవంటిది.

మ. ధరఁ బాదంబులు నాటి ప్రాన్పడుచు వంధ్యత్వంబు పోఁగోరి య
త్తరురాజు ల్గడు మాధవుం గొలువఁగాఁ దద్వంధ్యతోత్పాదన
స్ఫురణోద్వృత్తప్రసవాభిరామఫలసంభూతు ల్ఘటింపించు త
ఛ్ఛత్ర(ర)దత్తారుణమంత్రితాకృత లనం గానంగనయ్యె న్నగల్. ౧౦

క. ఫలగర్భిత గొను లతికా, కలకంపులకుసుమగుచ్ఛఘనవక్షోజం
బుల మిగుల నొప్పు గైకొను, నలికోచిశ్యామచూచుకాంచితరోచుల్. ౧౧

గీ. తంబురసముసుమనఃకదంబకంబు, కాలగతి(?)దుప్పుకాంతలఁజాలఁగూడెఁ
దర్సిమాయాతమైనపాతకముకతన, విరిసెఁ గాఁబోలు వనవద్ది విరియుచుండెఁ

చ. అరయుఁగఁ బుష్పవత్యభిధ నంటి రజోవతు లన్న పేరిచేఁ
బరఁగులతాలతాంగులయుభంగురసంగతిఁ బొంగి నమ్మద
స్ఫురితనినాదము ల్గొనుట చోద్యము మత్తమధువ్రతాళికిం
గర మురవైన యువ్వ్రజినకాళిమ మేనున నంట నబ్రమే. ౧౧

క. గిలకపడి కొనలు సాఁగక, యొలులులతాంగనలఁ బెనిచి యొప్పఁగఁ బుష్పం
బలఁ బువ్వు మొగ్గగుబ్బలు, వలల ఫలం బెనంగఁజేసె వలపుబుతు వాఁగిఁ.

క. మాధవవిభవముఁ దెల్పుచు, సాధుకవిప్రీతి యొనఁగు సర్వాగమముల్
మాధవవిభవముఁ దెల్పుచు, సాధుకవిప్రీతిదములు సర్వాగమముల్. ౧౩

క. మును వృద్ధికి ఘనులొసఁగిన, ఘనఋణ మొగిఁదీర్పఁ దరులుకమ్రసుమపుటం
బునఁ బొదిగి ఋణముఁ దీర్చెను, గనదళిదంభంబుదాల్చుఘనదూతలకుఁ.

గీ. బంధురము లైనయులవనసుతుల కెల్ల, సౌమనస్యంబు విఘటిల్ల భూమిజాత
భావమాతులపాటొ దఁబరఁగు*మర్య, కంబునానటమధువ్రజంబుమిగిలె.

చ. వరవనమాలికాకలితవాసన లూనుచు మాధవీమనో
హారరుచి కాస్పదం బగుచు నాత్మమహాగముఁడై కుజాతివి
స్ఫురణము మాన వర్తిలుచు భూరికవిప్రజమాననీయుఁడై
పరఁగెను మాధవుం డపుడు భవ్యఘనాకృతి మాధవాకృతిఁ. ౧౯

గీ. రోగుల భరించి యరిచక్రయుక్తి మించి, భోగిసంసేవితాకృతిస్ఫూర్తిగాంచి
మాధవుఁడుమాధవుండగుమదిఁదలంప, నలయుపాంసులతాగుణం బరుదుగాని

సీ. పంజరగుహాలలోపల నున్నఁ గైకొని శర్కర మెక్కెడుజంతువితతి
నతివృష్టి కోరిచి యశనంబు గానక గాసిల్లు పూనినసంఘాతములను
సరసులలో నుండి జలవాసవృత్తిచే వర్తిల్లు వరహంసవారములను
నలరునీ రక్కడినక్కడఁ ద్రావుమ వనీయించు చేతనవ్రాతములను

*ధుర్యకంబనా.మా.

సత్పరిగ్రహలాభంబు సంభవిల్ల, నుకుతరామోద మందెను యోగితతుల
మన్ననయొనర్చెఁ దావచ్చి మాధవుండు, కామితార్థంబు లవ్వారి కాఁగనిచ్చి.

గీ. దీర్ఘవిశ్రుతశబ్దవృత్తిప్రకాశ, మాశ్రితాందితమాధుర్య మధికతర
పాదమై యొప్పెన పుంసువసంతబుతువు, మహిత కావ్యప్రకాశకృష్ణశతువోలె.

క. పల్లవపేశలశయ్యా, వేల్లద్రీతులకుఁ దనిసి విపులధ్వనులం
బెల్లెనయుచుఁ బుంస్కోకిల, తల్లజులు వసంతవేళఁ దనరిరి మిగులన్. ౨౦

చ. తెలిపుపునీటివర్షము లుదీర్ణములై యొనరంగ వత్తఁటన్
మలయఁగఁ జొచ్చెఁ బుష్పడికుమారము లెల్లెడల న్నిరంతరా
కలనవహించి దట్టముగఁ గానఁగనయ్యెను యోగదూరతం
గలఁగెను దంపతిప్రతతి గాంచుచు హేమాన్మపుటాప్పగాన్పులన్. ౨౧

సీ. ఉవిదపుక్కిట నుఱ యుమిసిన నొక్కఁడుతరువు పాదాబ్జఘాతమున నొకటి
చెట్టు, పేటొక్కటి తిట్టుమ జూసిన నామోదసంపద నంది వెలయ
ముద్దుల నగవుల మురిపెంపుఁ బాటలఁ గౌఁగిలింతలఁ బ్రేమఁ గనుఁగొనుటల
నగుగుట నూరుచుట హస్తసంస్పర్శలఁ గొన్నమహీజముల్ చెన్నుగొనియె
నవని యందు నచేతనతానుభూతి, కనినన్రాకు న కామినీఘటికగార
వావచూనంబులొకటిగా నరరసికు, లలరు టెంతయు హోళివింతయటి వపొంతఁ

గీ. చెలువుమీఱినయవ్వేళఁ జిత్రమొకవ, నమ్మిగైకోక మెలఁగెను నెమ్మికొదలు
నెపుడుఁ బాయని నైరాశ్య మొకపుకొన్న, యట్టివయ్యును పాకాశ్య మాశ్రయించె.

సీ. అరసానుభూతుల సరసానుభూతులై మెలఁగుచుండఁగఁ జేయు మేలుశక్తి
లేఁగొమ్మఖొంకులు లేకయుండెను వానిఁ దద్వృత్తనందింపఁ దనరునేర్పుఁ
బ్రవేవవాసనలేక బకలుచుండెను వానిఁ బ్రసవాప్తినమరించు ప్రబలమహిమ
పల్లులింపులు మీఱఁ బలుకనేరని వానిఁ బలుకదిద్దినయట్టి పాటవంబుఁ
గలిగినవరయోగిజనములఁ గడుముదమున, నెనయఁ జేయువసంతయోగీంద్రుఁ గన్న
యోగరహితజనంబులయుల్లములను, బెల్లువర్తిల్లకుండునె పల్లటములు.

క. సురభీరయమార్గచరా, స్థిరమాశన సమ్మదస్రుతే కృవతి కుహూ
పరిహర్త్రా నేత్యేవం, పరవాక్యుల నవిరళముగఁ బలుకుం బికముల్.(?) ౨౨

ఉ. పంకజకోశపుష్పపుటభాసిమిళిందఁ లానవాస నై
యంకురసూచికావినిహతాహితమండలజీవితంబు నై
శంకిలఁ జేయు నాభరతశాస్త్రము నామని దాని జూడఁగా
నంకురమూను మోదభర మవ్యనిరీక్షణఁ గల్గ నేర్చునే. ౨౩

గీ. కూటిపేదలెకంటు గ్రైళ్ళొనిరి మిగుల, నాతరము చేత బ్రతికెడునట్టివారు
భవనమొనరించితనుయాత్ర గడుపువారు, కూలిగలుగుటనత్యేకఁగూటఁబడిరి
గీ. తల్లి *వదమునందు ధార్మికమనముల, (సుకవి)కవితయందు సొబగుమిగులు
గుబ్బలాంధ్ర పీనకుచమధ్యసీమల, నిలుచు శైత్య మనుచు నిలుచు బుద్ధి
క. కూటిరుచి పాన మొందెను, బాటిల్లెను నీళ్ళుపుచ్చు వవనంబునకున్
మేటిసురతములకూరిమి, గాటపుటుకగూహనములఁ గదలక నిలిచెన్. ౩౭
గీ. చూడగయుఁజూచికొన్నింటిపీడనాడి, యురసియొకకొన్నికూపంబులాఁగికొను
చుఁ, బురుషు లింతులు వేర్వేఱ బురదనీరు, కడవ నెలిపిగఁ గ్రైళ్ళొనికడుబడలిరి.
క. హారఘాలోద్ధతవహ్నియె, తిరుగం గ్రాఁమంగఁ దలఁచి దీపించె నటం
చురవడి నెట్టకు నెలఱుచు, మరుఁ డురుకుచశిశిరదుర్గమధ్యముఁ జేరెన్.
క. బలుబీఁటలనెంబడిఁ జనఁ, గల (జల)జంతువులు మొదటఁగల వదనంబుం
జెలువబలుగుబ్బ చలువల, నెలవుగఁ గ్రైళ్ళొను మగండు నేర్పున బ్రతికెన్.
సీ. ఇనుఁడు దాక్షిణ్యంబు నివసి మఱలోకభాంధవుఁడనఁదగి యనుద్ధతకరత్వ
మనువుగఁ దనకు జీవనసిద్ధి గావింపఁ దమలోనిజంతునంతతులతోడ
మందము గ్రైళ్ళొన నదీనదము లంతటఁ గాలగతిచేత నత్యుగ్రకరతఁ బూని
యతఁడు దాక్షిణ్యంబు గతముగా దినదినంబును నాత్మదత్తజీవనము నెల్ల
గాఁకఁ గ్రైళ్ళొన జంతులాఁకటికి లేక, మలమలనుమాఁడఖన్నతగలయుఁగ్రమ్ము
నందఱుల్లంఘనము సేయునమితకంక, భావ మొదవంగ నెంతయుబయటఁబడియె.
క. వట్టపగ లెవఱుభానుఁడు, చెట్టగుఁ గాఁకల జగంబు బెదరింపఁ హరుం
దట్టియెడఁ గాన నెకక, నట్టపుటిగి మెఱపె వనెకుతలఁ పుదయుంచెన్. ౪౨
గీ. నవలధఃకృతరేఖభానవ్రచండ, ఘటనకటువృత్తి దీక్షతాచటుల మగుచు
దివ్యతేజోగుణంబున దీప్తిగాంచి, సుకవికృతిరీతిఁ గనవయ్యెఁ జూవరులకు.
క. వడమటినెక నుడుకఁగఁబడు, పిడికిటివస్త్రంబు లెల్ల బెట్టాటంగాఁ
గుడికరముగందు నిలిపిరి, కడు బూతం బనుచు వానిఁ గర్మారూఢుల్. ౪౪
గీ. చిత్రచిత్రరుచివ్యాప్తిఁ జెంది యురస, భావనిత్యాస్పదంబని పలుకఁ దగుచు
భీకరనిదాఘసమయంబు పెంపుగొనియె, జరమకావ్యంబుగొన్న సౌష్ఠవముగాంచి
క. పంకరుహాజాండభాండము, పంకజహితతిగ్మకాంతి పటువహ్నిశిఖా
బొంకమెఱ గ్రాఁగువకటిని, రంకుకధూమంబనం బరాగము పొదమెన్. ౪౬

*వదనుసంస.యా.

గీ. భూరిరవిరోధిఁ గాలెడు పుడమి వెడఁద, పెనముపైఁ బంచు వెన్నెలపేరి యట్టు
మంటమీఁటిన యాఁకటను జీయుమతి ముఁబొట్టనిండించె రేతేరిపుంగుఁడుటుము

చ. ఖరకరదుష్కృతప్తదృఢకంజధవాంశుకుటాంతరంబునం
గరము మెలంగి క్రాఁగుదుకు కాంశవిభావ్యకము జకోరముల్
వరఁగు(కుటా)కుటాశ్రములఁ బావను చేసెను నోరు పొక్కఁగాఁ
బర మధురక్తిమై మిగులఁ బాటిండప్పికి వేడి వాఁడియే ౪౮

గీ. అతులమాధుర్యము కలంకమరుచులిబుధ, సమున యుం బెన్న జగతిఁ బ్రశస్తి గాంచు
నక్షశాథృకుదంచద్గవాహ్యశంబు, గ్రోలిసుఖియుంచెఁజాలఁ జకోరసు*కవి ౪౯

క. చిమ్మునవరి వగటికాఁకల, నిచ్చఁ జక్కవలు సుఖింవిలిచెను గాఁకల్
హెచ్చెను వెన్నెల వానికి, మచ్చికజవరాంధ్ర రేల† మయు ఘనఁ బకటన్

చ. తొలుత హిమాంశుమాజుకుదిశో యుకహా ప్తకర ప్రత ప్తశ్
మెలఁగెకు చంద్రకాంతముల మీఁదటఁ బర్వ ఘటచ్ఛటార్భటీ
మిళితపుటావురుల్ దిశల ముంచెను బిప్పుట రాలు మెత్తనై
నిలిచె ద్రవంబుజాలు బలునిర్ఝరముల్ గలిగెం గ్రమంబునన్. ౫౧

గీ. చంద్రుఁడమ్యోనుదకనుంకు చక్రవాక, దంపతులకెల్లనవ్వేళఁ దపనుఁడయ్యెఁ
జందమామ యుఁదలఁపనీచందమరుదె, యోగతదభావహేతుపులూహ్యతముగ.

క. భోగులకు రాత్రివేళల, బాగుగ రుచియించె మధురపానకరసముల్
బాగై రుచించె నంతకు, బాగా నిజసతులమోవిపానకరసముల్. ౫౩

ఉ. వేసవిరాత్రులందు నరవిందరిపూపలవారి నిర్ఝరో
ల్లాసముఁ జేసెఁ బ్రోషితవిలాసివధూ‡రుదితోత్థబాష్పముల్
గాసిగ వీచుచట్టి బలుకాఁకల వారుణదేశవాయువుల్
భాసిలఁ జేయఁజాలెఁ దదపారముఖోదితతిగ్మవాతముల్. ౫౪

క. వ్యాకోచమల్లికాకుసు, మాకృతులవ్వేళఁ గానవయ్యెనుఁ జంద్రా
లోకపదిలీన మగుమన్, వ్యాకీర్ణోదీర్ణపరిమళాంచితమహిమన్. ౫౫

—♦ వర్షఋతువర్ణనము ♦—

గీ. అమితభూతాపవినివారణాశ్రయంబు, భువనసస్యఘనంతతనూర్తిబీజ
మార్తచాతకసంజీవసాధనంబు, నంతఁ గృష్ణాభ్రము ప్రకాశ మధిగమించె.

క. తనబలుజీవనధనములు, గొని జగములనేఁచు గ్రీష్మఘోరాసురునిం
దునుమాడ నెత్తె వరుణుఁడు, ధను వన నవరాశి నింద్రధను వుదయించెన్.

---

*కవిశబ్దము పక్షిపర్యాయముగా వాడుచున్నాఁడు †మరదలిపలుచుక్ మా. ‡దపాదబాష్ప. మా

సీ. చంచలారోషవైశ్వానరశిఖ లొప్పఁ జిత్రధనుర్లతాస్ఫీతు లెనయ
మేదురగర్జానినాదంబు లెసఁగంగఁ గరకాముహోపలగతులు మిగుల
నాశుగోద్ధతవృష్టు లవిరళంబులుగాఁగ హరిగోపరుక్ప్రతాపార్చు లడర
వాహిను లెంతేని వడి మించి నిగుడంగ వశనిఘోరాస్త్రవిహార మెనయ
వలమయూరాదికవివరు లతిముదమున, ఘనతరస్తుతులొనరింపఁగాఘనుండు
అఖలసంతాపకారి గ్రీష్మాపకారి, కడక మాయించె నర్వోపకారియగుచు.
క. *వార్షికమహాభ్రకటలా, కర్షణపటుమంత్రవిద్య ఖరఖరఖరతా
ధర్షణకారణ మగులే, ఖర్షభదిగ్వాయు వపుకు కడు దీపించెన్. ౫౯
చ. పడమటిగాలి దా జగముప్రాణము నగ్రకరుండు గాంచు నే
వెడఁ గగులోకబాంధవత వేదననేయు నటంచు రోయుచుం
గడు నల(రె)ర్ బలారిదెసగాడ్పు వదాన్యఘనుండు దోడుతన్
నడువ జగంటుప్రాణ మనునామము లోకములో విరాజిలన్. ౬౦
క. జలధిం జుళుకంబునఁ గొను, బలు నేర్పరి కుంభజోనిఁ బ్రార్థింపుచుఁ ద
జ్జలముగొను †నర్పు గన నన, జలదంబులుజనునతోడఁ జాయకునడచెన్
గీ. పగలు రేయి దివాకరుఁ బద్ధవైరి, బొడివి వీక్షింపఁ గదు విరహిదళనంబ
నేమమునఁ జేయఁబూనుచు నెగడెమింట, విపులతరమైన(యాకృష్ణ)విషధరంబు
క. ధారాధరగళరురురవ, ధారానిర్ఝరమునం బుఁ దత్త్వజ్ఞులకున్
దూరించెను నమవిషమా, కారజ్ఞానములు రూపకం బొక్కటిగాన్. ౬3
క. స్థలజలభేదము మాసఁగ, జలదము వర్షం బహర్నిశంబు ఘటించెన్
విలసల్లక్షణవృత్తికి, బలుశాబ్దికు లాత్మవృత్తి ప్రతిసేయంగన్. ౬౪
ఉ. అందముగాంచు నెట్టిజవరాండ్రను బెండిలియాడుచో మదిం
జెందు కలంకతో వడిగఁ జేరు స్రవంతివధూటుల న్నిజా
మందతరంగహస్తముల మంచి నెదుర్కొని కౌఁగిలింపుచున్
డెందములోని యక్కలఁక దీర్చును దక్షిణవార్ధి నిత్యమున్. ౬౫
సీ. ఆహితాగ్నుల కెల్ల నాత్మవైశ్వానరరక్షయే కార్యసర్వస్వ మయ్యె
భోగికైనను రాత్రి భోజనం బెచ్చట నన్నమాత్రముకాని యబ్బదయ్యె
సారమంత్రోపాస్తిచతురుల కశనంబు వార్తగల్గుట గానివానియయ్యెఁ
బ్రతిగృహంబున కేగి ప్రార్థింప(బ్రార్థింప)శిఖ యొకింతొనఁగినఁ జిత్రమయ్యె

* వర్షుక—మూ. †నొప్పుగనళన—మూ.

జంబుగూడలకలుములు డంబుమిగిలెఁ, గతకసంపాదనంబులు ఘనతగాంచె
నన్నదాతకు సేసియు నతిథికోటి, కైన నన్నంబు గలదను టరిది యయ్యె.

మ. చటులోద్యద్ఘనగర్జితధ్వనులు చంచచ్చంచలారోచు లు
ద్భటవృత్తిన్ ఘటియిల్ల భీతి మదిఁ దోఁకన్ భీరురంభోరువుల్
పటుమానంబులు మాని తమ్ము బలుగుబ్బల్ గాఢసంఘర్షఁ జ
క్కటలో నట్లుగఁ గౌఁగిలింప రమణుల్ ప్రాపింతు రానందమున్. ౬౯

సీ. భూప్రజాసంతాకభూరివైశ్వానరజ్వాలతోఁ దావాగ్నికీల యడఁగ
నూర్జితమేదురగర్జితార్భటులతోఁ గందళీసంపదల్ గ్రమ్ముకొనియె
నవిరళోజ్జ్వలసాంకురారూఢరుచులతోఁ గోక్షీరరుచులు పొంగులువహించెఁ
గర్షకపాదజాఖండమోదంబుతోఁ గానరామోదంబు వాసిగాంచె
జాతికుసుమ(జ)పరిమళభాతి కేకి, జాతి కేకారవంబుతోఁ జాలనెగడెఁ
జాతకవ్రాతమదతమిస్రములతోడఁ, గలయ దిక్కులఁ గటికిచీఁకటులు బలిసె.

గీ. దినదినంబును శుచికాంత్మతేజ మిచ్చి, మగుడఁ గైకొన రోఁతనిమాననేమొ
తరణికిరణంబులన్నియుఁ బరఁగనేమొ, ఘనములగుచును గాకున్ననినునిగనరె

చ జలధిమథింపఁగాఁ బొడమెఁ జంద్రమయం బగు నుర్వముద్ద దా
బలుఘనమండలంబు వడిఁ బర్వఁగఁ జేయు మహాంబుధారలఁ
గలియుచు నీరమయ్యె నని గట్టిగఁ దోఁచెను బుద్ధి కానిచో
జలరుహవైరి నత్తఱిఁ బ్రజల్ గనరేల యొకప్పు డేనియున్. ౭౦

క. నిర్జరులలోన నాదిమ, నిర్జరుఁ డగుసీటిచూలి నిరతస్ఫురితా
త్యూర్జితసృష్టి న(ని)ర్జర, తార్జితదుష్టిర్తియయ్యె నని ప్రజ నుడువున్. ౭౧

గీ. ఆటవెలఁది యనఁగ నమరెను దద్వృష్టి, యురుపయోధరత్వమిరవుగొనుచు
శ్యామభావ మొదవ సంతతమ స్థత, విశ్రుతిమహిమ కెల్ల విత్తనంగ. ౭౨

గీ. ఉరుతరంబగువృష్టిసూర్యోదయాస్త
మయములెంతేనిసందిగ్ధమయిన యపుడు
హోమపులకగ్నిఁ బ్రణయించుచోట నోదవు
ననమయాయత్తసిష్మృతియుహరహంబు. ౭౩

గీ. అఖిల మమ్మయు మగునట్టు లాచరించి, ముక్వేలుంగు విలాసంబుమించితాన
యద్వితీయతఁ గైకొని యభ్రపటల, మాదిమబ్రహ్మ మన విస్మయంబొసంగె.

ఆవాసః కిలికిఞ్చితస్య—

నెల గాయఁజెలితసఖ వ, ల్లిలఁ బికములు మ్రోయఁ గవి నుతింప సిగందం
దలుచుట్టి చైత్రమున జరుఁ, దలపు వెల్లూరి వేంకటాచల రమణా. ౮౫

పాన్థస్త్రీ విరహానలాహుతికళా—

విరహానలాహుతికళా, స్ఫురదురుమంజరులు పికవ*ధూహితములు నై
మరుదంకురములు మధువున, నరుదగు వెల్లూరి వేంకటాచలరమణా. ౮౬

ప్రథితః ప్రణయవతీనాం—

మలయపవనములఁ జల్లఁగఁ, దెలయుచుఁ జైత్రమున నీవ విరిఁబోఁడులకుం
బొలయలుక లుండ నేర్చునె, యలరఁగ వెల్లూరి వేంకటాచలరమణా. ౮౭

సహకారకుసుమకేసరనికరభరా—

ధరఁజాలకుసుమపరిమళ, భరితము లగువనములందు భ్రమరమ్ములు ఝాం
కరణ మొనరించు మధువున,నరయఁగ వెల్లూరి వేంకటాచలరమణా. ౮౮

అచ్ఛాచ్ఛచన్దనరసార్ద్రతరామృగాక్ష్యః—

సురభిని దెలిమేడలు గం,ధరసార్ద్రార్ద్రకుచలైన తరుణులుఁ బువ్వుల్
మరునిమది వృద్ధిసేయును,హరసఖ వెల్లూరి వేంకటాచలరమణా. ౮౯

స్రజోహృద్యామోదాః—

తెలిమేడ వెన్నెలను జెలు,వలు సిగవిరులేయు వలిపవల్వలుఁ బూదం
డలుఁ దాల్చి సురభి ధన్యుం, డలరును వెల్లూరి వేంకటాచలరమణా. ౯౦

సుధాశుభ్రంధామ—

తెలిమేడలు నెల చెలిమో, మలరులు చందనముఁ గలఁచు నమరత్తుని ని
శ్చలు గ్రీష్మమున భ్రమింపవు, నలరఁగ వెల్లూరి వేంకటాచలరమణా.

తరుణీవేషోద్దీపితకామా—

ధర నుద్దీపితకామయు, నరుజాతిసుగంధి ధృతపయోధరయై యుం
దరివలె వర్షర్తు మనో,హరమగు వెల్లూరి వేంకటాచలరమణా. ౯౧

వియదుపచితమేఘః—

విను సఘనము కందళభా,వనికుటజకదంబవాసి కవనమ్ము శిఖి
ధ్వనివని సర్వజనోత్కం,ఠ నలరు వెల్లూరి వేంకటాచలరమణా. ౯౨

---

* యతిప్రమాదము- కళోహిత పన పద్యము.

ప్రకారాంతరము—

కం॥ దళలితగగనము కం,దళవిలసితభూమి కుటజతరుకవనములం
గలఁచు సుఖ మసుఖ మెల్లర, వలరఁగ వెల్లూరి వేంకటాచలరమణా. ౯౩

ఉపరి ఘనం ఘనపటలం —

ఇల కందళసితరుచి నగ,ములు వర్తితకేకు లబ్ధమును ఘనయుతమౌ
నలపాంథుఁడెచటఁ బ్రాణము నో,యులరఁగ వెల్లూరి వేంకటాచలరమణా ౯౪

ఇతో విద్యుద్వల్లీవిలసిత మితః—

ఉఱుములు మెఱుపులుఁ గేతకి,పరిమళములుఁ గేకిరవము భాసిల్లంగా
విరహిణు లేగతిఁ దాళుదు,రరయఁగ వెల్లూరి వేంకటాచలరమణా. ౯౫

అసూచీసఞ్చారే—

ఇల సూది మోపునంతెడ,గలుగని చీఁకటి మెఱుపులు గర్జనలును జ
న్మ్యాలుఁ బడఁ గులట చరించును, వలరఁగ వెల్లూరి వేంకటాచలరమణా.

ఆసారేణ నహర్మ్యతః—

చలిగాలికి జడికెటు నగ,కిల సీతున కలికి చెలువ లెదఁ జేర్పఁగ భో
గులకు సుదినమై దుర్దిన,మలరును వెల్లూరి వేంకటాచలరమణా. ౯౭

అర్ధం సుప్త్వా నిశాయాః—

శరదర్ధరాత్రి మేడల, సురగొని శయనించి లేచి సురతశ్రమ పో
గరితలు దే నుదకము గ్రోలరుఁగ వెల్లూరి వేంకటాచలరమణా. ౯౮

హేమన్తే దధిదుగ్ధసర్పిరశనా—

పెరుఁగు నెయిద్రావి లోమఁ,దిరమునఁ జలి విడెము నలిపి ధృతవరలేపాం
బరులై స్త్రీరతి నందుదు, రరయఁగ వెల్లూరి వేంకటాచలరమణా. *

చుమ్బన్తో గణ్డభిత్తీ—

చలిగాలి సీత్కృతులుపుల,కలు గలుగఁగఁ జేయు నంశుకములు దిగుచుఁ జె
క్కులు నొక్కుచుబాలవలెఁదొ,య్యలియును వెల్లూరి వేంకటాచలరమణా.

కేశానాకులయన్—

చలిగాలి మగనివలెఁ గుం,తలచలనము వణఁకు సీత్కృతము రోమాంచం
బులు చేలాకర్షణ సల్పలరఁగ వెల్లూరి వేంకటాచలరమణా. ౧౦౧

ధన్యానాం నవపూగపూరిత—

చలి విడెము లోనఁగఁ గ్రీడలు, నలుపుజనుల కరుగు వేఁగఁ జలి రాతిరి శ్వే
దలకు నిసీఁ జింతఁ దనివగు,నలరఁగ వెల్లూరి వేంకటాచలరమణా. ౧౦౨

* ప్రోద్యత్ప్రౌఢప్రియంగు-అను శ్లోకమునకుఁ బద్యము లేదు.

3. వైరాగ్యశతకము.

చూడోత్తంసితచన్ద్రచారుకలికా—

శశిరుచిశిఖమున శ్రేయో, దశధామము కామశలభదగ్ధము మోహాం

ధశమము నగుశివదీప, మ్మశరణ వెల్లూరి వేంకటాచలరమణా. ౧

భ్రాన్తం దేశ మనేకదుర్గవిషమం—

పలుబూము లరుగఁ గాకము, వలె దుష్టాన్నము భుజించు ఫలమందక హీ

నులఁగొల్వఁ దృష్ణ చేనరుఁ, డలరును వెల్లూరి వేంకటాచలరమణా. ౨

ఉత్ఖాతం నిధిశఙ్కయా క్షితితలం—

ఇలఁద్రవ్వ నోడబేరము, నలుపఁగ హేమింప రాజసత్కృతి మంత్ర

మ్ములు గలుగ గవ్వదొరకునె, యలరఁగ వెల్లూరి వేంకటాచలరమణా. 3

ఖలాలాపాః సోఢాః—

కనుల నీరుంచు నగుఁ డిట్టిన నూరకయుండు బసిబసిగా ధనికున కం

జలిచేయుఁ దృష్ణచేనరుఁ, డలరును వెల్లూరి వేంకటాచలరమణా. ౪

అమీషాం ప్రాణానాం—

నలజలతుల్యప్రాణ, మ్ములకై యలు ధనాంధులకడ మూఢులు పాప

మ్ములనక తముఁదామెన్నరు, కలరఁగ వెల్లూరి వేంకటాచలరమణా. ౫

క్షాన్తం న క్షమయా—

క్షమలేక శాంతి సంతో, షములేక విరక్తి యోగచరితము లేకన్

హిమసూర్యాతపసహనం, బమరదు వెల్లూరి వేంకటాచలరమణా. ౬

భోగా న భుక్తా వయమేవ—

ఇలభోగకాలతృట్తప, ములు భుక్తమె శిథిలజీర్ణములై తప్తములే

ఫలభోక్తలు మనుజులెగా, కలరఁగ వెల్లూరి వేంకటాచలరమణా. ౭

వలిభిర్ముఖమాక్రాన్తం—

తల నరసిన మోమున వళు, లలరినఁ గాయంబు శిథిలమైనప్పుడు మ

ర్త్యులతృష్ణ వాయదే మశ, నలవడు వెల్లూరి వేంకటాచలరమణా. ౮

నివృత్తా భోగేచ్ఛా—

కనులఁ బొర గప్ప బహుమతి, చనఁ జేతికిఁ గోలరాఁగ సఖులరుగ సుఖం

బణఁగ మెయిఁదృష్ణ చనదే, మనవలె వెల్లూరి వేంకటాచలరమణా. ౯

ఆశానామనదీ—

ధృతికుజహరము మనోరథ, తతికము తృష్ణోర్మికము వితర్కఖగము రా
గతిమగు నాశానది * దాఁటఁతరమె వెల్లూరి వేంకటాచలరమణా. † ౧౦

అవశ్యం యాతారః—

నిలువవు విషయసుఖము లవె, తొలఁగిన దుఃఖంబు తానె తొలఁగించిన ని
శ్చలసుఖ మపరిమితంబై, యలరును వెల్లూరి వేంకటాచలరమణా. ౧౧

బ్రహ్మజ్ఞానవివేకనిర్మలధియః—

అనఘుఁడు లభించుభోగము, లను రోసి త్యజించుఁ బరుఁడు లభియింపని వై
నను గోర్కులు మగఁజాలం, డనుపుగ వెల్లూరి వేంకటాచలరమణా. ౧౨

ధన్యానాంగిరికన్దరేషు—

పులుఁగులు తొడ నాడ స్రుపు,లో లుకఁగ ధ్యానించు గుహాల యోగివరుఁడు మే
డల వనిక్రీడల నెప్పటి, కలరఁగ వెల్లూరి వేంకటాచలరమణా. ౧౩

భిక్షాశనం తదపి నీర—

ఇల సజ్జగ నుండియుఁ జిం, పులబొంతయుఁ గప్పి భికిరపుంగూడు దిన
య్యలు సైతము మోహముగ, రలరఁగ వెల్లూరి వేంకటాచలరమణా. ౧౪

స్తనౌ మాంసగ్రన్థీ—

ఇలఁ జీమిడిబుఱ్ఱలు మో,ములు రోఁతలు కటువు పోలమొద్దలు కుచముల్
నెలకరిఘటములు వసుకుం, డలగు నె వెల్లూరి వేంకటాచలరమణా. ౧౫

ఏకో రాగిషు రాజతే—

గిరిజ మెయిఁ గలుగు హరుఁడొ, క్కరుఁడే రాగియు విరాగి గత కాముకుఁ డే
వరు లుభయభ్రష్టులు గద, యరయఁగ వెల్లూరి వేంకటాచలరమణా. ౧౬

అజానన్ దాహాత్మ్యం—

శలభము లగ్ని దుముకుఁ జేఁ, పలు గాలము మ్రింగుఁ దెలివివాసి మనుష్యుల్
తెలిసియు మోహముడుగలే, రలరఁగ వెల్లూరి వేంకటాచలరమణా. ౧౭

తృషా శుష్యత్యాస్యే—

మనసిచ్చియుంచ వనితల, నెనయుం దప్పినఁ ద్రావ నీరాఁకలికిం
దిను భక్ష్యాన్న మిదిసుమా, యను శ్రీ వెల్లూరి వేంకటాచలరమణా. ౧౮

---

* దాఁటఁదరమె- యనినఁ బ్రాసభంగము- ఇట్టివిందుఁ జెక్కు కలవు.

† దీనికిఁ బిమ్మట-“నసంసారోత్పన్నం” అను దానికిఁ బద్యము లేదు.

తుఙ్గం వేశ్మ సుతాస్సతాం—

ఇలు దార యౌవనము తన, యులుఁ దిర మని మోహాకార నుండజ్ఞుఁడు జ్ఞా
నులు నిత్యము గాదనియెద, రలరఁగ వెల్లూరి వేంకటాచలరమణా. ౧౯

దీనాదీనముఖైః—

తనయులు క్షుధ నవ్వాబు, వ్వని జీర్ణపటంబు దిగువ నదిగని దేహీ
యనుఁగాని ఘనుఁడుతనకొలఁ, కనునా వెల్లూరి వేంకటాచలరమణా ౨౦

అభిమతమహామానగ్రన్థి—

ఘనగుణనలచంద్రిక హ్రీ, వనితరసువు మానహరణపటువు కడుపు నిం
డనిబాన మెవరి నెటునే, యనిదవు వెల్లూరి వేంకటాచలరమణా. ౨౧

పుణ్యేగ్రామే వనేవా—

నరివారి నడుగుకంటెను, వరపుణ్యస్థలముచేరి పాటలయిండ్లం
దిరిక మడిగి కుడుచుట మే, లరయుఁగ వెల్లూరి వేంకటాచలరమణా. ౨౨

గఙ్గాతరఙ్గకణశీకరశీతలాని—

చలిమలనెలవులు గంగా, జలశీతల మునివనములు చనెనె బుధులు దు
ష్టులఁజేరి కూటికడిగెద, రలరఁగ వెల్లూరి వేంకటాచలరమణా. ౨౩

కిం కన్దాః కన్దరేభ్యః—

ఫలకందమూల జలవ, ల్కలములు లేవె ధనగర్వకచలద్భ్రూచా
పులనృపులఁగొల్వఁగా మఁద, మలరునె వెల్లూరి వేంకటాచలరమణా* ౨౪

ఫలం స్వేచ్ఛాలభ్యం—

కొలఁకులఁ జల్లనిజలములు, ఫలములు వృక్షములు వల్లవల్కితతియ్యల్
గలుగ ధనికు కొలువేమిటి, కలరఁగ వెల్లూరి వేంకటాచలరమణా. ౨౫

ఏవర్త్తన్తే ధనపతిపురః—

మనుజేంద్రాశ్రయదుఃఖం, బున భోగసుఖముల దినము పోయెనని నగుచు
వని ధ్యానాంతంబున బుధుఁ,డనయము వెల్లూరి వేంకటాచలరమణా. ౨౬

యేసన్తోషనిరన్తరప్రముదితాః—

పరితుష్టులేమిగోరరు, ధర లుబ్ధులు మేరుభూమిధర మగపడినం
బరితోషముఁజెందరు పుర, హరసఖ వెల్లూరి వేంకటాచలరమణా. ౨౭

భిక్షాహారమదైన్యమప్రతిమసుఖం—

దొరికిహార మభయ మక్షయ, కరమప్రతిహతము యోగికామితముసు కిం
కరసత్రము భిక్షాశన, మరయఁగ వెల్లూరి వేంకటాచలరమణా. ౨౮

---

* పుత్స్యైర్మూలఫలైః-అనుదానికిఁ బద్యములేదు.

భోగేరోగభయం—

బలభోగవిత్తవిద్యా, కులములకుభయ మరిరోగకుల వాదిహానం
బులు పభయము వైరాగ్యం, బలరఁగ వెల్లాలి వేంకటాచలరమణా. ౨౯

ఆక్రాన్తం మరణేన—

జర వయసుకు నస్థైర్యము, సిరి నాశముఁ దోషణాలు చిలువ వనము సుం
దరిశమము సాంపరంజే, యురయఁగ వెల్లాలి వేంకటాచలరమణా.* ౩౦

భోగాస్తుఙ్గతరఙ్గభఙ్గతరళాః—

తరుణత్వ మస్థిరము కాఁ, పురములు తుచ్ఛములు విభవములు పీమలు వా
నర మల్పమని బుధుఁడు సుఖ, మరయును వెల్లాలి వేంకటాచలరమణా. ౩౧

భోగామేఘవితాన—

పవనచలితాభ్రకము నా, యువు తుచ్ఛులు స్త్రీలు మెఱపులు భోగములం
చవని బుధుఁడు చిత్తాన్వకుఁ,డవు శ్రీవెల్లాలి వేంకటాచలరమణా. ౩౨

ఆయుః కల్లోలలోలం—

మెఱపులు భోగము లర్థము చిర మాయువు పీది జెలఁలచెలి మన్మథమా
పరులకని యోగితత్త్వం, బరయును వెల్లాలి వేంకటాచలరమణా. ౩౩

కృచ్ఛ్రేణా మేధ్యమధ్యే—

జననికుక్షిస్థనిర్భా, ధన మబలాసంగచింతనము వార్ధక్యా
బును సీ దీనసుఖములే, దనువుగ వెల్లాలి వేంకటాచలరమణా. ౩౪

వ్యాఘ్రీవతిష్ఠతిజరా—

పులివలె జర తెవు లరిగతిఁ, గలఁచు జనులబ్రతుకు భిన్నఘటజలమువలెం
దొలఁగ వహితముదుగని దను, దలరఁగ వెల్లాలి వేంకటాచలరమణా. †

బ్రహ్మేన్ద్రాది మరుద్గణాః—

కమలజాకదవి తృణప్రా, యము త్రిభువనరాజ్యలక్ష్మ్య లతితుచ్ఛాము లం
చు ముని విభవములఁ గోరం, డనురఁగ వెల్లాలి వేంకటాచలరమణా. ౩౬

సా రమ్యానగరీ మహాన్—

పురములు రాజులు తరుణులు, పరివారము భోగ మెవరివశమునమందుఁ
ధరవాకాలమె దైవం, బరయఁగ వెల్లాలి వేంకటాచలరమణా. ౩౭

* అధివ్యాధిశతై- † భోగాభఙ్గురవృత్తయః అనువానికిఁ బద్యములేదు.

యత్రానేకః క్వచిదపిగృహే—

ఒకటి వది వదొకటిగఁ గా,లకితవుఁ డిలు వలకఁ బ్రాణుల న్నారెలపా
సికలు లేఁబగలుగా నా,టకలరు వెల్లూరి వేంకటాచలరమణా. ౩౮

ఆదిత్యస్య గతాగతైః—

అనుదిన మినుని గతాగత, మున నాయువు నిత్యకృత్యములఁ గాలము వో
మనుజుఁడు మోహాసుర భ్రమిం, చనయము వెల్లూరి వేంకటాచలరమణా.

రాత్రిః సైవపునస్సఏవ—

ఇనుఁడుదయించెనుగ్రుంకెను, దినమురజనియనుచుఁ బనులఁదివురుచుర మోహ్యా
జనులిందేమిఫలములే, దనువుగ వెల్లూరి వేంకటాచలరమణా. ౪౦

నధ్యాతం పద మీశ్వరస్య—

మనసిజవైరిధ్యానము, ఘనధర్మము స్త్రీసుఖంబు గనలేనిజనుల్
జననీయౌవనఘాతుకు, లనవలె వెల్లూరి వేంకటాచలరమణా. ౪౧

వాభ్యస్తా ప్రతివాదిబృన్దదమనీ—

చెలి నెనయక నరుఁడసి విద్యలఁ బరుల జయింపక నె వృథాప్రాయమువో
వల పాడిలు దీపము వలె, నలరును వెల్లూరి వేంకటాచలరమణా. ౪౨

పశుద్వయనిరూపణము—

వనితాసుఖమందరు విద్యను గత్తిని బరుల గెల్చి యశమందనియా
జనులు పాడింటి దీపము, లనువుగ వెల్లూరి వేంకటాచలరమణా. ౪౩

విద్యానాధిగతా కళఙ్కరహితా—

తలిదండ్రుల మనుపక విద్యల దొరచే ధనముగొనక యతివ నెనయకం
బలుకూళ్ల కాకివలె నరుఁ, డలరును వెల్లూరి వేంకటాచలరమణా. ౪౪

వయం యేభ్యో జాతాః—

తనపెద్దలు నములు హితులు, జనఁ గర్మము వెంటనంట సైకతవనిరీ
తిని నుండఁ బ్రమద మెట్లగు, నవువుగ వెల్లూరి వేంకటాచలరమణా. ౪౫

ఆయుర్వర్షశతం—

సమశత మాయువు నిద్రన, గము గొద వది బాల్యవార్ధకములభయదరో
గములఁ జను జనులకునుసుఖ, మమరున వెల్లూరి వేంకటాచలరమణా.

క్షణం బాలో భూత్వా—

బాలుఁ డగు దరుణుఁ డగు వర, పాలుఁ డగు దరిద్రుఁడగు నటుఁడగుకటుఁడౌ
లీల నరుఁడు నటుఁ గతి శరఁ, దాలక వెల్లూరి వేంకటాచలరమణా. ౪౭

త్వం రాజా వయమ ప్యుపాసితగురుః—

కలదు సిరి దొరకు నే వి,ద్యలుఁగలఁగురుభటుఁడ నతఁ డనాదృతి సేయ
న్నిలనే మగునను నిస్పృహుఁ, డలరఁగ వెల్లూరి వేంకటాచలరమణా*

ఫలమూల మశనాయ స్వాదుపానాయ తోయం—

ఫలములుఁ దినఁ ద్రావఁగ జల,ము లు వలువలు గట్టఁ దల్పముగ నిలయుండం
గలుద్రావృథసికులకు బుధుఁ, డళుకున వెల్లూరి వేంకటాచలరమణా. ౯

అశీమహేవయం భిక్షాం—

ధరఁబర్యటించి హరి దం,బరులై భిక్షాన్నమెత్తి భక్షించెదు భూ
సురులు ఖలన్నృపులమెత్తురె, హరనుత వెల్లూరి వేంకటాచలరమణా. ౧౦

నటా నవిటా నగాయకాః—

కులుకుఁగుచంబులఁ గలచె,ల్వల నట విట గాయకులను బలుకజ్జలము
ర్ద్యులఁగాక కనఁడు బుధమం,డలి దొర వెల్లూరి వేంకటాచలరమణా.

విపులహృదయై రీశైః—

తగఁ గొన్నివల్లెలకు దొర,లగు నల్పులకేలగర్వ మధిపు లనేకుల్
జగ మేలి గెలిచి విడువరె, యుగధర వెల్లూరి వేంకటాచలరమణా. ౧౨

అభుక్తాయాం యస్యాం—

ధర నెంతయు నేలిన భూ,వరతతి కేలాభ మబ్బె వారికతాంశ
స్థిర నలి గర్వపడిమెద, రరసులు వెల్లూరి వేంకటాచలరమణా. † ౧౩

సజాతః కో ప్యాసీత్—

హరుఁ డాత్మకపాలము తల, ధరియింప మను నటువ దొర తన బ్రోవను న
ల్గురు మ్రొక్కమదింప నితరుఁ, డరుసా వెల్లూరి వేంకటాచలరమణా. ౧౪.

పరేషాం చేతాంసి ప్రతిదివసం—

పరహిత మొనర్చి నరుమది, స్థిరమై యుండ దది గలుగఁ జింతామణిచే
కులుగతి నిష్టము లీయదె, యరయఁగ వెల్లూరి వేంకటాచలరమణా. ౧౫

పరిభ్రమసి కిం ముధా—

మనసు వెతఁ జెంద నేల యు,యున నౌఁ గాని దిల గాదు ధృతివిబుధుఁడువ
చ్చినఁ గొను లేకూరకెయుం, డనువుగ వెల్లూరి వేంకటాచలరమణా. ౧౬

---

* అర్థానామీశిషేత్వం- వయమిహపరిశుష్యాః-అను శ్లోకములకుఁ బద్యములు లేవు.

† వృత్తిపద్మో జలశోషయా కలయితం - అను శ్లోకమునకుఁ బద్యము లేదు.

విషయసూచిక.

నవరణలు.

ఈసంవత్సర ప్రథమసంచికలో ౮౬ వ పుటలో మొదటిబంతిలో

౧. “వాడు అనుచోట” అనుటకు బదులుగా “వాండు అనుచోట” అని యుండవలయును.

౨. ఆపుటలోనె ౪ వ బంతిలో “వాడు, వాడు, వాండు” అనుటకు బదులుగా “వాడి, వాండు, వాండు” అని యుండవలయును.

3. ఆపుటలోనె ౨౫ వ బంతిలో “దీని లుచ్చువాన్డు” అనుటకు బదులు “దీని లచ్చువాన్డు” అని యుండవలయును.

పరిషత్ప్రయోజనములు.

తెనుఁగుభాషను, వాఙ్మయమును, అభివృద్ధి నొందించుటయు, ఆవిషయమునఁ బరిశ్రమ చేయువారలకుఁ బ్రోత్సాహ మొసఁగుటయు నీపరిషత్తుయొక్క ప్రయోజనములు. ఈపనిని నెఱవేర్చుటకై యవలంబింపఁదగు మార్గములలోఁ గొన్ని యీక్రిందఁ బొందుపఱుపఁబడు చున్నవి :—

i తెలుఁగుభాషలోని పదములకు వ్యుత్పత్తి మొదలగువానిని నిరూపించుచు లక్ష్యసహితముగ నర్థమును వివరించు సర్వాంకష మగునిఘంటు వొకటి రచించి ప్రచురించుట;

ii తెలుఁగుభాషకు సజాతీయేతరభాషలతోఁ గలసాదృశ్యములను సాకల్యముగ నిరూపించుచు నొకవ్యాకరణము రచించి ప్రచురించుట;

iii ఆధునికశాస్త్రగ్రంథరచనయందుఁ బ్రయోగించుటకై పారిభాషికపదములను నిర్ణయించి వివరించు నొకశబ్దకోశమును సిద్ధముచేయుట;

iv ఆంధ్రదేశప్రాచీనచరిత్రాంశపరిశీలనకుఁ బ్రోత్సాహ మొసంగుటయు, లభ్యములైన వానిలో మిక్కిలి విశ్వసనీయములైన యాధారముల సాహాయ్యమున సవిస్తరముగాఁ దెలుఁగు దేశముయొక్కయుఁ బ్రజలయొక్కయుఁ జరిత్ర మొకటి రచించి ప్రచురించుటయు;

v సర్వవిషయములనుగుఱించి చేయఁదగు గ్రంథరచనకుఁ బ్రోత్సాహ మొసఁగుట;

vi ఆంధ్రభాషలోని మంచిగ్రంథములఁ బండితపరిష్కారము చేయించి నిర్దుష్టముగఁ బ్రచురించుట;

vii తెలుఁగుభాషను వాఙ్మయమును సంబంధించిన విషయములను జర్చించు నొక పత్రికను బ్రకటించుట;

viii తెలుఁగువాఙ్మయమును సంబంధించిన విషయములను గుఱించి చర్చించుటకుఁగాను సాంవత్సరికసభల నేర్పాటుచేయుట;

ix తెలుఁగు సాహిత్యవిషయమునఁ బరీక్షలఁ గావించి పారితోషికములను, సాహిత్య పట్టములను, యోగ్యతాపత్రికలను నొసంగుట;

x ఒక పుస్తకభాండాగారమును స్థాపించి సాగించుట ఇందు ప్రధానముగాఁ దెలుఁగు గ్రంథము లుండవలయును; వ్రాఁతప్రతులుగూడ నుండవలయును;

xi తెలుఁగుభాషయొక్కయు వాఙ్మయముయొక్కయు నభివృద్ధికి నుపకరించు నన్ని కార్యములను జేయుట